24-04-2024
బుధవారం
హైదరాబాద్
సంపుటి 26, సంచిక: 304
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్: 12
వెల రూ. 5.00
Published from:
Hyderabad, Khammam,
Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం



పద్నాలుగు వందల
నలభై రెండు నిమిషాలు
రూ॥100/- పేజీలు:96

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.





# రుణమాఫీ చేస్తే.. బిఆర్‌ఎస్‌ను రద్దు చేస్తారా!

## కెసిఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

కెసిఆర్ చేసిన రైతు రుణమాఫీ బ్యాంకుల వడ్డీకే చాల్లేదు

నాగర్‌కర్నూల్‌లో జనజాతర బహిరంగసభ, కొడంగల్, నారాయణపేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలు

ప్రజాపక్షం / కొడంగల్ /నాగర్‌కర్నూల్/ మద్దూర్

''రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని నేను హామీ ఇచ్చాను. ఆగస్టు 15లోపు చేస్తా. నేను రుణమాఫీ చేసిన వెంటనే బిఆర్‌ఎస్‌ను కెసిఆర్ రద్దు చేస్తారా?'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన జనజాతర బహిరంగసభలో, కొడంగల్, నారాయణపేట ప్రాంతాలలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలలో టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 'రుణ మాఫీ చేయకపోతే సిఎం రాజీనామా చేస్తారా' అని మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన సవాల్‌పై సిఎం రేవంత్‌రెడ్డి పైవిధంగా కెసిఆర్‌కు సవాల్ విసిరారు. కెసిఆర్ మాత్రం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కెసిఆర్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.24వేల కోట్లు వడ్డీ కట్టామని, కెసిఆర్ చేసిన రైతు రుణ మాఫీ బ్యాంకుల వడ్డీకే సరిపోలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఏ రైతూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, రైతులను బ్యాంకులు ఇబ్బంది పెట్టొద్దని, రుణమాఫీ చేసే బాధ్యత నాదేనని సిఎం భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

**పాలమూర్ జిల్లా అభివృద్ధే నా ధ్యేయం**

పాలమూర్ జిల్లా అభివృద్ధే తన ధ్యేయం అని రేవంత్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌లో దెబ్బతీయాలని బిజెపి, బిఆర్‌ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆనాడు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం రాకుండా అడ్డుకున్నది డికె అరుణ కాదా అని తరువాయి 2లో

### అభివృద్ధికి కలిసిరండి

పంద్రాగస్టులోపు రైతులకు 2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని జెండాలుపక్కనపెట్టి అభివృద్ధికి కలిసిరావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దొరలపాలన అంతం చేస్తామని ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామాచేసి బిఎస్‌పి పార్టీలో చేరారని, ఆరునెలల్లో దొర ఎలా మంచోడు అయ్యాడని ఆర్‌ఎస్‌పిని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు నాకు ఎలాంటి శతృత్వం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేసి జిల్లాకు నీళ్లు ఇచ్చే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రి అన్నారు. పాలమూరు ఎంపిగా గెలిచిన కెసిఆర్ పాలమూరు జిల్లాను ఏనాడు పట్టించుకోలేదని, జిల్లాలో ప్రారంభమైన ఏప్రాజెక్టు పూర్తికాలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు. ఈబహిరంగ సభలో రాష్ట్ర మంత్రి జూపల్లికృష్ణారావు, ఎంఎల్‌ఎలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్‌రెడ్డి, ఎంఎల్‌సి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోదీపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## ఎన్నికల కమిషన్‌కు సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా లేఖ



**న్యూఢిల్లీ :** విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై తక్షణమే చర్యకు ఉపక్రమించాలని ఎన్నికల కమిషన్‌కు సిపిఐ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మంగళవారం నాడు లేఖ రాశారు. రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో ఆదివారం నాడు ప్రధాని మోదీ చేసిన ప్రసంగం తీవ్ర అభ్యంతరకరమైనదని ఆయన పేర్కొన్నారు. బహిరంగ సభలో ఆయన చేసిన ప్రసంగంలోని అంశాలు స్పష్టంగా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. ' మీరు కష్టపడి సంపాదించిన ధనాన్ని ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి ఇవ్వాలా?' అని ముస్లింలను ఉద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగం దాదాపు అన్ని టివి ఛానళ్ళు, వార్తా పత్రికల్లో వచ్చిందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే అందరి ఆస్తులను సర్వే చేస్తారని, మన సోదరీమణుల బంగారం వివరాలను తెలుసుకుంటారని, మన ఆదివాసీ కుటుంబాల వద్ద ఉన్న వెండిని కూడా లెక్కిస్తారని, ఎన్ని ప్రాంతాలలో ఆస్తులు, బంగారం ఉన్నదని ప్రభుత్వ ఉద్యోగులను అడుగుతారని, వాటన్నిటినీ సమానంగా పంచుతారని, ఇది మీకు సమ్మతమేనా? కష్టపడి సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం తీసుకోవచ్చా' అని మోదీ ప్రసంగంలో అన్నారని వివరించారు. మంగళసూత్రం గురించి కూడా మోదీ ప్రస్తావించారని, ఇదంతా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్నదన్నారని సిఇసికి రాసిన లేఖలో రాజా పేర్కొన్నారు. ప్రధాని ప్రకటన కేవలం ద్వేషపూర్తిమైనదే కాకుండా, చట్ట వ్యతిరేకమైనదని, వర్గాల మధ్య తప్పుడు భావనాలను ప్రోత్సహించేలా ఉన్నదన్నారు. మంగళసూత్రం గురించి ప్రస్తావించారంటే స్పష్టంగా హిందు సముదాయం గురించేనని, చొరబాటుదారులు, అధిక సంతానం అన్న మాటలు ముస్లిం సముదాయం గురించి అని రాజా స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ఉద్దేశ్యపూర్వకంగానే చొరబాటుదారులు తరువాయి 2లో

## మోదీపై ఫిర్యాదును పరిశీలిస్తున్నాం




**న్యూఢిల్లీ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ చేసిన 'చొరబాటుదారు' వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. దానిని తాము పరిశీలిస్తున్నామని ఇసి వర్గాలు వెల్లడించినట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. ఇటీవల రాజస్థాన్‌లోని బాంస్వాడాలో జరిగిన ర్యాలీలో మోదీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం విదితమే. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని మోదీ వ్యాఖ్యానించారు. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కాంగ్రెస్ చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులు జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా... అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలు కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా అని ప్రధాని ఓటర్లను ప్రశ్నించారు. తన వాదనకు మద్దతుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు.



# మరో 14 రోజులు కస్టడీ

## మే 7వ తేదీ వరకు జైల్లోనే కవిత, కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** మద్యం అవినీతి కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కుమార్తె కల్వకుంట్ల కవిత ఇద్దరూ మరో 14 రోజులపాటు జైలులోనే ఉంటారు. న్యూఢిల్లీ రౌస్ ఎవెన్యూలోని ప్రత్యేక న్యాయస్థానం వారిద్దరి జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది. తిరిగి వారిని మే 7వ దీన కోర్టు ఎదుట హాజరుపరచాలని ఆదేశించింది. వారిద్దరి కేసులను ప్రత్యేక న్యాయస్థానం వేరు వేరుగా విచారణ చేసింది. వారికి చెరో 14 రోజులూ జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు నాయకులూ తీహార్ జైలులోనే ఉంటున్నారు. కాగా ఢిల్లీ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తరువాయి 2లో



తప్పుదోవ పట్టించే ప్రకటనలతో

# ప్రజలను మోసం చేస్తే సహించం

## కేంద్రానికి సుప్రీంకోర్టు వెల్లడి

నాలుగువేళ్ళు మీవైపే చూపిస్తాయి జాగ్రత్త : ఐఎంఎకు హెచ్చరిక

**న్యూఢిల్లీ :** తప్పుదోవ పట్టించే ప్రకటనలు జారీ చేయడం ద్వారా ప్రజలను మోసం చేయడాన్ని సహించబోమని సుప్రీంకోర్టు హెచ్చరించింది. తప్పుతోవ పట్టించే ప్రకటనలు ఇస్తున్న వారికి లైసెన్సులు మంజూరు చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సంబంధిత అధికార వ్యవస్థలు తమంతత తాముగా చర్యలు తీసుకుని వారిని అదుపులో పెట్టాలని కోరింది. పతంజలి సంస్థ తప్పుడు ప్రకటనలిస్తున్నదని ఐఎంఎ దాఖలు చేసిన కేసులో విచారణ సందర్భంగా, ''మీరు ఒక వేలు ఎత్తి పతంజలి వైపు చూపిస్తే, నాలుగు వేళ్ళు మీవైపే చూపిస్తాయని గుర్తుంచుకోండి'' అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరిక చేసింది. రోగులకు ఖరీదైన మందులు రాసివ్వడంపై ఐఎంఎను ప్రశ్నించింది. అదేవిధంగా తరువాయి 2లో

# ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పటిష్టం చేయాలి

'ఉచితాలకు' ముగింపు పలకాలి

అలాంటి వాగ్దానాలు చేసేవారిని ప్రజలు ప్రశ్నించాలి

మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు



**న్యూఢిల్లీ :** ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పటిష్టం చేయాలని, ఎన్నికలలో ఉచితాలకు ముగింపు పలకాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... వెంకయ్య నాయుడుకు పద్మవిభూషణ్ అవార్డును ప్రదానం చేశారు. అనంతరం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నేతలు తరచూ పార్టీలు మారడం కలవరపరిచే ధోరణి అని, ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పటిష్టం చేయాలన్నారు. ఎన్నికల సమయంలో నిధుల సమీకరణను జాబితా చేయకుండా 'ఉచితాలు' ప్రకటించడం అనారోగ్యకరమైన ధోరణి అని, దీనికి ముగింపు పలకాలని, ఇలాంటి గొప్ప వాగ్దానాలు చేస్తున్న నాయకులను, పార్టీలను ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. 'ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పటిష్టం చేయాలి' అని నొక్కి చెప్పారు. 'ఇప్పుడు ఆందోళన ఏమిటంటే, ప్రజా జీవితంలో ప్రమాణాలు పతనం కావడం... రాజకీయ నాయకులు తరచూ పార్టీలు మారడం... కొత్త ధోరణి ఏమిటంటే ఉదయం ఒక పార్టీలో ఉండి సాయంత్రం మరో పార్టీలో చేరడం. ఆ తర్వాత మీ నాయకుడిని విమర్శిస్తారు. వీరిలో కొందరికి టికెట్లు కూడా దక్కాయి' అని అన్నారు. 'ఇది చాలా ఆందోళనకరమైన ధోరణి. ప్రజలు దీనిని నివారించాలి. ప్రజలు పార్టీలలో పని చేసి, వారి విశ్వసనీయతను నిరూపించుకోవాలి. ఎవరైనా పార్టీలు మారాలనుకుంటే, ఆ పార్టీ ఇచ్చిన పదవికి రాజీనామా చేసి, ఆ తర్వాత మాత్రమే మరొక పార్టీలో చేరాలి. ఆరోపణలు చేయడం అర్థం చేసుకోవచ్చు కానీ జరుగుతున్నది నిందించడం కాదు దుర్వినియోగం' అని అన్నారు. డబ్బులు లేవని, డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయో ఆలోచించకుండా ఎడాపెడా వాగ్దానాలు చేయడం మరో అనారోగ్యకరమైన ధోరణి అని అన్నారు. 'రాజకీయ పార్టీలు తప్పనిసరిగా మేనిఫెస్టోతో బయటకు రావాలి. రెండవది, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే పథకాలతో ముందుకు రావాలి. మూడవది, వారు వనరులను ఎలా తరువాయి 2లో



మేము పిలిస్తే వచ్చేందుకు

# 25మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధం

## కెసిఆర్ బస్సు యాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా విశ్వసించరు : మంత్రి కోమటిరెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి

రాష్ట్రంలో 64 మంది ఎంఎల్‌ఏలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మంచి పాలన అందిస్తున్నా మతి స్థిమితం కోల్పోయిన కెసిఆర్, కెటిఆర్‌లు కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని విమర్శలు చేస్తున్నారు. తాము రమ్మంటే 25 మంది బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏలు మావెంట వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లాను నాశనం చేసి కృష్ణా జలాల పంపకంలో జగన్‌తో లాలూచీ పడిన కెసిఆర్ ఏ మొఖం పెట్టుకొని మిర్యాలగూడకు వస్తున్నారో ఆయన రాష్ట్రమంతా బస్సు యాత్ర కాదు కదా మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు విశ్వసించరని ఉమ్మడి జిల్లాలో భువనగిరి, నల్లగొండ పార్లమెంటు స్థానాలకు బిఆర్‌ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తరువాయి 2లో

# మానేరులో కూలిన భారీ వంతెన

## కుప్పకూలిన బ్రిడ్జి గ్యాడర్లు , తప్పిన పెను ప్రమాదం



ప్రజాపక్షం/టేకుమట్ల /ముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని గర్మిళ్లపల్లిపెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన సోమవారం రాత్రి వీచిన గాలికి కూలిపోయింది. గాలికి కూలిన బెడ్లు వాగులో తాత్కాలికంగా వేసిన రోడ్డు పై పడగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఆ సమయంలో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.గ్యాడర్లుకు ఎలాంటి సపోర్టు లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అక్కడ వున్నా స్థానికులు తరువాయి 8లో

# పునరావాసంతో పాటు పరిహారం

## వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఎంఎల్ఏ కూనంనేని



ప్రజాపక్షం/కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలులతో తీవ్ర నష్టం వాటిల్లిందని, పేదల ఇండ్లు, గుడిసెలు నెలమట్టమై నిరాశ్రయులుగా మారారని, వీరికి పునరావాసం కల్పించడంతోపాటు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల మంజూరులో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కొత్తగూడెం పట్టణం పరిధిలోని వర్ష తరువాయి 2లో

### 'సరెండర్ డ్యూస్'లను వెంటనే చెల్లించాలి

రాష్ట్ర వాప్తంగా పోలీసులకు ఒక్కొక్కరికి గత 26 నెలలుగా రూ 2 నుండి రూ.3లక్షల వరకు బకాయిగా ఉన్న 'సరెండర్ డ్యూస్' లను వెంటనే చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్షం నేత కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కూనంనేని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసులకు టి.ఎ., డి.ఎ.లు తదితర బకాయిలను ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తరువాయి 2లో

# ఐదురోజులు మరిన్ని వేడిగాలులు

## తెలంగాణలో రెండురోజులపాటు మోస్తరు వర్షాలు



**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రానున్న ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, తరువాయి 8లో

# అభ్యర్థులకు చోదకశక్తి కరెన్సీ

## పట్టింపులేని ఖర్చు పరిమితులు

అంగట్లో ఓటర్లు, ప్రజాప్రతినిధులు

ప్రజాపక్షం/ ఖమ్మం



ప్రజాస్వామ్య విలువలకే కాదు ప్రాథమిక సూత్రాలకు తిలోదకాలు ఇస్తున్నారు. మారిన రాజకీయ,సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రజాస్వామ్య సూత్రీకరణ మారిపోతుంది. ప్రజల చేత, ప్రజల కొరకు స్థానే డబ్బు చేత, డబ్బు కొరకు అనే విధంగా ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన ఎన్నికలు సాగుతున్నాయి. ధనవంతులు తమ డబ్బుతో ఓటర్లను ప్రభావితం చేస్తారని, అది ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తుందని ఎన్నికల వ్యయానికి సంబంధించి పరిమితి విధించారు. పార్లమెంటుకు పోటీ చేసే వ్యక్తి రూ. 95 లక్షలు మాత్రమే ఖర్చుచేయాలన్న ఎన్నికల సంఘం నిబంధన అపహాస్యమవుతుంది. రూ.95 లక్షలు ఖర్చు చేయాల్సిన చోట రూ. 100 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే నిబంధనలు ఏ పాటి అమలవుతున్నాయో అవగతమవుతుంది. ప్రతి పార్లమెంటు నియోజక వర్గానికి ఇద్దరు ఉన్నత స్థాయి వ్యయ పరిశీలకులు నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు పర్యవేక్షిస్తున్నా ఏ అభ్యర్థి అదనపు వ్యయం నమోదు కావడం లేదు. గత శాసన సభ ఎన్నికల్లో రూ. 100 కోట్లు ఖర్చు చేసిన ఓ అభ్యర్థి తాను సమర్పించిన అధికారికంగా చూపించిన వ్యయం రూ. 40 లక్షలే. అయినా అధికార యంత్రాంగం యస్ ఆల్‌రైట్ అంటూ వదిలేశారు. దేశ వ్యాప్తంగా పరిశీలించినప్పుడు తెలుగు రాష్ట్రాలలో ఎన్నికల వ్యయం ప్రతి ఎన్నికకు పెరుగుతూ వచ్చింది. తెలుగు ఓటు అతి ఖరీదైన ఓటుగా నమోదవుతుంది. పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలను పక్కనపెట్టి టోకుగా ఓట్లను కొనుగోలు తరువాయి 8లో

## ఆరోగ్య పరీక్షలకు

## చైనాలో హైటెక్ రెస్ట్ రూములు




**బీజింగ్ :** బిజీ జీవితం గడుపుతున్నారా? ఆరోగ్యాన్ని నిర్లక్ష్యంచేస్తున్నారా? అసలు ఆరోగ్యం గురించి ఆలోచించేంత తీరికే మీకు లేదు కదా? ఏమీ భయపడాల్సిన పనిలేదు. ఇక చైనాలో ఇలా బిజీగా ఉండే ఉద్యోగులు, మధ్యతరగతి చిన్న ఉద్యోగులు మొదలు అన్ని రకాల వారికీ ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకునే హై టెక్ రెస్ట్‌రూములను అందుబాటులోకి తెస్తున్నది. ఇవి క్రమంగా ఇతర దేశాలకు కూడా ఎగుమతి కావచ్చు. యూరిన్ సహా శరీరంలోని బయటకు వెళ్ళే మలిన పదార్థాల ద్వారా నిర్ధారణ కావాల్సిన రోగాలను చాలా సులభంగా ఇకమీదట పరీక్షలు చేసుకోవచ్చు. బీజింగ్, షాంఘై లాంటి ప్రధానమైన నగరాలలో ఉద్యోగులకోసం చైనా ప్రభుత్వం హైటెక్ రెస్ట్‌రూములను అందుబాటులోకి తెస్తున్నది. ఈ రెస్టు రూముల్లో రూ.230లు లేదా 2.76 డాలర్లు చెల్లించి యూరిన్ పాస్ చేయడం ద్వారా అందులో అమర్చిన మీటరు ద్వారా మీకున్న అనారోగ్యాలను నిర్ధారణ చేసి చెబుతుంది ఆ హైటెక్ మీటర్. షాంఘైకి చెందిన డాక్యుమెంటరీ ఫిలిమ్ మేకర్ క్రిస్టియన్ పీటర్‌సన్ క్లాసెన్ ఈ రెస్ట్ రూమ్‌లతో తన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. నా యూరిన్ పరీక్షల్లో కాల్షియం లోపం ఉందని తేలింది. ఇప్పుడు నేను ఎత బిజీగా ఉన్నాగానీ తగినన్ని మంచి పాలు తాగడం మరచిపోవడంలేదు అని ఆయన తన అనుభవం తెలియజేశారు.

## నిగర్ నుండి వైదొలగనున్న అమెరికా సైన్యం

**సాహెల్ :** పశ్చిమ ఆఫ్రికాదేశం నిగర్‌నుండి సైన్యాన్ని ఉపసంహరించేందుకు అమెరికా అంగీకరించింది. బహుశా ఈ వారంలోనే సైన్యం ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం కానున్నది. కాగా ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే 100 మంది రష్యా ఆర్మీ ఇన్‌స్ట్రక్టర్లు నిగర్‌కు చేరుకున్నారు. ఈ ఇన్‌స్ట్రక్టర్లు నిగర్ సైన్యానికి శిక్షణ ఇస్తారు. గత ఏడాది నాటికి నిగర్‌లో 1,000 మంది అమెరికా సైనికులు తిష్టవేసుకుని ఉన్నారు. ఇక్కడ అమెరికాకు ఉన్న ప్రముఖ స్థావరాల్లో 100 కోట్ల డాలర్ల విలువైన డ్రోన్ సౌకర్యాలు కూడా ఉన్నాయి. సెంట్రల్ నిగర్‌లోని అగడెజ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎయిర్ బేస్201లో ఈ సదుపాయాలన్నీ అమెరికా సమకూర్చుకుంది. సైన్యాన్ని ఉపసంహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిగర్ ప్రభుత్వానికి అమెరికా అధికారిక సమాచారం తెలియచేసింది. శుక్రవారంనాడు నిగర్ ప్రధానమంత్రి అలీ లమైన్ జెయిన్, ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ కుర్త్ కాబబెల్ నియామెలో ఒక సమావేశం జరిపి నిగర్‌నుండి అమెరికా సైన్యాలని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఉపసంహరించే కార్యక్రమాన్ని చర్చించారు. సాహెల్ రీజియన్‌లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులుతోపాటు జమాత్ నస్రత్ అల్ ఇస్లాం వల్ ముస్లిమీన్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు 2018 నుండి ఈరెండు వైమానిక కేంద్రాలను అమెరికా సైన్యం ఉపయోగించుకుంటోంది. ఐతే గత ఏడాది నిగర్‌లో తిరుగుబాటు జరిగింది. సైన్యం అధికారం చేజిక్కించుకుంది. అమెరికా, ఫ్రాన్స్ రెండు దేశాలకూ నిగర్ ఒక కీలకమైన భద్రతా ప్రాంతం. గతవారంలో వందలాది ప్రజలు రోడ్లమీదకి వచ్చి అమెరికా సైన్యం దేశం విడిచి వెళ్లిపోవాలని నిరసన ప్రదర్శనలు జరిపారు. కొత్త సైనిక నాయకత్వం అధికారంలోకి వచ్చాక రష్యాతో సంబంధాలు పెట్టుకోవాలని నిర్ణయించింది.

### అమెరికా యూనివర్సిటీల్లో

# ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలు

**న్యూయార్క్ :** అమెరికాలోని కొన్ని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో గడచిన వారం రోజులుగా విద్యార్థులు పాలస్తినా – ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు చేస్తూ ఉండటంతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. సోమవారంనాడు పాలస్తినా–ఇజ్రాయిల్ అనుకూల విద్యార్థులు నిరసనలు చేశారు.




యాలే, న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయాల్లోని క్యాంపస్‌లలో వారం రోజులుగా ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్ విశ్వవిద్యాలయాలతో సంబంధాలు తెంచుకోవాలనీ, పాలస్తినాకు గుర్తింపు ఉండాలని విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. దీంతో ఇప్పటికే పోలీసులు 100 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఇలా ఇజ్రాయిల్ అనుకూల నిరసనల్లో అరెస్టు అయిన వారిలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో డెమోక్రాట్ల ప్రతినిధి ఇల్హాన్ ఒమర్ కుమార్తె ఇర్రా హిర్సీ కూడా ఉన్నారు. ఈ నిరసనలు క్రమంగా యూదు వ్యతిరే నిరసనలు గామారుతునన్నాయని యాజమాన్య భావించింది. క్లాసులు రద్దు చేసిన ఆన్‌లైన్ తరగతులు నడుపుతున్నారు. కొలంబియా యూనివర్సిటీ అపార్థైడ్ డైవెస్ట్ (సియుఎడి) పాలస్తినా,యూదు శాంతిగళం విద్యార్థుల కూటమి ఈ నిరసనలు చేస్తున్నది. న్యూయార్క్ యూనివర్సిటీలో పాలస్తినా సంఘీభావ సంఘం నిరసనలు చేస్తున్నది.

### ఖాన్ యూనిస్‌లో 310 మృతదేహాలు వెలికితీత

ఖాన్‌యూనిస్ ఆసుపత్రిలో సామూహికంగా ఇజ్రాయిల్ సైన్యం గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేసిన 283 మృతదేహాలను పాలస్తినా పౌర సహాయ బృందాలు వెలికితీశాక కొత్తవివాదం తలెత్తింది. ఇంకా 2000 మంది జాడ తెలియకుండా పోయారు. ఖాన్ యూనిస్ ఆసుపత్రిని ఇజ్రాయిల్ సైన్యం ఖాళీ చేసి వెళ్ళాక సహాయ బృందాలు తవ్వి ఈ మృతదేహాలను వెలికి తీశాయి. ఈ అమానుషఘటనలపై అంతర్జాతీయ న్యాయస్థానానికి పౌర సహాయ బృందాలు ఫిర్యాదు చేశాయి. ఇదిలా ఉండగా రఫాలో గనుక భూతల దాడులు చేస్తే మరోసారి మాన విలయం ఏర్పడుతుందని అమెరికా హెచ్చరించింది. ఐతే రఫాపై దాడి తప్పదని ఐడిఎఫ్ చెబుతున్నది. గాజాలో ఇళ్ళన్నీ ధ్వంసం కావడంతో 15 లక్షలమంది రఫాలో తలదాచుకున్నారు రఫాలో కూడా భూతలయుద్ధం ప్రారంభిస్తే ఇకవారు ఎక్కడికీ వెళ్ళలేరు.వారికి మరణమే శరణ్యం అవుతుంది. గాజాలో యుద్ధ ం ప్రారంభమై ఇప్పటికి 200 రోజులు గడిచింది. ఇంకా యుద్ధం కొనసాగుతున్నది.

## తైవాన్‌లో వరుసగా 80 భూప్రకంపనలు




**తైపే :** తైవాన్ వరుస భూకంపాల బారిన పడుతున్నది. మంగళవారం మరోసారి వరుసగా తైవాన్‌లో భూప్రకంపనలు సంభవించాయి. రికార్డుస్థాయిలో 80 సార్లు భూమి కంపించింది. ఐతే ఈ ప్రమాదంలో ఎవరూ మరణించలేదు. ఈనెలలో ఇప్పటికే వచ్చిన భూకంపాలు తైవాన్‌ను ఆర్థికంగా దెబ్బతీశాయి. అమెరికా భూగర్భశాస్త్రవేత్తలు చెప్పిన సమాచారం ప్రకారం, రిచ్‌టర్ స్కేలుపై ఈ భూకంపాల తీవ్రత 6.3 గా నమోదైంది. ఈనెలారంభంలో వచ్చిన భూకంపాలతో తైవాన్‌లో 13 మంది మరణించగా, మరో 1,000 మంది గాయపడ్డారు. గడచిన ఇరవై ఐదేళ్ళలో ఎన్నడూలేనంతస్థాయిలో ఈనెలారంభంలో వచ్చిన భూకంపాలు తీవ్రంగా ఉన్నాయి. వందలసార్లు ప్రకంపనలు సంభవించాయి. హూయాలియన్ నగరానికి దక్షిణంగా 28 కిమీ దూరంలో ఈ భూప్రకంపన కేంద్రం కేంద్రీకృతమై ఉందని యుఎస్‌జిఎస్ తెలియజేసింది. 1999లొ 7.7 తీవ్రతతో సంభవిచిన భూకంపం కారణంగా తైవాన్‌లో 2,400 మంది మరణించారు. 2016లో వచ్చిన భూకంపంలో 100 మంది మరణించారు.

## అక్రమ వలసల నియంత్రణ బిల్లుకు బ్రిటన్ ఆమోదం

### ఇక వెనక్కి పంపించే ప్రక్రియ ప్రారంభం

**లండన్ :** చాలా నెలలుగా వివాదాస్పదంగా మారిన రువాండా అక్రమ వలసల నియంత్రణ బిల్లుకు బ్రిటన్ పార్లమెంటు ఎట్టకేలకు ఆమోదముద్ర వేసింది. మానవ హక్కుల సంఘాలు ఈ బిల్లును అమానవీయమైన శాసనంగా అభివర్ణించాయి. రాబోయే ఐదునెలల్లో ఈబిల్లు చట్ట రూపం దాలుస్తుంది. కాగా రువవాండా నుండి అక్రమంగా వలసవచ్చి బ్రిటన్‌లో ఆశ్రయం పొందుతున్నవారిని సగౌరవంగా తిరిగి రువాండాలో దిగబెట్టే ప్రక్రియకు మరో 12 వారాలలో ప్రారంభిస్తామని ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధామంత్రి రిషి సునాక్ పార్లమెంటులో చెప్పారు. అక్రమ మార్గాల్లో, చిన్న చిన్న పడవల్లో బ్రిటన్‌కు వచ్చిన రువాండా వసల ప్రజలు బ్రిటన్‌కు పెనుభారంగా మారారని అన్నారు. బ్రిటన్‌కు 6,500 కి.మీ దూరంలో ఉన్న సెంట్రల్ ఆఫ్రికా దేశం రువాండా నుండి బాధితులు ప్రాణాలు కూడా లెక్కచేయకుండా చిన్న చిన్న బోట్లలో ఇంగ్లీష్ ఛానల్ దాటి వచ్చి బ్రిటన్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ విషయంలో 2022 జనవరి 1వ తేదీ తర్వాత దేశంలోకి వచ్చిన వలస ప్రజలను వెనక్కు విమానాల్లో పంపిచే బిల్లు అత్యవసరమైనదని రిషి సునాక్ వాదిస్తుండగా ఈ బిల్లులో సవరణలు చేయాలని హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యులు వాదిస్తున్నారు. అనేక నెలలుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య మంగళవారంనాటితో పరిష్కారమైందని పార్లమెంటు భావించింది. అక్రమంగా వలస వచ్చినవారు సుమారు 50 వేలమంది పైనే ఉంటారు. వారి తరపు న్యాయవాది మాత్రం తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. రువాండా కూడా ప్రజలకు చాలా సురక్షితమైన కేంద్రమేనని సునాక్ ఈ సందర్భంగా అన్నారు. రోజు రోజుకూ అక్రమ వలసలు పెద్ద సమస్యగా మారుతోందని ఆయన అన్నారు. అక్రమంగా వచ్చిన వారిని వెనక్కి సాగనంపే మొదటి విమానం మరో 12 వారాల్లో సిద్ధమవుతుందని ఆయన అన్నారు. దీనిని ఆపేయాలని యూరోపియన్ మానవ హక్కుల కోర్టు కోరినాగానీ తాము పట్టించుకునేది లేదని ఆయన చెప్పారు. ఈ బిల్లు అంతర్జాతీయ సహకారానికి గొడ్డలిపెట్టుగా ఉంటుందని అమెరికా, బ్రిటన్‌లలోని మానవ హక్కుల సంఘాలు విమర్శించాయి. బ్రిటన్ ప్రభుత్వ లెక్కల ప్రకారం 2023లో సుమారు 30,000 మందికిపైగా అక్రమంగా సముద్రమార్గంలో చిన్న చిన్న బోట్లతో వలసలు వచ్చారు.

### ఇంగ్లీష్ ఛానల్‌లో మరో ఐదుగురు మృతి



అక్రమంగా వలస వెళుతున్న ఐదుగురు ఇంగ్లీష్ ఛానల్‌లో మరణించారు. ఫ్రెంచ్ మీడియా ఈ విషయం ప్రకటించింది. వలసలు అరికట్టేందుకు ఉద్దేశించిన బిల్లును బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన కొద్ది గంటల తేడాలోనేఈ దారుణం జరిగింది. మంగళవారంనాడు విమెరియాక్స్ సముద్రం ఒడ్డుకు ఐదుగురి మృతదేహాలు కొట్టుకువచ్చాయని ఫ్రెంచ్ మీడియా పేర్కొంది. హెలికాప్టర్ల ద్వారా సహాయ కార్యక్రమాలు చేపట్టారు. సముద్రంలో చిన్న చిన్న బోట్లలో వెళ్ళేవారిని వెతికి పట్టుకునే వేట ప్రారంభించారు. ఫ్రెంచ్ నావికాదళం సమాచారం ప్రకారం వందమందిని సముద్రంలోంచి కాపాడారు.

### పాకిస్థాన్‌లో మహిళలకోసం

## వర్చువల్ పోలీస్‌స్టేషన్




**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్ పంజాబ్ రాష్ట్రంలో మహిళల కోసం దృశ్యమాధ్యమ పద్ధతిలో ఒక ప్రత్యేకమైన పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి నవాజ్ షరీఫ్ కుమార్తె మర్యం నవాజ్ మంగళవారంనాడు ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. మహిళలపై జరిగే అక్రమాలు, వేధింపులపై మహిలు దృశ్యమాధ్యమ పద్ధతిలో ఈ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసి న్యాయం కోరవచ్చు. మహిళలకోసం ప్రత్యేకమైన యాప్, ప్రత్యేకమైన ఫోన్ నెంబర్లు, తక్షణ సహాయం అందించి వారి సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసి న్యాయం కోరాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మర్యం నవాజ్ కోరారు. ఇక మహిళలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగక్కరలేదని, ఫోన్ ద్వారా సహాయం తీసుకోవచ్చుననీ చెప్పారు.

## వారంరోజుల్లో రూ.155.86 కోట్ల నగదు, మద్యం స్వాధీనం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన వారం రోజుల్లో సుమారు రూ.155.86 కోట్ల విలువ చేసే నగదు,మద్యం, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 15 నుండి 21వ తేదీ వరకు నగదు, మద్యం, ల్యాప్‌టాప్, కూక్కర్లను స్వాధీనం చేసు కున్నారు. ఇందులో రూ.61.11 కోట్ల నగదును, రూ.24.10 కోట్ల విలువ చేసే మద్యంను, వివిధ రకాల డగ్స్ రూ. 23.87 కోట్లను, రూ.19.16 కోట్ల విలువ చేసే బంగారు, సిల్వర్‌ఆభరణాలు, రూ.22.77 కోట్ల విలువ చేసే ఓటర్లకు పంచేందుకు ఉద్దేశించిన ల్యాప్‌టాప్‌లను, కూక్కర్లను,చీరలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## నేడు ఇంటర్‌ఫలితాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం ఉదయం 11గంటలకు ప్రకటించనున్నారు. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్ష ఫలితాలను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం విడుదల చేయనున్నారు. ఫలితాలను tsbie.cgg.gov.in,లేదా results.cgg.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా తెలిపారు.

## బాస్కెట్‌బాల్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో అథ్లెయిజర్ ఫెస్ట్, పర్పుల్ వీకెండ్ నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 40 జట్లు అద్భుత ప్రదర్శన ఇచ్చాయి. భారత బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి పృథ్వీ రెడ్డి ఫైనల్‌లో జట్లకు అండగా నిలిచారు.

## 'సరెండర్ డ్యూస్'లను వెంటనే చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. వారందరూ పేద కుటుంబాల నుంచి వచ్చినవారేనని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని పోలీసులకు చెందిన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. గత కొంత కాలం నుండి పెండింగ్‌లో ఉన్న 'సరెండర్ లీవ్స్'ను ఇప్పటికైన ఇచ్చినందుకు సాంబశివరావు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## చర్యలు తీసుకోవాలి (మొదటి పేజీ తరువాయి)

అనే పదం వాడారని, వారికి హిందువుల ఆస్తులు పంచుతారని చెప్పారని అన్నారు. ఇందుకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును వినియోగించారని తెలిపారు. ఒక వర్గాన్ని ప్రత్యేకించి లక్ష్యంగా చేసుకోవడమంటే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123(3)ని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సంపూర్ణంగా ఉల్లంఘించడమే అవుతుందని తెలిపారు. బహిరంగ సభలు, ఫేక్ న్యూస్, మతం, ద్వేషాన్ని రెచ్చగొట్టడం వంటి అంశాలపై భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సలహాలను పంపిస్తున్నదని, తాజాగా మార్చి 1వ తేదీన అలాంటి సర్క్యు లర్‌ను కూడా పంపిందన్నారు. కాబట్టి తక్షణమే నరేంద్ర మోదీపై చర్య తీసుకునే ప్రక్రియను ప్రారంభించాలని ఎన్నికల సంఘానికి రాజా విజ్ఞప్తి చేశారు.

## చట్టాన్ని పటిష్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సమీకరించబోతున్నారు. వారు ఏమి ఖర్చు చేయాలనుకుంటున్నారో చెప్పాలి' అని మాజీ ఉపరాష్ట్రపతి అన్నారు. 'చెట్టు నుంచి డబ్బు రాదు' అని అన్నింటినీ ఉచితంగా ఇవ్వడం ఎలా సాధ్యమని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా కొందరు నాయకులు, పార్టీలు ఎడాపెడా వాగ్దానాలు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాలపై లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారం ఉన్నప్పటికీ నాయకులు వాగ్దానాలు చేస్తున్నారని, అన్నీ ఉచితంగానే ఇస్తున్నారని నాయుడు అన్నారు. 'నేను ఉచితాలకు వ్యతిరేకం. నేను రెండు విషయాలకు అనుకూలంగా ఉన్నాను. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలి. మీరు మిగతావాటిని నివారించవచ్చు. అయితే వారు అలా చేయడం లేదు' అని విమర్శించారు. 'ఇలాంటి వాగ్దానాలు, ఉచితాలను నిరుత్సాహపరచాలి. మీరు వనరులను ఎలా సమీకరించబోతున్నారని రాజకీయ పార్టీలు ప్రశ్నించాలి. మేనిఫెస్టో, వనరుల సమీకరణ, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యాన్ని ప్రజలకు అందించాలి' అని ఆయన అన్నారు. అసభ్య పదజాలం ఉపయోగించే వారిని, బహిరంగంగా అవినీతికి పాల్పడే అభ్యర్థులను తిరస్కరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీలు ఆరోపణలు చేసే బదులు ప్రత్యామ్నాయ విధానాలను ప్రదర్శించాలన్నారు.

పాశ్చాత్య శక్తులు, అగ్రరాజ్యాలు దేశ వద్ధిని జీర్ణించుకోలేక పోతున్నప్పటికీ భారతదేశం ఎదుగుదలను చూస్తోందని, ప్రపంచం మొత్తం దానివైపు చూస్తోందని మాజీ ఉపరాష్ట్రపతి అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశాన్ని ఎప్పటికీ విస్మరించలేరన్నారు. 'మనది ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం. దానిని ఆరోగ్యకరమైన, ఆదర్శవంతమైన ప్రజాస్వామ్యంగా మార్చడానికి మనం కషి చేయాలి. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని నిర్ధారించుకోవాలి' అని తెలిపారు.

## 14 రోజులు కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టులో దాఖలు చేసుకున్న పిటిషన్ ఒకటి ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. మార్చి 21న కేంద్ర దర్యాప్తుసంస్థ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ అరెస్టును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై కోర్టు ఈనెల 15న వాదనలు విన్నది. కానీ తక్షణం కేజ్రీవాల్‌కు ఉపశమనం కలిగించేందుకు, బెయిలు మంజూరు చేసేందుకూ సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ విషయంపై ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలను రెండో విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యాక ఈనెల 29న తిరిగి కోర్టు వింటుంది. కేజ్రీవాల్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని న్యాయస్థానం విశ్వసిస్తోందని కూడా పేర్కొంటూ ఢిల్లీ హైకోర్టు అంతకుముందు ఆయన దాఖలుచేసిన అదేవిధమైన పిటిషన్‌ను తిరస్కరించింది. ఢిల్లీ ప్రభుత్వం రూపొందించిన మద్యం విధానం వివాదాస్పదం కావడంతో తిరిగి ఆయన ప్రభుత్వమే దానిని రద్దు చేసింది. ఐతే ఈ కేలో ఆయన సౌత్ గ్రూపు నుండి రూ.100 కోట్లు ముడుపులు తీసుకున్నారన్నది ఇడి వాదన. ఈ వాదనకు బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని కూడా ఇడి వాదిస్తున్నది. నిందితులు ముందునే పథకం ప్రకారం సాక్ష్యధారాలను కాల్చి బూడిదచేశారని ఇడి వాదించింది. ఐతే ప్రతిపక్షాలను వేధింపులకు గురిచేయడం కోసమే దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్నారని అరవింద్ కేజ్రీవాల్ మొదటినుండీ విమర్శిస్తున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ఆరోపణలను ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అదేవిధంగా కేజ్రీవాల్‌కు టైప్–2 డయాబెటిస్ ఉందని, 32 రోజుల క్రితం ఆయన ఇన్సులిన్ తీసుకున్నారనీ, కానీ ఆయన రక్తంలో మధుమేహస్థాయి 320కి పెరిగిపోయిన తర్వాత గానీ ఆయనకు తిరిగి ఇన్సులిన్ ఇవ్వలేదని తొలుత మంగళవారంనాడు సంబంధిత వేరే పిటిషన్‌పై విచారణ జరిగింది. ఆయనకు ఇన్సులిన్ ఇవ్వాలని కోరుతూ గతవారం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఐతే సోమవారంనాడు ఈ విషయంపై ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేస్తూ ఎయిమ్స్‌ను ఒక ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిని సమీక్షించాలని కోరింది. ఆయన ఆరోగ్యం విషయంపై వాస్తవాలను కోర్టు దృష్టికి తీసుకు రావాలని కోరింది. ఇదిలా ఉండగా, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కుమార్తె కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై కోర్టు నిర్ణయం ఏమిటో మే 2వ తేదీన తెలుస్తుంది. ఈ విషయంలో కేసు విచారణ పూర్తికాగా, తీర్పును మాత్రం వెలువరించలేదు. ఆమె ఇడి కేసుకు సంబంధించి జైలులో ఉండగానే సిబిఐ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 15వ తేదీన కవితను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసం నుండి ఇడి అధికారులు అరెస్టు చేసి విమానంలో ఢిల్లీకి తరలించారు. ఆమె అరెస్టు సమయంలో ఆమె సోదరుడు కె.టి.రామారావు తీవ్రంగా ప్రతిఘటించారు. కేజ్రీవాల్‌కు ముడుపులు చెల్లించిన సౌత్ గ్రూపులో కవిత కీలక సభ్యురాలుగా ఉందని ఇడి వాదించింది. మద్యం లైసెన్సులు మంజూరు చేయడం కోసం మొత్తంగా రూ.600 కోట్లు ముడుపులు ఆమ్ ఆద్మీపార్టీకి ముట్టజెప్పారని ఇడి వాదించింది. ఈ మద్యం కేసులో ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు మనీశ్ సిసోడియా, రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్‌లు కూడా అరెస్టయ్యారు.

## ప్రజలను మోసం చేస్తే సహించం

(మొదటి పేజీ తరువాయి)

శరవేగంగా అమ్ముడుపోయే వినియోగవస్తువులు (ఎఫ్‌ఎంసిజి) కంపెనీలు కూడా ఇదేతోవలో ఉన్నాయనీ, సంబంధిత మూడు మంత్రిత్వశాఖలూ ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయో చెప్పాలనీ కూడా కోర్టు కోరింది ఈ కేసు పరిధిని మరింతగా విస్తరించింది. ''తప్పుతోవ పట్టించే ప్రకటనతో మోసం చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే చర్యలను సహించబోం ఈ విధంగా మళ్ళీ తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తే కేంద్ర ప్రభుత్వం తనకుతానుగా స్పందించి ఇలాంటివి జరక్కుండా సంబంధిత లైసెన్సింగ్ వ్యవస్థ బాధ్యతలను తామే నిర్వహించాలని కూడా జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ సందర్భంగా ఆదేశించింది. ''మేం రాష్ట్రాల అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తాం, ఇది వారి బాధ్యత, ఆ బాధ్యతలు వారే చేయాలి అంటూ మీరు కేవలం భుజాలు ఎగరేస్తూ ఊ...కొట్టి కూర్చుంటే సరిపోదు'' అని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం గట్టిగా నిలదీసింది. 1945 నాటి ఔషధాలు, సౌందర్యసాధనాల చట్టంలోని 170వ నిబంధనలను అమలు చేయవద్దనీ, ఎలాంటి చర్యలూ తీసుకోవద్దనీ కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖఈ సందర్భంగానే కేంద్ర ఆయుష్మాన్ మంత్రిత్వశాఖ 2023 ఆగస్టులో ఎందుకు లేఖ రాశారని ధర్మాసనం ప్రశ్నిస్తూనే, రోగులుగా వచ్చిన పేద ప్రజలకు అత్యంత ఖరీదైన ఔషధాలను రాసి ఇస్తున్న అనైతికమైన చర్యలపై వస్తున్న ఆరోపణల గురించి కూడా ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ను ధర్మాసనం నిలదీసింది. పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ తప్పుతోవ పట్టించే ప్రకటనలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పైవిధంగా స్పందించింది.

ఈ విధమైన తప్పుడు ప్రకటనలతో ఇంకా శరవేగంగా అమ్ముడుపోయే అనేక రకాల ఇతర వినియోగ వస్తువులు అమ్మే కంపెనీలు కూడా ఉన్నాయనీ, ఇవన్నీ ఆదే దారిలో ప్రయాణం చేస్తున్నాయనీ, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నదో తెలియజేయాలనీ సుప్రీం కోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.

## పునరావాసంతో పాటు పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు రెండో రోజైన మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గాజులరాజం బస్తి, బూడిదగడ్డ, కూలీలైన్, హనుమాన్ బస్తిల్లో ఈదురుగాలులు, వడగండ్ల వానతో దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించి జరిగిన నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపట్టిన విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. నిర్విరామంగా పనులు కొనసాగించి విద్యుత్ సరఫరాను సత్వరమే పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. గాజులరాజం బస్తిలో ఇంటి రేకు మీదపడి గాయాలపాలైన దేవమ్మను పరామర్శించారు. జిల్లా వ్యాప్తంగా 278 విద్యుత్ స్తంబాలు కూలిపోయాయని, 48 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతున్నాయని అధికారులు ప్రకటించారని, వీటి పునరుద్ధరణ దాదాపుగా పూర్తికావచ్చిందని తెలిపారు. మంగళవారం సాయంత్రంలోపు సాధారణ పరిస్థితులకు తీసుకొచ్చే విధంగా విద్యుత్ శాఖ శ్రమించాలని కోరారు.

ఈదురుగాలులతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని, అదేవిదంగా దాల్వ వరి సాగుచేసిన రైతులకు నష్టంవాటిల్లిందని, ఈ నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. రోడ్లుపై విరిగిపడిన చెట్లను తొలగించి రవాణాను సులబతరం చేయడంతోపాటు పారిశుద్యాన్ని మెరుగుపర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా ఉన్నారు.

## బిఆర్‌ఎస్‌ను రద్దు చేస్తారా!

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తనను అవమానించానని అరుణమ్మ మాట్లాడుతున్నారని శత్రువు చేతిలో చురకత్తిగా మారి పాలమూరు కడుపులో ఎందుకు పొడుస్తున్నావని మాత్రమే నేను ప్రశ్నించానని అన్నారు. ఈ విమర్శను తప్పుగా అర్థం చేసుకుని ఆడబిడ్డను అవమానించిన సిఎం అంటు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తనకు ఉమ్మడి పాలమూర్ జిల్లాలో ఎవ్వరు శత్రువులు లేరని అభివృద్ధి కొసమే నా తపనంతా అన్నారు. 70 ఏళ్ల తరువాత పాలమూర్‌కు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ గురునాథ్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి, శ్రీరాంరెడ్డి, కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## 25 బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన మాజీ సీఎం కెసిఆర్, జిల్లా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిలు వేలకోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. కెసిఆర్ వల్లనే నల్లగొండ జిల్లాకు కరువు వచ్చిందని ఆరోపించారు. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కెసిఆర్ బిడ్డ కవితకు బెయిల్ దొరకదని, అదే మాదిరిగా త్వరలోనే తండ్రీకొడుకులు కెసిఆర్, కెటిఆర్ కూడా జైలుకెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలకు కాలం చెల్లిందన్నారు. బిజెపి రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తుందని, దేశంలో కూడా ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, రాహుల్‌గాంధీ ప్రధాని కాబోతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాలలో కాంగ్రెస్ గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని ప్రజలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డితో రాష్ట్రాభివృద్ధి కోసం టీం వర్క్‌గా పని చేస్తున్నామన్నారు. నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని ఎన్నటికి మరువనని, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటిని వేగవంతం చేస్తానని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో నన్ను గెలిపించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బుధవారం రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీశ్రేణులంతా పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు కెతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, జడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, జూకూరి రమేష్, బొడ్డుపల్లి లక్ష్మీ, పాశం సంపత్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, తదితరులున్నారు.




| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

# కేరళ ఎన్నికల క్షేత్రం ఆసక్తిదాయకం


ఎం. కోటేశ్వరరావు

అఖిల భారత స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, వామపక్షాలు పరస్పరం తలపడుతున్న కేరళ ఎన్నికల క్షేత్రం ఆసక్తిదాయకం. ఈనెల 26న పోలింగ్.

ఇతర ముఖ్యమంత్రులను వేటాడుతున్నట్లుగా బిజెపి కేరళ సిఎం పినరయి విజయన్ వెంట ఎందుకు పడటం లేదంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వయనాడు నియోజకవర్గంలో ప్రచారం సందర్భంగా ప్రశ్నించారు. కాషాయ పార్టీని విమర్శించే దమ్ము సిపిఎంకు ఉందా అంటూ మాట్లాడారు.ఎల్‌డిఎఫ్–బిజెపి కుమ్మక్కై తమను దెబ్బతీసేందుకు చూస్తున్నాయని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఎల్‌డిఎఫ్–యుడిఎఫ్ మధ్య సంకుల సమరం సాగుతున్న కేరళలో గతంలో మాదిరి తమకు సీట్లు రావని భావిస్తున్న కాంగ్రెస్ ముందుగానే సాకులు వెతుకుతున్నట్లు ఈ ప్రచారం వెల్లడిస్తున్నది.నిజానికి సిపిఎంను దెబ్బతీసేందుకు గతంలో కాంగ్రెస్–బిజెపి అనేక చోట్ల కుమ్మక్కైన చరిత్ర ఆ పార్టీలకు ఉందని సిపిఎం అనేక సార్లు చెప్పింది. తమను విమర్శిస్తున్నంత తీవ్రంగా బిజెపిని వామపక్షాలు విమర్శించటం లేదని యుడిఎఫ్ ఆరోపిస్తోంది. ఇద్దరు మాజీ సిఎంల బిడ్డలు బిజెపిలో చేరి కాంగ్రెస్‌ను సవాలు చేస్తుంటే, అనేకమంది అటువైపు తొంగి చూస్తుంటే వారికి సమాధానం చెప్పలేని స్థానిక కాంగ్రెస్ నేతలు, రాహుల్ గాంధీ బిజెపిని వదలి సిపిఎం మీద ఎందుకు విరుచుకుపడుతున్నట్లు? బిజెపి అభ్యర్థిగా తన కుమారుడు పోటీ చేస్తున్న చోట కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారానికి వెళ్లటానికి మాజీ సిఎం ఎకె ఆంటోని ఆరోగ్యం బాగులేదని సాకు చెప్పారు. బిజెపిని గట్టిగా విమర్శిస్తే ఎవరి మీద ఏ ఇడి,ఐటి, సిబిఐని వదులుతారో అని కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు.మాజీ సిఎం కరుణాకరన్ కుమార్తె పద్మజ ఆ కారణంగానే బిజెపిలో చేరిన సంగతి తెలిసిందే.

కేరళ ఎన్నికలలో సిఎఎ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. కాంగ్రెస్ సిఎఎ అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చేందుకు తిరస్కరించింది. ఈ రెండు అంశాలను ఎందుకు విస్మరిస్తున్నదని గురువారం నాడు మలప్పురం విలేకర్ల సమావేశంలో, అంతకు ముందు కూడా సిఎం పినరయి విజయన్ విమర్శించారు. సిఎఎ గురించి కాంగ్రెస్ న్యాయపత్రలో ప్రస్తావన లేదని చివరికి దీన్ని అమెరికా కూడా విమర్శించినా కాంగ్రెస్ మౌనంగా ఉందన్నారు. బిజెపిని సిపిఎం గట్టిగా విమర్శించటం లేదన్న కాంగ్రెస్ ఆరోపణ గురించి మాట్లాడుతూ ఈ అంశంలో తమకు కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. సిఎఎ వ్యతిరేక నిరసనల్లో ఎంత మంది కాంగ్రె స్ వారి మీద కేసులు నమోదయ్యాయో రాహుల్ గాంధీ చెప్పగలరా అని విజయన్ సవాల్ విసిరారు. సిఎఎకు వ్యతిరేకంగా ప్రతిపక్షంతో కలసి కేరళ ప్రభుత్వం నిరసన తలపెడితే చివరిక్షణంలో కాంగ్రెస్ వెన క్కు తగ్గిందని, బహుశా అగ్రనేతల నుంచి వచ్చి న ఆదేశాల వల్ల కావచ్చని సిఎం అన్నారు. సంఘపరివార్‌ను వ్యతిరేకించటంలో కాంగ్రెస్ గట్టి వైఖరి తీసుకోవటం లేదన్నారు.

ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణ నిర్వహిస్తున్న ఒక కంపెనీ అక్రమాలకు పాల్పడినట్లు ఒక కేసు నమోదైంది. దానిలో నిజానిజాలను ఆరోపించిన వారు వెల్లడించాలి, దాన్ని కోర్టు విచారించి తీర్పు చెప్పాలి. కానీ ఈ లోగానే దీన్ని రాజకీయం చేసేందుకు కాంగ్రెస్,బిజెపి చూస్తున్నాయి. మీడియా కూడా విజయన్ను రెచ్చగొట్టేందుకు చేయని యత్నం లేదు.''తన కుమార్తె కంపెనీ మీద వచ్చిన ఆరోపణల గురించి త్రిసూరులో జరిపిన విలేకర్ల సమావేశంలో విజయన్ ఇచ్చిన సమాధానాలు విమర్శకుల నోటికి తాళం వేయటమే కాదు, ఆయన హుందాతనాన్ని వెల్లడిస్తున్నాయి.''ఒక కంపెనీ నుంచి సేవలు పొందినందుకు మరొక కంపెనీ ఇచ్చిన ఫీజు అంశమది. దాన్లో రహస్యమేమీ లేదు. అదంతా బ్యాంకు ఖాతాల ద్వారానే జరిగింది. కంపెనీ దాఖలు చేసిన ఆదాయపన్ను పత్రాల్లో కూడా అది ప్రతిబింబించింది. దేశం లో కొత్త అంశమేమంటే పారదర్శకంగా జరిగిన లావాదేవీల ను కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవచ్చని నూతన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. దాని గురించి ఇంతకు మించి చెప్పాల్సిందేమీ లేదు'' అన్నారు.



కేరళ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ చేసిన ఆరోపణలు, చెప్పుకున్న గొప్పలను విలేకర్లు ప్రస్తావించగా వాటికి ఇచ్చిన సమాధానాలను చూద్దాం.

**నరేంద్రమోడీ:** డిపాజిటర్ల (కరువన్నూరు సహకార బాంకు) డబ్బు తిరిగి ఇచ్చినట్లు సిఎం అవాస్తవం చెబుతున్నారు.

బ్యాంకు నుంచి స్వాధీనం చేసుకున్న రు.90 కోట్ల మొత్తాన్ని డిపాజిటర్లకు తిరిగి ఇవ్వటానికి అవకాశం ఉందా లేదా అని నేను ఇప్పటికే మాట్లాడాను.

**విజయన్ :** కరువన్నూరు డిపాజిటర్లకు రు.117 కోట్ల వరకు చెల్లించారు. డిపాజిటర్లు కోరితే ఇంకా ఇవ్వటానికి బ్యాంకు సిద్ధంగా ఉంది. బిజెపి కోరుకుంటున్నట్లుగా బ్యాంకు కుప్పకూలిపోలేదు. అది సాధారణ లావాదేవీలు నడుపుతున్నది.

**నరేంద్రమోడీ :** త్రిసూరు జిల్లా సిపిఎం కార్యదర్శికి వంద కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి.

**విజయన్ :** పార్టీ స్థానిక శాఖల నుంచి జిల్లా కమిటీ కార్యాలయం వరకు జిల్లా అంతటా స్థలాలు, ఆఫీసులు ఉన్నాయి. వాటినే సిపిఎం జిల్లా కార్యదర్శి ఆస్తులని ప్రధాని చెప్పారు. ఇలాంటి అభాండాలు సిపిఎం వంటి పార్టీని దెబ్బతీయలేవు.

**నరేంద్రమోడీ:**సిపిఎం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయింది.

**విజయన్:** గత పది సంవత్సరాల లో బిజెపి నాయకత్వంలోని కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మీద అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. తాజా అంశానికి వస్తే ఎన్నికల బాండ్ల కుంభకోణం. దీనికి అనేక కోణా లు ఉన్నాయి. ఇంత పెద్ద అవినీతి అసాధారణ రాజకీయ సంస్కృతిలో భాగం.

**నరేంద్రమోడీ :** పేదలకు మూడు కోట్ల ఇళ్లు మోడీ హామీ.

**విజయన్ :** 2022 నాటికి ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇస్తామని 2019 ఎన్నికల ప్రణాళికలో బిజెపి చెప్పింది. ఈ హామీ ఏమైం ది? 2024 ప్రణాళికలో దీని గురించి మౌనం దాల్చారు. ఇక్కడ కేరళ పనితీరును చూడవచ్చు. ఇల్లులేని వారు ఎవరూ ఉండకూడదు అన్న లక్ష్యాన్ని చేరుకొనేందుకు దగ్గరగా ఉన్నాం. ఇప్పటికే 4.56 లక్షల ఇండ్లు పూర్తయ్యాయి. మరో 1.52లక్షల ఇళ్ల పని పురోగతిలో ఉంది.

**నరేంద్రమోడీ:** సాధించిన విజయాలుగా చెప్పుకొనేందుకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం దగ్గర ఏమీ లేదు. కేంద్ర పథకాలనే తన గొప్పలుగా చెప్పుకుంటోంది.

**విజయన్ :** గృహ నిర్మాణంలో కేంద్ర ం పాత్ర ఏమిటో విశ్లేషిద్దాం. పిఎంఎవై(గ్రామీణ) పథకం కింద 33,517 ఇళ్లకు ఒక్కో దానికి రు.72,000మంజూరు చేసింది. పిఎంఎవై (పట్టణ)పథకంకింద ఒక్కో దానికి రు.1.5లక్షల చొప్పున 83,261 ఇళ్లకు మంజూరు చేసింది. కేరళ లైఫ్ మిషన్ పథకం కింద ఇప్పటికి దాదాపు ఐదులక్షల ఇండ్లకుగాను రు.17,490కోట్లు ఖర్చు చేశాము. వీటిలో కేంద్రం నుంచి వచ్చింది కేవలం రు.2,081 కోట్లు, మొత్తంలో కేవలం 11.9 శాతం మాత్రమే.

కేరళ లోక్‌సభ ఎన్నికలు ఈనెల 26న జరగనున్నాయి. దేశమంతటా ముస్లింలు, క్రైస్తవుల మీద విద్వేషాన్ని రెచ్చగొడుతున్న కాషాయ దళాలు కేరళలో క్రైస్తవుల ఓట్ల కోసం చర్చీల చుట్టూ తిరుగుతున్నాయి. లవ్ జీహాద్ పేరుతో ముస్లింల మీద విద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు చూస్తున్నాయి. 2019లో జరిగిన ఎన్నికలలో శబరిమల వివాదం మీద కమ్యూనిస్టు వ్యతిరేకతను పెద్ద ఎత్తున రెచ్చగొట్టారు. వ్రతం చెడ్డా భంగపడ్డారు. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ కూటమికి 48.48 శాతం, 96,29,030 ఓట్లు, 19 సీట్లు వచ్చాయి.

ఎల్‌డిఎఫ్ కూటమికి 36.29శాతం, 71,56,387 ఓట్లు, ఒక సీటు వచ్చింది. బిజెపి కూటమికి 15.64శాతం, 31,71,792 ఓట్లు వచ్చా యి. తరువాత 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్‌కు 1,05,55, 516 ఓట్లు(45.43శాతం), కాంగ్రెస్ కూటమికి 81,96,813 ఓట్లు(39.47శాతం)రాగా, బిజెపి కూటమి ఓట్లు 23,54,468(12.41శాతం) వచ్చాయి.

నరేంద్రమోడీ రెండవసారి మరింత బలంగా అధికారానికి వచ్చారని, తమ బలం పెరిగిందని, అసెంబ్లీ ఎన్నికల్లో 35 సీట్లతో కింగ్ మేకర్‌గా మారి తాము అధికారానికి వస్తున్నట్లు బిజెపి ప్రచారం చేసుకుంది. అంతకు ముందు ఉన్న ఒక్క సీటూ పోయింది.

2016 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే 2.55 శాతం, 2019 పార్లమెంటు ఎన్నికలతో పోల్చితే 3.23శాతం ఓట్లు కోల్పోయింది. ఈసారి మరోసారి ఓటర్లను మభ్య పెట్టేందుకు పూనుకుంది.

## ఈ ఎన్నికలు మూడు పార్టీలకూ ప్రతిష్టాత్మకమే

### కాంగ్రెస్‌కు ఊపునిచ్చిన లెఫ్ట్ మద్దతు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంలో మూడు రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. ఫలితాల ప్రభావం ఆ పార్టీల రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో చావు రేవో తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఇటీవలి వరకు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్‌లు అధిక స్థానాల్లో గెలుపు ద్వారా రాష్ట్రంలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. స్థానాలు తగ్గితే ప్రభుత్వ మనుగడకు ప్రమాదమని ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లు అవుతుందని పార్టీలోను, ప్రభుత్వంలోను భిన్నస్వరాలు వినిపించే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. మొత్తం 17 స్థానాల్లో 10కి పైబడి గెలవడం ద్వారా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్న విషయాన్ని మరోసారి రుజువు చేయాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. సభలు, సమావేశాలతో పాటు శాసన సభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కొన్నింటిని నెరవేర్చగా మరికొన్నింటిపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజలను తమవైపే నిలుపుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఉన్న నేతలతో సమన్వయం చేసుకుంటూ ఐక్యత ద్వారా అపూర్వ విజయాన్ని సొంతం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తుంది. మెజార్టీ స్థానాలు గెలవకపోతే కాంగ్రెస్‌లో ఉన్న పాత సంస్కృతి మరోసారి ఊపిరిపోసుకునే అవకాశం ఉంటుందన్న ఆలోచన అధినేత మదిలో ఉంది. అంతర్గత రాజకీయాలు వేడెక్కి బహిర్గతంగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలపైన విమర్శలు చేసే అవకాశం ఉందన్న ఆలోచనతో కాంగ్రెస్ ఎట్టి పరిస్థితిల్లోను మెజార్టీ స్థానాలను గెలిచేందుకు వ్యూహరచన చేస్తుంది. కారు పరిస్థితి కాస్త గందరగోళంగా ఉంది. ప్రభుత్వంపై పదునైన విమర్శలు చేస్తున్నా రైతు బంధు, పింఛన్ పెంపు, పంటల పరిహారం తదితర అంశాలను ప్రజల ముందు ఉంచుతున్నా ప్రజలు బిఆర్ఎస్ నేతల మాటలను ఏ మేరకు విశ్వసిస్తారన్నది తేలాల్సి ఉంది. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి లాంటి వారు చేస్తున్న విమర్శలు ఆ పార్టీ రాజకీయ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినప్పటికీ కడపటి సమాచారం మేరకు ఏ స్థానంలోను, ప్రచారంలోను బిఆర్ఎస్ ముందంజలో ఉన్నట్లు సమాచారం లేదు.




రాజకీయ పార్టీలకు గెలుపు ఒక టానిక్ లాంటిది. గెలుపుతో రాజకీయాల్లో అనేక మలుపులను చవిచూసి సుస్థిరతను సాధించవచ్చు. శాసనసభ ఎన్నికల్లో మాదిరి ఇక తన గెలుపుకు ఢోకా లేదని అహం ప్రదర్శించి భంగపడిన విషయాన్ని గుర్తెరిగి పని చేస్తే భవిష్యత్తులో తెలంగాణలో కారు పార్టీకి మనుగడ ఉంటుంది. లేదంటే ఆ స్థానాన్ని మరో పార్టీతో భర్తీ చేయడం ప్రజలకు కొత్తేమి కాదు. ఇక బిజెపి తెలంగాణ రాష్ట్రంపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు, మత, కుల రాజకీయాలకు అతీతంగా తీర్పులు ఇవ్వడం, పాలననే కొలబద్దగా ఎంచి ఓట్లు వేయడం తెలిసిన విషయమే. బిజెపి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో తన అధికార బలాన్ని మొత్తం మోహరించిన గతంలో ఉన్న స్థానాలను నిలబెట్టుకోవడమే గగనమన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

**కాంగ్రెస్‌కు ఊతమిచ్చిన వామపక్షాలు :** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్దతునిస్తున్నట్లు ప్రకటించడం ఆ పార్టీ కి కొత్త బలాన్ని ఇచ్చింది. గత ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ కలిసి పోటీ చేయడంతో సిపిఐకి బలమున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ ఏకపక్ష విజయాలను సాధించింది. అదే సమయంలో సిపిఐ కూడా ఒక స్థానాన్ని సాధించి తెలంగాణ అసెంబ్లీలో తన ప్రాతినిధ్యాన్ని కొనసాగిస్తున్నది.

పలు స్థానాల్లో గెలుపోటములను శాసించగలిగిన వామపక్షాలు ఈ దఫా కాంగ్రెస్‌తో ఉండడం ఆ పార్టీకి కలిసి వచ్చే అంశం. ఇప్పటికే వామపక్షాలు కేరళ మినహా కాంగ్రెస్‌తో దేశ వ్యాప్తంగా కలిసి పని చేస్తున్న వేళ బిజెపిని ఓడించడమే లక్ష్యంగా తెలంగాణలోను మద్దతునిస్తున్నా యి.

## కంచికి చేరని ఖమ్మం కాంగ్రెస్ కథ

### బిఫాం దక్కేదెవరికి...?



**ప్రజాపక్షం/ ఖమ్మం :** నామినేషన్ల ప్రక్రియకు మరో రోజు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కథ కంచికి చేరలేదు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు మారిన సీన్ ఇప్పుడు ఢిల్లీకి చేరిందన్న ప్రచారం జరుగుతుంది. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇద్దరు మంత్రుల మధ్య అభ్యర్థి విషయంలో ఏర్పడిన బేధాభిప్రాయాలు ఈ ఆలస్యానికి కారణమవుతుందన్న ప్రచారం జరుగుతుంది. కుటుంబ సభ్యులతో మొదలైన వ్యవహారం ఇప్పుడు పలు మలుపులు తిరుగుతుంది. పలు దఫాలుగా కాంగ్రెస్ ఎన్నికల కమిటీ, సిడబ్ల్యూసి సమావేశమైన అభ్యర్థి విషయంలో ఓ నిర్ణయానికి రాలేకపోయారు. రెండు రోజుల క్రితం ఖమ్మం సీన్ బెంగళూరుకు మారింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బెంగళూరుకు పిలిపించడంతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయాన్ని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే అడిగి తెలుసుకున్నారు. అయినా ఏకాభిప్రాయం రాలేదు. ఖమ్మం అభ్యర్థి ఎంపిక వ్యవహారం ఇప్పుడు ఢీల్లీకి చేరింది. మొత్తం 17 స్థానాలకు గాను 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ ఖమ్మం పై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించలేకపోతుంది. అభ్యర్థి ఎంపిక వ్యవహారం ఇలా ఉండగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వియ్యంకుడు కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి తనయుడు రఘురాంరెడ్డి తరుపున పొంగులేటి వర్గీయులు కొందరు రెండు సెట్ల నామినేషన్లను వేర్వేరుగా దాఖలు చేశారు. పొంగులేటి వియ్యంకుడైనా రఘురాంరెడ్డి కే టికెట్ ఖరారు అవుతుందని అందుకే కాంగ్రెస్ అభ్యర్థిగానే నామినేషన్ దాఖలు చేశారని భావిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత ఎంపి టికెట్ ఆది నుంచి బలంగా ఆశిస్తున్న రాయల నాగేశ్వరరావు సైతం ముహూర్తం నిర్ణయించి తాను బుధవారం నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో మళ్లీ ఉత్కంఠ నెలకొంది. నామినేషన్ల దాఖలుకు బుధ, గురువారాలే చివరి రోజులు కావడంతో అభ్యర్థి బుధవారం వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. సామాజిక సమీకరణలు, మంత్రుల అభిప్రాయాలు వీటన్నింటి నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం తీసుకునే నిర్ణయం ఎవరికి సానుకూలంగా ఉండనున్నది, ఎవరికి ఆశనిపాతంలా తగలనుంది అన్నది తేలాల్సి ఉంది.

## పెద్దపల్లిపై కాంగ్రెస్ జెండా



**ప్రజాపక్షం/మహాముత్తారం :** పెద్దపల్లి పార్లమెంటుపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దామని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మహా ముత్తారంలో పార్లమెంటు ఎలక్షన్ సందర్భంగా భారీ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో యామన్‌పల్లి గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పెద్దలు సోనియమ్మ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడైన గడ్డం వంశి కి పార్లమెంటు టికెట్ ఇచ్చి ఇక్కడికి పంపించారని తెలిపారు. మనమంతా మరో మారు కష్టపడి గడ్డం వంశీకృష్ణను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు ప్రజల కోసం పోరాటం చేసి ప్రజల సేవకే అంకితం గా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు చెప్పింది చేస్తుంది. చేసింది చెప్పుతో అభివృద్ధి పథంలో ఉంటుందని అన్నారు. ఈ మంత్ నిరోధకవర్గంలో 10 సంవత్సరాల టిఆర్ఎస్ అరాచకాల పాలన మీరందరూ చూసి ఉన్నారని అన్నారు. మన నియోజకవర్గాన్ని మన మండలాన్ని ఎంతగానో అభివృద్ధి చేసే బాధ్యత నా పైన ఉందని అన్నారు. పెద్ద పల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ మాట్లాడుతూ పెద్దల ఆశీర్వాదంతో మీ ముందుకు రావడం జరిగిందని అన్నారు. మా తాతగారు గడ్డం వెంకటస్వామి, మా నాన్నగారు గడ్డం వివేక్ వారి సొంత నిధులతో ప్రజలకు పిల్లలేని సేవలు అందించారని అన్నారు. మీ మండలంలో పెద్ద కంపెనీ ఏర్పాటు చేసి సుమారుగా యువతి యువకులకు వెయ్యి మందికి ఉద్యోగాలు కనిపించే ఒక బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ఈ పార్లమెంటు ఎలక్షన్లో అందరూ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీకు మీ గ్రామాలకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రత్నం సుభద్ర, సడవాలి, మండల జెడ్పిటిసి లింగమల శారద, దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి, కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందువులకు బిజెపి చేసిందేమిటి?

### బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** దేశంలో తొలి దశ ఎన్నికల పోలింగ్ తర్వాత ప్రధాని మోదీ వెన్నులో వణుకు పుడుతోందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముస్లింలను ఉద్దేశించి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను బిజెపి వక్రీకరించిందని, ప్రధానిగా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించాల్సిన మోదీ నీచంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఆస్తులు పంచుతుందని మోదీ చెప్పడం విచారకరమన్నారు. ఈ వ్యాఖ్యలను సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హామీలైన పాంచ్ న్యాయ్, కులగణన వంటివి బిజెపికి రుచించడం లేదన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలించడం జరిగిందన్నారు. ఏకపక్ష మెజార్టీ ఇచ్చినా బిజెపి ప్రభుత్వం హిందువులకు ఏం చేశారని మండిపడ్డారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా ఈ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. ఉపాధి హామీ నిధులు సైతం తానే తెచ్చినట్లు బండి సంజయ్ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఎంపీగా కరీంనగర్‌కు ఏం చేశారో చెప్పాలన్నారు. బండి సంజయ్ పదో తరగతి ఎక్కడ చదివారని ప్రశ్నించారు. తిరుపతికి కరీంనగర్ నుంచి అదనంగా రైలు నడిపావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేక పార్టీ బిజెపి అని దుయ్యబట్టారు. ఇంటింటికీ రాముడి ఫోటోలు చూపెట్టి, గోడలకు రాముడి పేర్లు రాసి, అక్షింతలు పంచుతూ ఓట్లు అడుగుతున్నారన్నారు. రాముడు అందరివాడన్నారు. మంచి రోజు అయినందున సోమవారం నామినేషన్ వేయించామని తెలిపారు. ఆయన అభ్యర్థిత్వంపై అతి త్వరలో ప్రకటన వస్తుందని చెప్పారు. తనకు పార్టీలో ఎవరితోనూ విభేదాలు లేవని, ఎవరైనా విభేదాలు పెట్టుకుంటే వాళ్ల ఇష్టమన్నారు. సమావేశంలో నాయకులు రాజేందర్ రావు, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఎండి తాజ్, కర్ర సత్యప్రసన్న, పడాల రాహుల్, పులి ఆంజనేయులు, మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్ తదితరులున్నారు.



## వాటాలు తేల్చకుండా నదుల అనుసంధానం ఎలా?

### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** తెలంగాణలో నీటి వాటాలు తేల్చకుండా ఎన్నికల ఎత్తుగడలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సమ్మక్క బ్యారేజ్, అదనపు టిఎంసి, సీతారామ ప్రాజెక్టు, వార్ధా బ్యారేజ్‌లకు అనుమతులు ఇచ్చాకనే ఇచ్చంపల్లి ప్రాజెక్టుపై మాట్లాడాలన్నారు. కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గోదావరి, కృష్ణ నదులు నిరంతరం ప్రవహిస్తాయని, నదుల అనుసంధానం ద్వారా ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో నీటి గోస తప్పదని, ఎడారి అవుతుందన్నారు. తెలంగాణ ప్రాంతానికి గోదావరి నది ఒక కల్పతరువని, నదుల అనుసంధానానికై కేంద్రం ఎంఒయూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం సరికాదన్నారు. ఈ నదుల అనుసంధానం ద్వారా పెద్ద అటవీ ప్రాంతం కనుమరుగు కావడంతో పాటు, వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఓయు పత్రాలపై సంతకాలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అడుగుతుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నదుల అనుసంధానం నిలిపివేయాలని, గోదావరి నదిలో నీటి వాటా లు తేల్చాలన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కోసం టెండర్లు పిలుస్తున్నామంటున్నారని, ఇన్ని రోజు లు ఏమయ్యిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మేయర్ సునీల్ రావు, భానుప్రసాద్‌రావు, కొండూరి రవీందర్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు పొన్నం అనిల్, గడ్డం నాగరాజు, తదితరులున్నారు.



ప్రజాపక్షం
బుధవారం, ఏప్రిల్ 24

# నేరస్థులు – ప్రజాస్వామ్యం

మనది ప్రపంచంలోనే మనది అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం – అతిపెద్ద జనసంఖ్య రీత్యా ఈ కీర్తి దక్కింది. అయితే మన పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థ పనితీరు ఆ ప్రతిష్టకు వన్నె తెచ్చేరీతిలో లేదని ఎవరైనా అంగీకరించక తప్పదు. కండబలం, ధనబలం, అవినీతి మన ఎన్నికల వ్యవస్థను అభాసుపాల్జేస్తున్నాయన్న స్పృహ బలపడినందునే ఎన్నికల కమిషన్ కొన్ని దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నది. భూస్వామిక వ్యవస్థనుండి పెట్టుబడిదారీ వ్యవస్థలోకి సమాజం పరిణామం చెందుతున్న క్రమంలో గ్రామస్థాయి నుంచి పార్లమెంటు వరకు ఎన్నికల ప్రక్రియను అంగబలం, అర్థబలం ప్రభావితం చేస్తుండేది. ఎన్నికల వ్యవస్థలో ప్రవేశించిన రుగ్మతలను ప్రక్షాళన చేసి మెరుగైన స్థితిలోకి తెచ్చే సంస్కరణలకై ప్రభుత్వం కమిషన్లు వేసినా, రాజకీయ సంకల్పం కొరవడినందున వాటి సిఫారసులు అమలుకు నోచుకోలేదు. బ్యాలెట్ పేపర్లు, పెట్టెలు ఎత్తివేసే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టటం ఎన్నికల నిర్వహణ తీరులో వచ్చిన పెద్దమార్పు. దాంతోపాటే ఓట్ల తారుమారు ఆరోపణలు వస్తున్నాయి. తాను వేసిన ఓటు తాను ఎంచుకున్న అభ్యర్థికే పడిందన్న పరిపూర్ణ విశ్వాసం ఓటరుకు కలుగజేయటం ఆవశ్యకమని భావిస్తున్నప్పటికీ దాని సాధ్యాసాధ్యాలపై చర్చ జరుగుతోంది. అది సాంకేతికమైనది. కాని అభ్యర్థుల ఎంపిక, ఎన్నిక అనేవి ప్రజాస్వామ్యయుత ఎన్నికలకు ఆత్మవంటివి. రాజకీయ పార్టీలు ఇందులో కీలకం. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను ఎంపిక చేయటంలో నేరస్థులను పక్కనపెట్టటం రాజకీయ పార్టీలు చేయాల్సిన పని. నేర చరితుల ప్రభావం పెరిగిపోయింది, దాన్ని తగ్గించాలని సూత్రప్రాయంగా అన్ని పార్టీలు అంగీకరిస్తాయి. కాని అభ్యర్థుల ఎంపిక వచ్చేసరికి గెలుపు ప్రామాణికంగా నేరస్థులను, శ్రీమంతులను నిర్ణయించటంతో విజయం సాధించే ప్రతినిధుల్లో వారి సంఖ్య గణనీయంగా ఉంటోంది. 17వ లోక్‌సభకు (2019 – 24) ఎన్నికైన 514 మంది సభ్యుల్లో 225 మంది (44శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నాయంటే – మనం క్రిమినల్స్ పరిపాలనలో ఉన్నట్లే కదా! ఎంతటి దుస్థితి, అప్రతిష్ఠ.

ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్న నేరస్థులు, వారిపై ఉన్న కేసుల న్యాయపరిష్కారం విషయంలో సుప్రీంకోర్టు నిరంతరం ఆదేశాలు జారీచేస్తున్నప్పటికీ, న్యాయవ్యవస్థలోని వెసులుబాట్లు నేరస్థులకు వరంగా పనిచేస్తున్నాయి. దశాబ్దాలు గడిచినా పరిష్కారం కాని కేసులెన్నో... ప్రత్యేక కోర్టుల స్థితీ అంతే. అమికస్ క్యూరీ సీనియర్ అడ్వొకేట్ విజయ్ హన్సారియా ఏప్రిల్ 20, 2024న సమర్పించిన 20వ నివేదిక ప్రకారం, 2024 జనవరి 1 నాటికి దేశవ్యాప్తంగా 4,472 క్రిమినల్ కేసులు లామేకర్లపై పెండింగ్‌లో ఉన్నాయి. గత సంవత్సరం 2018 కేసులు పరిష్కారం కాగా 2023లో రిజిస్టరైన 1746 కొత్తకేసులు నమోదైనాయి. 2022 నవంబర్‌లో పెండింగ్‌లో ఉన్న 5,175 కేసుల్లో 40శాతం (2116) ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తమ 19వ నివేదికలో పేర్కొన్నారు. 18వ లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలకు తొలి రెండు దశల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2810 మందిపై క్రిమినల్ కేసులున్నాయన్న ఎడిఆర్ నివేదికను అమికస్ క్యూరీ ప్రస్తావించారు. ఏమిటి దీనికి విరుగుడు? "తాము ఎవరికి ఓటు వేస్తున్నామో వారి చరిత్ర తెలుసుకునే హక్కు ఓటర్లకుంది. వారిపైనున్న కేసులు, వాటి విచారణల పురోగతి, జాప్యం గుర్చి తెలుసుకోవటం ఓటరు ప్రాథమిక హక్కు. అందువల్ల రాష్ట్ర హైకోర్టుల వెబ్‌సైట్ల హోంపేజీలో ప్రత్యేక టాబ్ సృష్టించి లెజిస్లేటర్లపై క్రిమినల్ కేసుల స్థితిని జిల్లావారీ ఉంచాలని" ఆయన సూచించారు. ఎంపిలు, ఎంఎల్‌ఎల కేసుల విచారణకు ఉద్దేశించిన ప్రత్యేక కోర్టుల సమాచారం అందలేదన్నారు. సమాచారాన్ని రియల్ టైంలో అప్‌లోడ్ చేసేందుకు నేషనల్ జుడీషియల్ డేటా గ్రిడ్ తరహాలో సుప్రీంకోర్టు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని ప్రతిపాదించారు.

అభ్యర్థులు ప్రస్తుతం తమపై ఉన్న కేసులను పత్రికల్లో ప్రచురిస్తున్నారు. రాజకీయ పార్టీలపై నిర్దిష్టమైన ఆంక్షలు విధించకుండా ఇటువంటివి ఎన్ని చేసినా పరిస్థితి మారదు. అయితే పిల్లిమెడలో గంట కట్టేదెవరు?

# పతనమవుతున్న ప్రజాస్వామిక విలువలు



చాడ వెంకటరెడ్డి
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

ప్రపంచంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరుస్తున్నప్పుడు మార్పులను స్వాగతించాల్సిందే! కాని ఎవరి ప్రయోజనాల కొరకు అనేది చర్చనీయాంశం. గుప్పెడు కార్పొరేట్ సంస్థల మొండి బకాయిల పేరుతో రూ. 12 లక్షల కోట్లు మాఫీ చేసారు కదా! రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఒక్క రూపాయి కూడా మాఫీ చేశారా? కోట్లాది మంది వలస కార్మికులు బ్రతుకులు భద్రత లేని బ్రతుకులు కావా! పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను హరించడం మోదీ మార్కు ముద్ర. ఇజిఎస్ లాంటి పథకాలకు నిధులు తగ్గించడమంటే నిరుపేదల జీవితాలతో ఆడుకోవడము కాదా! అభివృద్ధి అంటే విమానాశ్రయాలు తదితర అనేక పరిశ్రమలకు అధునాతన సాంకేతికకు పెద్ద పీటవేయడమే అయితే అందులో పేదరికంలో ఉన్న వారికి కలిగి ప్రయోజనమెంత? ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయి.

10సంవత్సరాల బిజెపి/ఎన్‌డిఎ మార్కు పాలన దేనికి ప్రతీక! సంఘ్ పరివార్ శక్తుల ఆగడాలు, ఆస్తులు పెరిగి పోవడం, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ మీద ముద్ర వేసుకోవడం, నినాదాల హోరులో నిమగ్నమైన తీరు చర్చనీయాంశంగా మారుతుంది. ప్రజాస్వామ్య విలువలను పాతరేసి ప్రతిపక్షాలు లేని ప్రజాస్వామ్యాన్ని కోరుకోవడమంటే నియంతృత్వానికి బాటవేయడమే కదా!

సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యానం, పత్రికలలో వస్తున్న సమాచారాన్ని గమనిస్తే 2272 మంది మాజీ, ప్రస్తుత ఎం.పి., ఎం.ఎల్‌ఎ.లు నేర పూరిత చరిత్ర కలిగిన వారున్నారంటే మనది ఎలాంటి ప్రజాస్వామ్యమో గమనించాలి. ఎన్నికలంటే డబ్బు లు, మద్యం, ప్రలోభాలు, అరచేతిలో స్వర్గం చూపించడమే, నేడు కూడా నామినేషన్‌లు వేస్తున్న వారిలో సగానికి సగంమంది నేరపూరిత చరిత్ర కలిగిన వారుంటే దీని వలన ఎలాంటి ఫలితాలు పేదలకందుతాయి.

ప్రజాసేవకులు ఎన్నికలకు ఎందుకు దూరంగా ఉంటున్నారు. ఎం.పి. అభ్యర్థి దగ్గర రూ.50,100 కోట్లు అనే చర్చ జరగడమంటే ఏమిటి, ఓట్లు కొనుగోలు చేయడమే కదా! కాని మహాత్మాగాంధీ ఆశించిన స్వాతంత్ర్య ఇలాంటి దేనా? డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కన్న కలలేమిటి? స్వేచ్ఛగా ప్రతిపౌరుడు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, కాని అది ఎక్కడ ఆచరణకు వచ్చింది. గత 30 సంవత్సరాల వరకు కొంత పారదర్శకత ఉన్నా, ఇప్పుడు దుడ్డు వున్నవాడిదే బర్రె అనే సామెత అక్షరాల అమలగుచున్నది. ప్రజాప్రతినిధులు ఎవరి కొరకు ఎన్నికవుతున్నారు. ప్రజల కొరకా లేక వారి సంపాదనను ఇమ్మడి ముమ్మడిగా పెంచుకోవడమా? ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమానికి పాటుపాడే వారు కనుచూపుమేరలో కనబడుతున్నారా! అనే అంశాలపై చర్చించాలి.

గత రాచరిక వ్యవస్థలో ప్రశ్నిస్తే గొంతులు నొక్కేవారు. చిత్రహింసలు పెట్టేవారు. నేడు మరో రూపంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కివేయడం, చేతిలో ఉన్న చట్టాలను ప్రయోగించి జైళ్లలో పెట్టడం ఆనవాయితీగా మారిపోయింది. మోదీ విచ్చలవిడిగా ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నాడు. ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొట్టడం, ఇ.డి. ఐ.టి. సి.బి.ఐ. దాడులతో అణగతొక్కడం, భయభ్రాంతులకు గురిచేయడం ప్రధాన అంశంగా కొనసాగుతున్నది. ఎన్నికల ముందు ప్రతిపక్షాలను చీల్చిచెండాడటం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం ఇది ఫాసిస్టు విధానాలకు సంకేతం కాదా!

లిక్కర్ కేసులో ఢిల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, అనేకమంది రాజకీయ ప్రముఖులను అరెస్టులు చేయడం దేనికి సంకేతం? ప్రజలకు దూరమవుతున్న మోదీ రాముడు పేరుతో మరోసారి



కాలం గడుస్తున్న కొలది ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత పరిణతి చెందాలి. కాని మన దేశంలో అది రాను రాను వెనక్కిపోతున్నట్లు కనిపిస్తోంది. భూస్వామ్య, రాచరిక, భూస్వామ్య వ్యవస్థల నుండి ప్రపంచ దేశాలు ప్రజాస్వామ్యంలోకి ప్రవేశించాయి. పరిస్థితులు చూస్తుంటే ప్రజాస్వామ్యంలోనే కొనసాగుతూ రాచరిక వ్యవస్థలోని అవలక్షణాలను పరాకాష్ఠకు చేరుకున్నాయి. ఇటీవల బిజెపి విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోకు 'మోదీ కీ గ్యారంటీ' అని పేరు పెట్టడం ఆ కోవలోకే వస్తోంది.

మతం సెంటిమెంట్‌తో రామరాజ్య స్థాపనే లక్ష్యంగా పాలన సాగిస్తానని చెప్పడం దురంహకారం, ప్రజల చెవిలో పువ్వుపెట్టడం. బిజెపి అవినీతి, బంధుప్రీతి లేని పార్టీయా? ఉత్తరాది రాష్ట్రాలలోని అనేక మంది ఎం.ఎల్.ఎ., ఎం.పి.లు హత్యలు, మానభంగాల కేసులలో కోర్టుల చుట్టు తిరగడం లేదా? భారతదేశం అర్ధాకలితో ఉంటే మోదీ దేశాన్ని అభివృద్ధివైపు నడిపిస్తానని చెప్పడం తన వీపు తనకు కనబడదు కదా!

## 'అంతా మోదీమయం'

కాలం గడుస్తున్న కొలది ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత పరిణతి చెందాలి. కాని మన దేశంలో అది రాను రాను వెనక్కిపోతున్నట్లు కనిపిస్తోంది.భూస్వామ్య, రాచరిక, భూస్వామ్య వ్యవస్థల నుండి ప్రపంచ దేశాలు ప్రజాస్వామ్యంలోకి ప్రవేశించాయి. పరిస్థితులు చూస్తుంటే ప్రజాస్వామ్యంలోనే కొనసాగుతూ రాచరిక వ్యవస్థలోని అవలక్షణాలను పరాకాష్ఠకు చేరుకున్నాయి. ఇటీవల బిజెపి విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోకు 'మోదీ కీ గ్యారంటీ' అని పేరు పెట్టడం ఆ కోవలోకే వస్తోంది. పార్టీలు హామీ ఇస్తూ, వాటి పేరుతోనే మ్యానిఫెస్టోలు రావడం సహజం. కాని ఈ సారి ఏకంగా వ్యక్తి హామీతో మ్యానిఫెస్టో వచ్చింది. గతంలో ఇండియానే ఇందిరా.. ఇందిరానే ఇండియా అని నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు డి.కె. బారువా అన్నారే తప్ప, స్వయంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అలా అనలేదు. కాని ప్రస్తుత ఎన్నిక ల్లో బిజెపి పక్కకు జరిగిపోయి, మోదీమయంగా మారిపోయిది. అడ్వర్టయిజ్‌మెంట్‌లలో వాడడమే కాకుండా, స్వయంగా ప్రధాని మోదీ తన ప్రసంగాలలో పదే పదే 'మోదీ కీ గ్యారంటీ' అంటూ మాట్లాడడం ఒకింత విస్మయానికి గురి చేస్తున్నది.

## మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో లాభం ఎవరికి?

మోదీ మరోసారి అధికారంలోకి వస్తే భారత దేశం సమూలంగా మారిపోతుందని, ఐదవ ఆర్థిక వ్యవస్థ నుండి మన దేశం ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా సుసంపన్నమవుతుందని బిజెపి చెబుతోంది. కాని దీంతో లబ్ధి పొందేదెవరు? భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారినా పేదరికం మాసిపోలేదని ఇటీవల ఆర్‌బిఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు చెప్పిన మాట వాస్తవానికి అద్దం పడుతోంది. మూడవ ఆర్థిక వ్యవస్థగా మారడం పట్ల అభ్యంతరం లేదు కాని దాని ప్రయోజనం దేశంలో కిందిన ఉండే పౌరులకు దక్కాలి. ఒకవైపు శతకోటీశ్వరుల జాబితాలోని తొలి పది స్థానాలలో మన దేశానికి చెందిన ఇద్దరు పోటీ పోటీగా సాగుతుంటే, అదే సమయంలో ఆకలి సూచీలో మనం 111 వ స్థానంలో ఉన్నాం. ఇంకా 80కోట్ల మందికి వచ్చే ఐదేళ్ళు ఉచిత రేషన్ బియ్యం ఇస్తుండడం అంటే అర్థమేమిటి? అంటే ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణతో జాతీయ సంపద, ఆదాయాలు కొంత మంది చేతుల్లోకే కేంద్రీకృతమవుతున్నాయి.

మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాడు రూ.55లక్షల కోట్లు అప్పు ఉంటే, ఇప్పుడది సుమారు రూ.160లక్షల కోట్లకు చేరింది. 60 ఏళ్ళలో రూ.55 లక్షల కోట్ల అప్పులు ఉంటే, గత పదేళ్ళలోనే రూ.110 లక్షల కోట్ల కొత్త అప్పులు చేసారు. 2022 నాటికి దేశంలో అందరికీ ఇళ్ళు, వ్యవసాయ ఆదాయం రెట్టింపు అని బిజెపి గత మ్యానిఫెస్టోలో పెట్టారు. అలాగే ఏటా 2 కోట్ల ఉద్యోగాలకు హామీ ఇచ్చారు. వీటిని స్వయంగా మోదీ ప్రచారం చేసినా, పదేళ్ళలో ఆచరణలో సాధ్యం కాకపోగా, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదు. ఇలాంటి అనేక అబద్ధాలకు నిలయం మోదీ. అందుకని దేశ భవిష్యతను ఎలా నిర్మించుకోవాలి? ఈ 2024 పార్లమెంట్ ఎన్నికలు నియంతృత్వం – ప్రజాస్వామ్యం మధ్య సాగుతున్న, దేశ భవిష్యత్ నిర్ధారించే ఎన్నికలని గుర్తించుకోవాలి. బిజెపి అధికారంలోకి వస్తే నియంతృత్వ ఫాసిజం, హిందుత్వ ఎజెండాకు పెద్దపీట వేయడం ఖాయం. ప్రజాస్వామిక శక్తులు ఆత్మావలోకనం చేసుకోవాలి. రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక వ్యవస్థ, ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగాలంటే ప్రజలు కండ్లు తెరవాలి.

ఇప్పటికి దేశంలో అనేక ప్రభుత్వాలు మారినా ప్రజాస్వామ్యం ఆటుపోటులతో కొనసాగుతున్న దంటే రాజ్యాంగ పటిష్టత. అయితే మోదీ రాజ్యాంగాన్ని మారుస్తానంటున్నాడంటే, ఎంతకైనా తెగిస్తాడని అర్థం చేసుకోవాలి. 370 ఆర్టికల్ రద్దుచేసి జమ్ముకాశ్మీర్‌ను రెండు ముక్కలు చేసినవారు దేనికైన తెగిస్తాడని గుర్తుంచుకోవాలి. ఇవి ఆఖరు ఎన్నికలు కారాదు.

భవిష్యత్ ప్రజాస్వామ్యవ్యవస్థకు బాటలు వేసేవిగా ఉండాలి. అందుకని ప్రతిపక్షాలకూటమి (ఇండియా)కు పెద్దపీట వేయడమే ప్రధాన కర్తవ్యంగా ప్రతిఒక్కపౌరుడు ఆలోచించుకొని ఓటు చేయాలి.

# కార్పొరేట్ల అభివృద్ధి–సంక్షేమం దిశగా బిజెపి మ్యానిఫెస్టో



ఎస్.బాల్‌రాజ్
8074246685

బిజెపి 10 సంవత్సరాల ముందు విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో విదేశాలలో మూలుగుతున్న నల్లడబ్బును తీసుకొచ్చి జన్‌ధన్ ఖాతాల్లో ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన మోదీ ఒక రూపాయి కూడా తెచ్చిన దాఖలాలు లేవు. గతంలో ఉన్న ప్రభుత్వాలు విదేశీ బ్యాంకులలో ఉన్న నల్ల డబ్బును తీసుకురాలేదని చెప్పి విమర్శలుచేసిన బిజెపి, గత ప్రభుత్వాల దారిలోనే బిజెపి 10 సంవత్సరాల పాలన విఫలమైంది.

దేశంలో చిన్న, సన్నకారు, మధ్యతరగతి, భూస్వామ్య కుటుంబాల వారు భూమిని నమ్ముకొని కష్టపడి పంటలు పండిస్తుంటే రైతులపై ప్రకృతి అనేక రకాల దాడులు చేస్తున్నది. దుక్కి



దున్నినప్పటి నుండి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు రైతులు కొనుగోలు చేసే స్థితిలో లేకున్నా అనేక రకాల అప్పులు చేసి పంటలు పండిస్తే, పండించిన పంట చేతికి వచ్చేంత వరకు నమ్మకంలేని రైతన్నకు గిట్టుబాటు ధర లభించక, చేసిన పెట్టుబడి అప్పులు తీరక మళ్ళీ వ్యవసాయం చేసేందుకు మళ్ళీ అప్పులు చేసి అప్పులు తీర్చలేని దుస్థితిలో ఆత్మహత్యలే శరణ్యమైనాయి. గత 10 సంవత్సరాలుగా రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్రు అంటే దానికి కారణం నేడు పరిపాలిస్తున్న బిజెపి పాలకులే ప్రధాన కారణం.

రైతులు గ్రామాల నుండి తమ పంటను వ్యవసాయ మార్కెట్ యార్డులకు తరలించి గిట్టుబాటు ధరకు అమ్ముకుందామని గంపెడాశతో వస్తే, మార్కెట్ దళారీ వ్యాపారులు దోచుకోవటం, నానా రకాల పేరుతో తరుగు తీసి ధరను తగ్గించి మరింత నష్టానికి గురిచేస్తున్నారు. గిట్టుబాటు ధర వచ్చినప్పుడే అమ్ముకుందామని నిల్వచేసే స్టేట్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్, సెంట్రల్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న గిడ్డంగులలో నిల్వ చేసి అమ్ముకుందామన్న రైతన్నకు అప్పుల భారం మరింత పెరుగుతూ, అమ్మగా వచ్చిన డబ్బులు వడ్డీలకే సరిపోక అవస్థలు పడుతున్న రైతను ఏనాడు ప్రభుత్వం ఆదుకోలేదు.

ఈ దేశంలో కర్షకులుగా, కార్మికులుగా, వ్యవసాయ కూలీలుగా, వలస కార్మికులుగా, హమాలీలుగా, భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారు 47 కోట్ల మంది ఉంటే, మరోప్రక్క లక్షలాది మంది అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గురుకుల మోడల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా, మున్సిపల్ ఆసుపత్రులలో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు లక్షల్లో ఉన్నారు. కార్మికులు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకొని తమ కనీస హక్కులను సాధించుకుంటుంటే, 10 సంవత్సరాల క్రితం అధికారానికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం దేశంలో పెట్టుబడిదారి కార్పొరేట్ శక్తులకు ఊతం ఇచ్చేందుకు, వారి ఆస్తుల్ని విపరీతంగా పెంచేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయటం, కొన్నింటిని 30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాలకు లీజుకు ఇవ్వటం, మరికొన్నింటిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయటంతో కార్మికులు తమ హక్కుల కోసం ఎన్ని పోరాటాలు చేసినా, యాజమాన్యాల మొండివైఖరి, ప్రభుత్వం యాజమాన్యాలకు అండగా ఉండటంతో కార్మికుల హక్కులు కాలరాయబడ్డాయి. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్‌లు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తుల లాభాలను, ఆస్తులను పెంచే విధంగా 47 కోట్ల కార్మికులకు కష్టాలు కన్నీళ్ళు వచ్చే విధంగా ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నిలబడడం గత 10 సం.గా చూస్తు న్నాం.

ఉపాధి హామీ కార్మికుల చట్టం ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ, మహిళా నిరుద్యోగులుగా పనికల్పించాలని 1996లో వచ్చిన ఉపాధి హామీ చట్టం ప్రకారం సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయల కనీస కూలీ చెల్లించాలని పోరాడుతుంటే గత ఎన్డీయే ప్రభుత్వం పట్టించుకున్న పరిస్థితి లేదు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ 10 సంవత్సరాలు గడిపింది. మరోసారి ఈ ఎన్నికలలో దగా చేసేందుకు ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేస్తూ నిర్దిష్టంగా పేదలు, మధ్యతరగతి ప్రజల, రైతు కూలీల, కార్మికుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం అన్నది ధనవంతుల అభివృద్ధి సంక్షేమమే తప్ప ప్రజల మన్ననలను పొందే మ్యానిఫెస్టో కాదనే విషయం స్పష్టమైంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1955 లో గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా దేశవ్యాపితంగా ప్రజా పంపిణీ పథకం ప్రవేశపెట్టి 21 నిత్యావసర వస్తువులను గత ప్రభుత్వాలు ప్రజలకు సరసమైన ధరలకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తే, బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో దేశంలో 80 కోట్ల మందికిపైగా పేదలకు ఉచిత రేషన్‌ను మరో 5 సంవత్సరాలు కొనసాగిస్తామని ప్రకటించారు. గరీబ్ కళ్యాణ్ యోజన క్రింద ఒక రూపాయికి కిలో బియ్యం చొప్పున రేషన్ వినియోగదారులు కొని కనీసం ఒకపూటైనా అన్నం తింటున్న ఈ పరిస్థితిలో బిజెపి 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తామని ప్రకటించటం భారతదేశం 75 ఏండ్ల స్వతంత్ర్యం తర్వాత కూడా కడు పేదరికంతో దారిద్ర్యంతో కొట్టుమిట్టాడుతున్నదని, బిజెపి పాలనలో పేరదరికం తగ్గలేదని ఎన్నికల మ్యానిఫెస్టో ద్వారా చెప్పటమే ఆశ్చర్యంగా ఉన్నది.

రాబోవు కాలంలో మరింత ప్రైవేటీకరణ చేబట్టి, ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రైవేటు వారికి అమ్మివేయటం, మానిటైజేషన్ చేయటం ద్వారా పెట్టుబడులు సేకరించి తద్వారా పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత నిర్మూలిస్తామని చెప్పటంతోనే బిజెపి తన చేతకాని తనాన్ని ఎన్నికలకు ముందే ఒప్పుకోవటం విడ్డూరంగా ఉన్నది.

మ్యానిఫెస్టో ప్రజల, కార్మికుల, యువకుల, విద్యార్థుల, మహిళల అభివృద్ధి మ్యానిఫెస్టో అని చెప్పి, ఇవన్నీ బిజెపి పార్టీ అమలు చేస్తుందని చెప్పకుండా కేవలం మోదీ గ్యారంటీ అని ఒక వ్యక్తిని ప్రచారం చేయటంతోనే బిజెపి తన వ్యక్తిపూజ విధానం బయటపెట్టుకుంది. 2014, 2029 లోక్ సభ ఎన్నికలలో నరేంద్ర మోదీ బిజెపి ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటైనా అమలు చేయలేదు. కార్మికుల కనీస కార్మిక హక్కులు కాపాడకుండా కనీస వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేసిన మోదీ మరొకప్రక్క యావత్తు భారత ప్రజలకు వ్యతిరేకంగా పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని మాటలు చెప్పి వాటిని మూడింతలు పెంచిన ఘనత మోదీకే దక్కుతుంది. బిజెపి విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో మరోసారి భారతదేశ ప్రజలను దగా చేసే ఎన్నికల మ్యానిఫెస్టోగా ఉన్నది. దీనిని ప్రజలు అవగాహన చేసుకొని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో 'ఇండియా' కూటమి గెలుపొందేలా నిర్ణయం తీసుకోవాలి.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి

# కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి తొలగింపు వెనుక...



సంగిరెడ్డి హనుమంత రెడ్డి

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రివాల్ ఢిల్లీ సారా చట్టం నిందితులలో లేరు. బిజెపికి ఎన్నికల పత్రాల పైకం చెల్లించిన శరశ్చంద్రా రెడ్డి అప్రూవర్‌గా మారి కేజ్రివాల్‌ను సారా కేసులో నిందితునిగా పేర్కొన్నారు. అప్రూవర్‌గా మారిన వారి సాక్ష్యాలను పరిగణించలేమని న్యాయస్థానాలు అనేక సందర్భాలలోప్రస్తావించాయి. కేజ్రివాల్ ప్రభుత్వం ఆ సారా చట్టాన్ని రద్దుచేసింది. అందులో జరిగిందని మోదీ సర్కారు ప్రచారం చేస్తున్న అవినీతి అసత్యఅతిశయం, అని రూపితం. ఎన్నికల ప్రచారం నుండి తప్పించడానికి, ప్రతిపక్ష ఇండియా కూటమిని ఇరుకున పెట్టడానికి ఏడాదిన్నర తర్వాత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం కేజ్రివాల్ ను అరెస్టు చేయించి, జైలులో పెట్టించింది. కేజ్రివాల్ జైలు నుంచే ముఖ్యమంత్రి విధులు నిర్వహిస్తున్నారు. ఇది చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పిచ్చింది. దీన్ని అడ్డుకోడానికి మోదీ సర్కార్ కేజ్రివాల్ వ్యక్తిగత కార్యదర్శి (పియస్) వైభవ్ కుమార్ ను11.04.2024న తక్షణమే విధుల నుంచి తొలగింపజేసింది. ఆయన నియామక ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించారని ఢిల్లీ నిఘా విభాగం ఇప్పుడు తేల్చింది. ఈ నిఘా విభాగం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) కు అనుసంధాన కార్యాలయం. ఏ అంశంలోనైనా నివారణనిఘా, అవినీతినిరోధక దర్యాప్తులు దీని విధులు. ప్రభుత్వ విధులకు అంతరాయం కలిగించారని వైభవ్ కుమార్ పై 2007 లో నోయిడా పోలీసులు కేసు నమోదుచేశారు. పియస్ నియామక సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని నిఘా విభాగ అభియోగం. అందుకే వైభవ్ కుమార్ తొలగింపు!?నిఘా విభాగం వైభవ్ కుమార్ నేరాన్ని ముందుగానే పసిగట్టాలి. అది తన ముందస్తు నివారణ విధులలో విఫలమయింది. నిజానికి ఈ వైఫల్యానికి నిఘా విభాగంపై చర్య తీసుకోవాలి. జైలులో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రివాల్ కు కార్యదర్శి అవసరంలేదని సంఘ్ విచిత్ర వాదన.అనుపస్థితిలోనే కార్యదర్శి అవసరం ఎక్కువ.



అరవింద కేజ్రివాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్

1965 కేంద్ర పౌర సేవల (తాత్కాలిక సేవల) నియమాలలోని 5 వ నియమం ప్రకారం వైభవ్ కుమార్ ను తొలగించామని సంబంధిత అధికారి తెలిపారు. ఈ నియమం ప్రకారం నిందిత తాత్కాలిక అధికారికి లిఖితపూర్వక సమాచారం (ఎందుకు తొలగించరాదో కారణం తెలుపమని నోటీసు) ఇవ్వాలి. వైభవ్ కుమార్ ను ఉన్నపళంగా ఏ నోటీసు ఇవ్వకుండా తీసేశారు. ప్రభుత్వ గృహాన్ని కూడా ఖాళీ చేయమని 13.04.2024న వైభవ్ కుమార్‌కు నోటీసు ఇచ్చారు. గతంలో రాహుల్ గాంధీ విషయంలోనూ ఇలాగే ప్రవర్తించారు. అనర్హత ఆపాదించబడిన తర్వాత నిందితుడికి ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అదీగాక ప్రభుత్వ పదవులు పోయిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వానికి అప్పజెప్పడానికి అధికారికంగా కొంత సమయం ఉంటుంది. మోదీ సర్కారుకు ఈ విషయాలేవీ పట్టవు. 25.01.2007 నాటి కేసును నోయిడా పోలీస్ స్టేషన్ మెజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించింది. 17 ఏళ్ళు దాటినా ఆ కేసుపై విచారణ, తీర్పు లేవు. ఈ పరిస్థితి కేసులో పసలేదన్న అనుమానానికి అవకాశం కల్పిస్తుంది.వైభవ్ కుమార్ తొలగింపు ఆదేశాలను ఆపడానికి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ 15.04.2024 న నిరాకరించింది. కేంద్ర ట్రిబ్యునల్ తీర్పు ఇంతకన్నా భిన్నంగా ఉంటుందని ఆశించలేము.

అరవింద కేజ్రివాల్ తన ముఖ్యమంత్రి పదవితో పాటు తన కార్యదర్శి పదవిముగిసే ప్రాతిపదికన అనుమతిపొంది వైభవ్ కుమార్ ను 27.02.2015 న కార్యదర్శిగానియమించుకున్నారు. 16.02.2020 న కేజ్రివాల్ తిరిగి ఢిల్లీ ముఖ్యమంత్రి అయినపుడు సాధారణ పరిపాలన శాఖ వైభవ్ కుమార్ ను వ్యక్తిగత కార్యదర్శిగా నియమించుకోడానికి అనుమతినిచ్చింది. ఈ రెండు సందర్భాలలో ఆటంకం కాని 2007 నాటి వైభవ్ కుమార్ పై కేసు ఇప్పుడు ఎలా ఆటంకం అయింది? ఢిల్లీ నిఘా విభాగం తన నిఘా/ దర్యాప్తు నివేదికను వైభవ్ కుమార్ ను నియమించిన సాధారణ పరపాలన శాఖకు సమర్పించాలి. దాని ఆధారంగా వైభవ్ కుమార్ నియామక అధికారి అయిన సాధారణ పరిపాలన శాఖ ఆయన కొనసాగింపు/తొలగింపు నిర్ణయం తీసుకుంటుంది. అంతేగాని సిబిఐ అనుసంధాన శాఖ అయిన ఢిల్లీ నిఘా విభాగం నేరుగా వైభవ్ కుమార్ ను ముఖ్యమంత్రి కార్యదర్శి పదవి నుండి తొలగించలే దు.

నృపేన్ మిశ్రా ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఐఎఎస్ అధికారి. సంఘ్ తాత్విక సంస్థ వివేకానంద ఫౌండేషన్ కార్యనిర్వాహక మండలి సభ్యుడు. ఈయన అనేక ప్రభుత్వ పదవులు నిర్వహించి పదవీ విరమణ తర్వాత మార్చి 2006 నుండి మార్చి 2009 వరకు టెలికాం రెగ్యులేటరి అథారిటి ఆఫ్ ఇండియా (ట్రాయ్) అధ్యక్షునిగా నియమించబడ్డారు.అనేక అవినీతి కుంభకోణాలకు పాల్పడ్డారు. టెలికాం రెగ్యులేటరి అథారిటి ఆఫ్ ఇండియా చట్టం 1997 ప్రకారం ఈ హోదాలో పని చేసిన వ్యక్తి ఎలాంటి కేంద్ర, రాష్ట్ర,కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాల పదవులు చేపట్టరాదు. 26.05.2014 న మోదీ ప్రధాని పదవి చేపట్టేనాటికి మిశ్రా భారత బహుళ జాతి సంస్థ 'ఉషా మార్టిన్ లిమిటెడ్' నిర్దేశకుల బృంద సభ్యునిగా పనిచేస్తున్నారు. అత్యవసర ఆదేశం (ఇది మోదీ వాడిన మొదటి ఆర్డినెన్స్) ద్వారా ట్రాయ్ చట్టాన్ని ధిక్కరించి మోదీ నృపేన్ మిశ్రా ను తన ప్రధాన కార్యదర్శిగా 26.05.2014 ననే నియమించుకున్నారు. క్యాబినెట్ మంత్రి హోదా ఇచ్చారు. ట్రాయ్ చట్టాన్ని సవరించారు. తర్వాత 26.05.2014ననే మిశ్రా ఉషా మార్టిన్ లిమిటెడ్ కు రాజీనామా చేశారు.11.06.2019 న నృపేన్ మిశ్రా ను మోదీ తిరిగి ప్రధాన కార్యదర్శిగా నియమించుకున్నారు. నృపేన్ మిశ్రా మోదీ ప్రధాన కార్యదర్శిగా తిరుగులేని అధికారాలు చెలాయించారు.

అయోధ్య రామ మందిర్ నిర్మాణ కమిటీ అధ్యక్ష పాత్ర పోషించిన మిశ్రా ను 2021 లో పద్మ భూషణ్ పురస్కారంతో సత్కరించారు. ఆయన కొడుకు సాకేత్ మిశ్రా కు ఏప్రిల్ 2023 లో ఉత్తర ప్రదేశ్ శాసన మండలి సభ్యత్వం ఇచ్చారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికలలో పోటీచేసే వ్యక్తి తన అభ్యర్థన పత్రంలో కాని, ధృవీకరణ పత్రంలో కాని అబద్ధాలు ప్రచురించినా, వాస్తవాలను దాచినా ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు. మోదీ 2014 లో ప్రధాని అభ్యర్థిగా పోటీ చేసేవరకు,అంతకు ముందు పత్రాలలో తనకు పెళ్ళి అయిన విషయాన్ని దాచారు. తప్పుడు విద్యార్హతలను పొందుపరిచారు. వీటికి ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోదు?

ప్రతి అంశంలోనూ మోదీ సర్కారుది అస్మదీయులకు అనుకూల గోత్రం, తస్మదీయులకు అనానుకూల సూత్రం. ఈ ఏడు మోదీ మరలా ప్రధాని అయితే ఓట్లు, సీట్లు రాని లేదా తక్కువ ఓట్లు వచ్చిన రాజకీయ పార్టీల ఆస్తులను జప్తు చేయగలరు. ప్రజా సంపదలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వీటిని మేము ప్రజాప్రయోజన కార్యాలకు సద్వినియోగం చేస్తామని చెప్పడానికి స్మృతి ఇరానీలు,నిర్మలా సీతారామన్ లు ఉండనే ఉన్నారు.

ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి,
గుంటూరు, 9490204545

## పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని గుండ్రాంపల్లి, చిన్నకాపర్తి గ్రామాలలోని పలు పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రవణ్ కుమార్ విద్యా సంవత్సరంలో ఆఖరి రోజైన మంగళవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాల ప్రస్తుత పరిస్థితిపై సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయశాఖాధికారి ఏ గిరిబాబు ఉన్నారు.

## పెరుగుతున్న నీటిమట్టం

**ప్రజాపక్షం/శాలిగౌరారం:** శాలిగౌరారం ప్రాజెక్టులోకి 8 అడుగులకు నీరు చేరింది. ఇటీవల ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుండడంతో, ఆయకట్టు రైతులు పలు దఫాలుగా రాజ కాల్వా వెంట వెళ్లి శ్రమదానం చేసి నీటిని మళ్లించిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు ఉండగా కొద్ది రోజులుగా ప్రాజెక్టులో నీటిమట్టం పూర్తిగా అడుగంటింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం మంగళవారం నాటికి 8 అడుగులు చేరుకుంది.

## విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల చివరి పనిదినం సందర్భంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరు వేసవి సెలవులను ఆట పాటలతో పాటు చదువుపై కూడా కొంత శ్రద్ధ వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనయ్య, కొర్ర లోక్యనాయక్, నల్ల నర్సింహా, జగదీష్, సూర్యనాయక్, చంద్రయ్య, ఎబినైజర్, సంపత్ కుమార్, సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి రేఖ అభినందనలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల పరిధిలోని మంత్ర్య తండాకు చెందిన రమావత్ పవన్ కళ్యాణ్ జ్యోతిల రిసెప్షన్ వేడుకలో మంగళవారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, కొల్‌ముంతల్ పహాడ్ ఎంపిటిసి రమావత్ రాణిరాజునాయక్, మాజీ సర్పంచ్ మాడ్గుల యాదగిరి, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు మంగ్యానాయక్, రమావత్ విజయ్‌కుమార్, భాస్కర్, యాదగిరి, రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను వినియోగిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని పలు దుకాణాలను మున్సిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీ నిర్వహించి సుమారు 30 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇస్లాంపురలోని కిరాణ షాపులను, ఇతర చిన్న దుకాణాలను తనిఖీ చేసి 120 మైక్రాన్ల కంటే తక్కువ సాంద్రత ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను వినియోగించవద్దని దుకాణాదారులకు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. మొదటి తప్పుగా నిషేధిత కొంత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నామని, రెండవసారి కనిపిస్తే జరిమానా, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణాదారులు తమ దుకాణాలకు వచ్చే ఖాతాదారులకు గోనె సంచులను గాని, బట్టసంచులు గాని తీసుకొస్తే విక్రయిస్తామని అవహన కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అదే విధంగా మామిడి పండ్లు నిల్వ చేసే మండిలను తనిఖీ చేశారు. కార్బైడ్‌తో పక్వానికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు శానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఎంజియు డిగ్రీ ఎగ్జామ్ ఫీజు గడువు 27 వరకు పొడిగింపు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని సిబిసిఎస్ విద్యార్థులు ఒకటి నుండి 6 సెమిస్టర్ల పరీక్షల ఫీజులు చెల్లింపు గడువు 27 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చునని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా యూజీ 2,4,6 సెమిస్టర్ల రెగ్యులర్ , బ్యాక్లాగ్ విద్యార్థులు, 1,3,5 బ్యాక్ లాగ్ విద్యార్థులు సైతం ఈ నెల 27 వరకు తమ ఫీజులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చునని, 100 రూపాయల అపరాధ రుసుముతో 29 ఏప్రిల్ వరకు చెల్లించవచ్చునని తెలిపారు.

## అతివేగంగా నడిపితే సీజ్ చేస్తాం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ట్రాక్టర్, ఆటోలకు సౌండ్ బాక్సులు పెట్టుకుని వాహనాలు అతివేగంగా నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ఐ రవీంద్రనాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని దాసారం ముకుందాపురం గ్రామాల మధ్య వచ్చే ట్రాక్టర్లు,ఆటోలు రికార్డు సౌండ్స్ పెట్టుకుని అతివేగంగా నడుపుతున్న డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వాటిని తొలగించారు.

## మట్టిని అక్రమంగా తరలిస్తే కేసులు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** జిల్లాలోని చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చస్తామని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు హెచ్చరించారు. జిల్లాలో చెరువులు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఫిర్యాదులు రాగా మంగళవారం తనిఖీలు చేట్టాలని సంబంధిత శాకల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో మట్టి తరలింపును అడ్డుకోవాలని సూచించారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరక్షి స్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## శానంపూడి సైదిరెడ్డిని గెలిపించండి

**ప్రజాపక్షం/వేములపల్లి:** బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి అవుతారని ఆయన చేసిన అభివృద్ధి ప్రజలకు దగ్గర అయ్యేలా చేసిందన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి గెలిపించుకున్నప్పుడు జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుందని వివరించారు.బిజెపి నాయకులు పెదమాం వెంకన్న, ఆలకుంట్ల మహేష్, ఈట మహేష్, పెదమాం బాబు, గౌతమ్ రమేష్‌లున్నారు.

# బిఆర్ఎస్ దుకాణం ఖాళీ..కాంగ్రెస్‌లోకి లీడర్ల క్యూ



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 5న బిఆర్ఎస్ పార్టీకి వారి పదవులకు రాజీనామాలు చేసిన త్రిపురారం మండలానికి చెందిన నాయకులంతా మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హిల్ కాలనీలోని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నివాసం మంగళవారం రా జకీయ నేతలతో కిటకిట లాడింది తమ పదవులకు రాజీనామాలు చేసిన సర్పంచులు, ఉప సర్పంచులు , వార్డ్ మెంబర్లు, మైనార్టీ సెల్, ఎస్సీ ఎస్టీ సెల్ ముఖ్య నాయకులు కార్యకర్తలు దాదాపు 400 మంది మంగళవారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచులు కలగాని శ్రావణ్, బాబు సాయిపేట సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్, సత్యనారాయణపురం సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి,కామారెడ్డి గూడెం సర్పంచ్, అలవలపాడు సర్పంచ్ చెవుల రామయ్య, రాజేంద్రనగర్ సర్పంచ్ గుండ్లపల్లి సునీత వెంకట్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఔరెండ్ల సైదులు,మాజీ సర్పంచులు బొబిడి అనంత రెడ్డి,జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రెమడాల హుసేన్, ఉప సర్పంచ్ లు వేగుళ్ల శ్రీనివాస్, గుడిపాటి వెంకన్న,చిన్న మట్టయ్య, కాపు వారి గూడెం ఉపసర్పంచ్ చేపూరి మట్టయ్య చారి , ధ ర్మ అరుణ్ కుమార్ రెడ్డి, గున్నూరు సూరారెడ్డి, గున్నూరు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ముడి ముళ్ళ బుచ్చిరెడ్డి, జెడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు రవికుమార్, పార్టీలో చేరారు.

## మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** రైతులు 20 రోజుల కింద మార్కెట్లో పోసిన ధాన్యాన్ని ఇంతవరకు కాంటాలు పెట్టకపోవడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలంలోని మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒడ్లు అమ్ముకునేందుకు రైతులు మార్కెట్లో పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో వడ్లు నానిపోవడం వల్ల రైతులు నాన్న కష్టాలు పడుతున్నారు. కొన్ని సెంటర్లలో తాడిపత్రిలు అందుబాటులో లేకపోవడం వల్ల వర్షాలు ఎప్పుడు వస్తాయో అని భయంతో వడ్లు ఆరబోయవలసి వస్తున్న పరిస్థితి ఉంది వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కృష్ణయ్య, యాదగిరి, అంజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నోట్లో మట్టికొట్టడమే రైతు రాజ్యమా!

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** మార్పు తెస్తాం.. అందరినీ ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సంధర్బంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు తీరా అధికారంలోకి వచ్చాక వచ్చే పంట నుంచి బోనస్ అనడమేంటని సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే గాలిమాటలే అన్నట్లుగా ఉందన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు కానీ ఉన్న ధాన్యమే కొంటలేరని, కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారన్నారు. కౌలు రైతులకు రూ.12 వేల సాయం చేస్తామని నోరు మెదపడం లేదన్నారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇప్పటికే అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి పోతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ, జడ్పిటిసి శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

## 12మంది నామినేషన్ల దాఖలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు మంగళవారం 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ముగ్గురు రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా పత్రాలను స్వీకరించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది నామినేషన్ పత్రాలు నింపే అంశంలో అభ్యర్థులకు సహాయపడ్డారు. జహేదా బేగం (ఇండిపెండెంట్), పెద్దపల్లి శ్రావణ్ (ఇండిపెండెంట్), కట్కూరి ఎనోస్( ఇండిపెండెంట్), పంచిక అశోక్ (సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి), అక్షయ్ కుమార్ మేకల (ఇండిపెండెంట్), కడాల అనిల్ రెడ్డి (నేషనల్ నవ క్రాంతిపార్టీ), గుడిసె మోహన్ (ఇండిపెండెంట్), సూరం చంద్రశేఖర్ (ఇండిపెండెంట్), పేరాల మానస రెడ్డి (ఇండిపెండెంట్), కోట శ్యాం కుమార్ (ఇండిపెండెంట్), పిడిశెట్టి రాజు (ఇండిపెండెంట్), పొత్తూరి రాజేందర్ (ఇండిపెండెంట్)లు నామినేషన్ దాఖలు చేశారు.

## భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కాంగ్రెస్ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్



**ప్రజాపక్షం/చండూరు:** పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన చండూరులో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి రాష్ట్ర రోడ్,భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,మునుగోడు ఎంఎల్ఏ ,భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశిస్సులతో నాలుగు లక్షల భారీ మెజార్టీతో గెలువడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరిలో కాంగ్రెస్‌కు ప్రతిపక్షమే లేదని అన్నారు. గత పది సంవవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తెలంగాణను సర్వనాశనం చేసిందని అన్నారు. ప్రజల సొమ్మును దోచుకున్న బిఆర్ఎస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఎన్నికల నాటికి బిఆర్ఎస్ వీఆర్ఎస్ తీసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బిజెపి వాపును చూసి బలుపు అనుకుంటుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఉద్యమాల పురిటి గడ్డ అని గుర్తుంచుకోవాలని అన్నారు. భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు గౌడ సామాజిక వర్గం కూడ అండగా లేరన్న సంగతి గుర్తు చేసుకోవాలని అన్నారు. మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బిజెపిని ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## నామినేషన్ దాఖలు చేసిన కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ:** నల్లగొండ పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల పర్వం 5వ రోజు కొనసాగింది. బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్ర కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, బొల్లం మల్లయ్య యాదవ్‌లతో కలిసి తమ నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందనకు అందజేశారు. అదే విధంగా ఎస్‌జెపి పార్టీ నుంచి సుంకర లింగయ్య, స్వతంత్ర అభ్యర్థి అఖిల్ సంపంగి, రేల పెద్ద నర్సింహ్మారావు, సుంకరి రమేష్, అబ్దుల్ మాలిక్, కిన్నెర యాదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

# ‘పూటకో మాట చెబుతూ మోసం’



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** అధికారం కోసం కాంగ్రెస్ పూటకో మాట చెప్తూ ప్రజలను మోసం చేసి మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గెలువాలనే ప్రయత్నాలు చేస్తున్నా ప్రజలు వారు చెప్పే అబద్ధపు అసత్య ప్రచారాలను గమనిస్తూ ఈ ఎన్నికల్లో గులాబీ జెండాను గెలిపించేందుకు ప్రజల్లో ఉత్సా హం కనిపిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గులాబీ శ్రేణులు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఎర్రటి ఎండలో కూడా హైదరాబాద్ రోడ్డులోని లక్ష్మి గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతులు చనిపోయారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు, 13 పథకాలు డిసెంబర్ 9వ తేదీన అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం గత ప్రభుత్వం బ్యాంకులలో రైతుబంధు డబ్బులు వేస్తుంటే అడ్డుకున్న కాంగ్రెస్ ఇప్పటివరకు కూడా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయకుండా రైతు బంధు డబ్బులు అడిగితే చెప్పుతో కొడతామని జిల్లా మంత్రి అనడం దురదృష్టకరమన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులుబడుగుల లింగయ్య యాదవ్, ఎంఎల్సి ఎంసి కోటిరెడ్డి, మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, బొల్లం మల్లయ్య యాదవ్, కటికం సత్తయ్య గౌడ్, రామచంద్రా నాయక్, గోపగోని వెంకటనారాయణ గౌడ్, రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, భువనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## ‘ఉపాధి’ పనుల్లో ఒకేరోజు లక్షమంది కూలీలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు 2024 25 ఆర్థిక సంవత్సరంలో మొదటి నెలలోనే మంగళవారం 23 తారీఖున లక్షమంది కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులకు, సిబ్బందికి, కూలీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ సిబ్బంది పని చేసి జిల్లాలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి , గ్రామీణ స్థాయి సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు. ఎంపిడివోలు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారులు, పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పనులు కల్పించుటకు గాను గ్రామాల్లోని చెరువులు, కాలువ పూడిక పనులు , మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు, భూగర్భజలాల పెరుగుదలకు సంబంధించిన పనులు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# ‘అధిక ధరలకు విక్రయిస్తే కేసులు ఖాయం’




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆర్టీసీ బస్‌స్టేషన్లలో అధిక ధరలకు శీతల పానియాలు, తాగునీటి బాటిళ్లను విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెడ్తామని ఆర్టీసీ హైద్రాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ డిపో తనిఖీ కోసం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. వందలాది మంది ప్రయాణీకుల నుంచి అధిక ధరలపై కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిళ్లు అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఎండి.సజ్జనార్ జూమ్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారని, వారి ఆదేశాల మేరకు బస్‌స్టేషన్ల ఆవరణలో వ్యాపారులు ప్రయాణీకులకు ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద గత నెల వరకు 47 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా నేడు 55లక్షలకు చేరారని అన్నారు. తొలుత ఆర్టీసీ బస్ డిపో, బస్ స్టేషన్ తనిఖీ అనంతరం డిపోలో మార్చి నెలలో అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లు, కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు 20 మందిని ఈడీ పురుషోత్తం శాలువాలతో ఘనంగా సన్మానించి క్యాష్ అవార్డు అందచేశారు. లక్షే లక్ష్యం కింద నల్లగొండ రీజియన్‌లో రూ.8లక్షలు సాధించాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఆర్టీసీని అగ్రస్థానంలో నిలపాలన్నారు. అనంతరం మొక్కలను నాటారు. సమావేశంలో నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవి, స్థానిక డీఎం పాల్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ భారతిభాయి, ఎంఎఫ్‌పీ యాదగిరి తదితరులు ఉన్నారు.

## భద్రాచలంలో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి

**ప్రజాపక్షం/భద్రాచలం :** వసంత పక్ష ప్రయుక్త శ్రీరామ నవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో పరిసమాప్తమయ్యాయి. ఈనెల 9వ తేది నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా తొలి రోజుఅకురారోపణ, 14వ తేది ధ్వజపట లేఖనం, 15న ధ్వజారోహణం, 16న ఎదుర్కోలు ఉత్సవం, 17న శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం, 18న పట్టాభిషేకం నిర్వహించారు.

### ఘనంగా సుదర్శన చక్ర స్నానం

బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం పావన గోదావరి నదీ తీరంలో సుదర్శన చక్రస్నానం జరిపించారు. స్వామికి విశేష అభిషేకం జరిగింది. పూర్ణాహుతి, శేష వాహన సేవ, ధ్వజారోహణం, దేవతోద్వాసనం, ద్వాదశ ప్రదిక్షణలు, ద్వాదశ ఆరాధనలు, శ్రీపుష్ప యాగకం జరిపించారు.

### నిత్యకల్యాణాలు ప్రారంభం

శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రద్దు చేసిన నిత్యకళ్యాణాలు, దర్బారు సేవలు నేటితో తిరిగి ప్రారంభం కానున్నాయి. నిత్యకళ్యాణాలను ఎప్పటి లాగానే బేడా మండపంలో నిర్వహించనున్నారు. దర్బారు సేవలు సైతం ప్రారంభం కానున్నాయి.

### రామయ్యను దర్శించుకున్న ఖమ్మం ఎంపి అభ్యర్థి నామా

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని ఖమ్మం బిఆర్ఎస్ మాజీ ఎంపి, ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వరరావు మంగళవారం దర్శించుకున్నారు. నేడు నామినేషన్ వేయనున్న సందర్భంగా ఆయన రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గర్భగుడిలోని గోత్రనామాలతో పూజలు చేసిన ఆలయ ప్రాంగణంలోని లక్ష్మి తాయారమ్మ, శ్రీ అభయాంజనేయ స్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయం తరుపున నామాకు శాలుకా కప్పి, మెమోంటోను బహుకరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించండి

సూర్యాపేట జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే




**ప్రజాపక్షం/సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో జిల్లాలోని సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ భద్రతపై పోలీస్ నోడల్ అధికారులు, ట్రైని ఐపిఎస్, సిఐ,ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందిగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి, ఓటర్లకు భద్రత కల్పించంలో ఎన్నికల విధుల్లో నియామితులైన అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ మార్గాల్లో స్థితిగతులపై నిశితమైన అవగాహన కలిగి ఉండాలని, స్థానికత కలిగిన సిబ్బందిని పోలింగ్ బూత్‌ల వద్ద, ట్రైసింగ్ ఫోర్స్‌లలో విధులకు కేటాయించవద్దని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సాధారణ విధులు, ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో నిఘా ఉంచాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ఎప్పుడు పర్యటిస్తూ ఎన్నికల నియమావళిపై, ఎన్నికల భద్రతపై కేసులు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏలాంటి సంఘటనలు రిగినా వెంటనే స్పందించి సిబ్బందిని సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన రక్షణ అంశాలను సవరించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించుకోవాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే హోంగార్డులు, పోలీస్, పారామిలిటరి కేంద్ర బలగాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్టంగా వాహనాల తనిఖీలు, మండల, పట్టణ పరిధిలోని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. హుజూర్‌నగర్ నోడల్ అధికారి, అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, సూర్యాపేట నోడల్ అధికారి, డిఎస్‌పి రవి, కోదాడ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ట్రైని ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ వీరరాఘవులు, సర్కింగ్ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్, రజితరెడ్డి, రాముల, రామకృష్ణ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌బూత్ పరిశీలన



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** రానున్న పార్లమెంటు ఎన్నికల సంధర్బంగా ఇల్లందకుంట మండలంలోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి మంగళవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ మండలంలోని మల్యాల సిరిసేడు ఇల్లందకుంట పోలింగ్ బూతులను పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం సిరిసేడు గ్రామంలోని సందర్శించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ ఇన్స్‌పెక్టర్ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు వరంగల్‌లో కాంగ్రెస్ జన జాతర సభ

## లక్షకుపైగా జన సమీకరణ

## హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హన్మకొండ సమీపంలోని మడికొండలో బుధవారం నిర్వహిస్తున్న జన జాతర సభకు భారీగా తరలిరావాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కోరారు. మంగళవారం సీఎం పాల్గొననున్న సభా స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన జాతర సభకు వరంగల్ పార్లమెంటు పరిధిలో 7 శాసనసభా నియోజకవర్గాల నుంచి లక్షకు పైగా జన సమీకరణ చేస్తున్నామన్నారు. సభకు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేష్ హాజరవుతున్నారు. సభకు పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బీజేపీ పాలనలో భారతదేశంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బీజేపీ పాలనలో భారతదేశంలోని దళితులు, ముస్లిం, క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పేద వారి మాన, ధన, ప్రాణాలపై ఏ మేరకు ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు



రేపి రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్న బీజేపీని ఓడించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే లక్ష్యంతో అధికార కాంగ్రెస్‌లోకి మారినట్లు తెలిపారు. అహంకారపూరిత మాటతోనే పాతాళానికి పోయిన వ్యక్తి ఎవరో ప్రజలకు తెలుసన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తల సమష్టి కృషి, ప్రజల ఆశీర్వాదంతో రెండులక్షల పైచిలుకు మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యను మించిన ఆస్తిలేదు

## టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధానకార్యదర్శి విరాహత్ అలీ

**ప్రజాపక్షం/గజ్వేల్ :** విద్యను మించిన ఆస్తి లేదని, విద్యతోనే చక్కటి భవిష్యత్తు ఉంటుందని టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ మండలం అనంతగిరిపల్లి ప్రభుత్వ పాఠశాల జరిగిన



వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతానికి భిన్నంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, సకల వసతులతో కూడిన చక్కటి విద్య అందుతుందన్నారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణ విద్యార్థులు ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కటి భవిష్యత్తు నిర్దేశించుకుని చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవడం సులభమన్నారు. గ్రామీణ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే బాధ్యతను మర్చిపోవద్దని సూచిస్తూ చక్కటి భావి భారత పౌరులను సమాజానికి అందించాలని ఉపాధ్యాయులను కోరారు.

# సివిల్స్ 321 ర్యాంక్ సాధించిన అఖిల్ యాదవ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/కొండపాక :** సివిల్స్‌లో 321 ర్యాంక్ సాధించిన తర్వాత మొదటి సారిగా స్వగ్రామం కొండపాక చేరుకున్న అఖిల్ యాదవ్‌ను సిద్ధిపేట మాజీ ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు, కొండపాక మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎర్రోల్ల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన వారు మాట్లాడుతూ జిల్లా, రాష్ట్రమే కాకుండా దేశం అంతా గర్విస్తూ దేశం మొత్తం కొండపాక మండలం వైపు చూసే విధంగా మండల ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలిపిన అఖిల్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అరిఫ్, కరుణాకర్, సంకటాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహించొద్దు

## వైద్య విధ్య పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్



**ప్రజాపక్షం/జఫర్గఢ్ :** ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కమిషనర్ వైద్య విధ్య పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్‌ను ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. బయోమెట్రిక్ ను అందుబాటులోకి తేవాలని స్పెషలిస్ట్ సేవలను మెరుగుపరచాలని డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ వర్క్స్ ప్లంబింగ్ శానిటేషన్ వర్క్స్ పట్ల డైట్ విషయంలో ఎక్కడ కూడా అలసత్వం వహించరాదని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించినారు. అంతేకాకుండా డాక్టర్లు సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణాకర్ రాజు, డిసీహెచ్ఎస్, ఆస్పత్రి సూపరింటెంట్ లు డాక్టర్ సంధ్య డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శంకర్, డాక్టర్ రజిని, డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ సంగీత, డాక్టర్ శోభ, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్య పటిష్టానికి చర్యలు

## జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గ్రామీణ విద్య పటిష్టానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ మండల పరిధిలోని చౌదర్ పల్లి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు వివిధ విభాగాలలో శిక్షణ ఇస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులే చక్కటి ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా వైద్యపరీక్షలు




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్లినిక్‌లో మహిళలకు అందించే వైద్య సేవలు, దీర్ఘకాలిక వ్యాధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భకోశ వ్యాధులు, థైరాయిడ్, షుగర్, బిపి తదితర వ్యాధులకు టి హబ్ ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలు పక్కాగా నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది వడదెబ్బపై ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. ఇజిఎస్ ఉపాధిహామీ కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు తప్పకుండా పంపిణీ చేయాలన్నారు. ఆ బాధ్యతలను ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలకు అప్పగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు ఆసుపత్రుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలకు ముఖ్యంగా ఎండలో పనిచేసే కూలీలకు వివరిస్తూ ఎక్కువ నీరు తాగేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వంగర ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ రహమాన్, డాక్టర్ దినేష్ కుమార్, ఎ. రమేష్, సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, సుజనా, విమల, గౌస్ పాషా, మౌనిక, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం కొంటాం

## జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందొద్దని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. మంగళవారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై హైదరాబాద్ నుండి రాష్ట్ర సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్, సివిల్ సప్లై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల డైరక్టర్లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సజావుగా, ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు అన్ని వసతులు కల్పించి 5397 మంది రైతుల వద్ద నుండి 30,055 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి రైస్‌మిల్స్‌కు తరలిస్తున్నామన్నారు. 1705 మంది రైతులకు రూ.18.44 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోళ్లలోరైతులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. జిల్లా మార్కెటింగ్, పౌరసరఫరాలు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని రోజారాణి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర, వ్యవసాయశాఖ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ పార్టీలకు ఓటేస్తే ఆగమే

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ప్రజాపక్షం/సంగెం:** కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ఒకటేనని, ఆ పార్టీలకు ఓటువేస్తే ఆగమేనని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం సంగెం మండలంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజా పాలనను విస్మరించిన కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయకుండా ప్రజలను నట్టేట ముంచిందన్నారు. దేవుళ్ల మీద ప్రమాణాలు చేస్తూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి అమలుచేయని కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సంగెం సొసైటీ ఛైర్మన్ వేల్పుల కుమారస్వామి, సాగర్‌రెడ్డి, దొనికెల శ్రీనివాస్, జనగాం శ్రీనివాస్, కిషన్‌నాయక్, శత్రునాయక్, దిలీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలతో విజయం

## మంత్రి దామోదర్ రాజనర్సింహ్

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** మంత్రి దామోదర్ రాజనర్సింహ్ అందోల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌కు భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు వివరించి, ఎంపి ఎన్నికల్లో విజయం సాధించేందుకు ముఖ్య నాయకులందరూ సమన్వయంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాలని మంత్రి కోరారు. సమావేశంలో అందోల్ జోగిపేట మున్సిపల్ ఛైర్మన్ గూడెం మల్లయ్య వైస్ ఛైర్మన్ డివిడ్ కౌన్సిలర్లు చిట్టిబాబు నాగరాజు, డాకూరు శంకర్; దుర్గేష్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





సురేందర్ గౌడ్ రంగ సురేష్ పట్లోళ్ల ప్రవీణ్ చందర్, హరికృష్ణ, గౌడ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ఉమ్రా యాత్ర విజయవంతం కావాలి

మంత్రి దామోదర్ రాజనర్సింహ అభిమాని అందోల్ నియోజక వర్గ ంలోని మనిపల్లి మండలం పెద్ద చెల్మెడ గ్రామానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాబీ ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో దామోదర్ రాజనర్సింహ మన విజయం సాధిస్తే తమ మక్కా యాత్ర చేస్తానని మొక్కుకున్నారు. మొక్కును తీర్చుకునేందుకు మక్కా తీర్థయాత్రకు వెళ్తున్న సమాచారం తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ వారి ఇంటికి స్వయంగా వెళ్లి అభినందించారు. ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సురేష్ కుమార్, షెట్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు

## కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/రేగొండ:** కొడవటంచ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి అంచనా నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జిల్లా కలెక్టర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు గురించి దేవస్థానం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మౌలిక సౌకర్యా లు కల్పించేందుకు సుమారు 12 కోట్ల రూపాయలతో తయారు చేసిన ప్రతి పాదనలతో చేపట్టనున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నిధులతో



కొడవటంచ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తయారుచేసిన అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించి నిధుల కొరకు దేవాదాయశాఖకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రానున్న జనవరి వరకు పనులు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈ ఓ మహేష్, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు నియంత్రణకు చర్యలు

## అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ మత్తుపదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్‌తో కలిసి సంబంధితశాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్టమైన నిఘాను ఉంచాలని, విద్యాసంస్థలలో మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్టమైన నిఘాను ఉంచాలని, విద్యా సంస్థలలో మత్తు పదార్థాల నియంత్రణపై కమిటీలను ఏర్పాటు చేసి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో గంజాయి ఇతర మత్తు



పదార్థాలను నియంత్రించడంలో చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు చేయడం లేదని, జిల్లా సరిహద్దుల నుండి రవాణాను అరికట్టుటకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి స్మగ్లింగ్, గంజాయి వ్యసన యువత స్థితిగతులను పసిగట్టినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 8712661111కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, డిఈఓ వాసంతి, అసిస్టెంట్ కమీషనర్ ఎక్సైజ్ నాగేందర్‌రావు, ఏసిపిలు నందిరాము, కిరణ్ కుమార్, ఫారెస్టు అధికారి సదానందం, అగ్రికల్చర్ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్షం వద్దు

## అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేవరుప్పుల, పాలకుర్తి మండలంలోని గ్రామాలలో అకాలవర్షంతో ధాన్యం తడిచిపోవడంతో ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతులు కోరడంతో దేవరుప్పుల మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, పాలకుర్తి మండలంలోని విస్నూర్ కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లతో ఎటువంటి నిర్లక్ష్యం చేయొద్దని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో, డీఏవో, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా మిల్లులకు ధాన్యం తరలింపు

## పౌరసరఫరాలశాఖ జిల్లా అధికారి రాంపతి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** మల్లంపల్లిలోని అచ్యుత ఇండస్ట్రీ, లింగాపూర్‌లోని ఆదిత్య రైస్ ఇండస్ట్రీలను మంగళవారం జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి బి.రాంపతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 సీజన్‌లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేసి మిల్లులకు పంపిస్తున్నందున మిల్లర్లు జాప్యం చేయకుండా ఇబ్బందులు చేయకుండా దిగుమతి చేసుకోవాలన్నారు. గత వానాకాలం 2023–24 సీజన్‌కు సంబంధించిన బియ్యం బకాయిలను భారత ఆహార సంస్థకు పూర్తిగా మే 2024లోగా పూర్తి చేయాలని, అలసత్వం ప్రదర్శించే మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని నియంత్రించాలి

వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర సరిహద్దు ధాన్యం తనిఖీ కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి రాంపతి



మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరిధాన్యాన్ని నియంత్రించుటకు పలు సూచనలు జారీ చేస్తూ, అట్టి వాహనాలకు సంబంధించిన పత్రాలను పూర్తిగా పరిశీలించి అట్టి విషయాలను రిజిస్టర్‌లో నమోదు చేసి సందేహం ఉన్న వాహనాలపై చర్యలు తీసుకోవడం కొరకై సంబంధిత అదికారుల దృష్టిలో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజా పంపిణీ బియ్యం తరలించే వాహనాలను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకొనుటకై తెలపాలని ఆదేశించా రు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు రాంచందర్ పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

## బిఆర్ఎస్, బిజెపి నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** బిఆర్ఎస్, బిజెపిల నుంచి వెయ్యి మంది నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నాయకుడు కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యేగా కొత్త పాత తేడా లేకుండా ప్రతికార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ను అధిక మెజార్టీతో గెలిపించి తద్వారా నియోజకవర్గానికి ఇంకా ఎక్కువ నిధులు తీసుకొచ్చుకునేవిధంగా మీఅందరి సహాయసహకారాలు కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి రేగొండ మండలం లోని బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, రేగొండ జెడ్పిటిసి సాయిని విజయ ముత్యం, మండల అధ్యక్షుడు మటికె సంతోష్, ఎంపీటీసీ ఐలు శ్రీధర్, కోటంచ ఎంపీటీసీ ఎర్రబెల్లి రవీందర్, ఎంపీటీసీ సందెల స్వప్న రాంబాబు, మాజీ సర్పంచులు జగ్గయ్యపేట మాజీ సర్పంచ్ పాతపెల్లి సంతోష్,





మాజీ సర్పంచ్ కామిడి పద్మ, లింగంపెల్లి శ్వేత రాజు, బండి కిరణ్, కోటంచ మాజీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు,పబ్బ శ్రీనివాస్, నారాయణ రెడ్డి, గుండు సదానందం, తోట అశోక్ అధ్యక్షులు చెన్నాపూర్, చిట్టిరెడ్డి సతీష్ రెడ్డి, బైకాని సధానందం,శ్రీధర్ల రవి, మొగుళ్లపల్లి మండలం నుండి సంపెల్లి నర్సింగరావు చేరారు. కార్యక్రమంలో నేషనల్ ఓబీసీ అధ్యక్షులు కత్తి వెంకటస్వామి, వరంగల్ జిల్లా డిసిసి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, నాయకులు అప్పం కిషన్, రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, మోడం ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, రేగొండ ఎంపీటీసీలు మైస సుమలత బిక్షపతి, జిల్లా నాయకులు గుంటోజు కిష్టయ్య, ప్రభాకర్, కోటంచ ఆలయ కమిటీ చైర్మన్ బిక్షపతి, చిగురు మామిడి కుమారస్వామి, పొనగంటి వీరబ్రహ్మం, ఉమ్మడి మండల యూత్ అధ్యక్షులు కనకం రమేష్, రేగొండ మాజీ ఎంపీటీసీ సభ్యులు పట్టెం శంకర్, గంజి రజినీకాంత్ పాల్గొన్నారు.

**గణపురం :** గణపురం మండలం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నారగని దేవేందర్‌గౌడ్ 50మంది కార్యకర్తలతో పాటు మాజీ ఉపసర్పంచ్ పొదర్ల అశోక్ యాదవ్‌తతో కలిసి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంఎల్ఏ సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరగాచ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రేపు హన్మకొండలో ప్రజాస్వామ్య పరిరక్షణ సదస్సు

## రాజ్యాంగ పరిరక్షణ జెఏసి కన్వీనర్ వెంగళ్‌రెడ్డి

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఈనెల 25న హన్మకొండలోని హరిత హోటల్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు రాజ్యాంగ పరిరక్షణ జేఏసి కన్వీనర్ డాక్టర్ ఎం.వెంగళ్ రెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను వ్యతిరేఖించి సెక్యులర్ రాజ్య రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. దేశంలో జరుగుతున్న విధ్వంసకర అభివృద్ధి గురించి, కార్పోరేటీకరణ వల్ల కలిగే నష్టాలు, అశాస్త్రీయ విద్యా విధానం,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తదితర ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపిని నిలువరించాలని కోరారు. సమావేశంలో ఆల్ ఇండియ ఒబిసి జేఏసి నాయకులు సాయిని నరేందర్, ప్రజాఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు బి. రమాదేవి,న్యూడెమొక్రసీ నాయకులు నున్నా అప్పారావు, లాల్ నీల్ మైత్రి వేదిక నాయకులు డాక్టర్ ఎం.శంకర్‌నారాణ, భారత్ బచావో నాయకులు ఎండి రాజ్ మహ్మద్, దొమ్మాటి ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చింతకింది కుమారస్వామి, పూలే ఆశయ సాధన సమితి నాయకులు రసంగానీ మల్లీశ్వర్, ఒబిసి నాయకులు చాపర్తి కుమార్‌గాడ్గే పాల్గొన్నారు.



## పది నాణేలతో నామినేషన్

### ఇండిపెండెంట్ అభ్యర్థిగా మానసరెడ్డి నామినేషన్ దాఖలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** లోక్‌సభ ఎంపి అభ్యర్థిగా ఓ ఇండిపెండెంట్ అభ్యర్థిని వినూత్నంగా పది నాణెలతో కూడిన గంపను నెత్తిన పెట్టుకుని కరీంనగర్ రిటర్నింగ్ ఆఫీసుకు వచ్చింది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పేరాల మానస రెడ్డి (25)మంగళవారం కరీంనగర్ ఎంపి స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. అయితే తన నామినేషన్‌కు చెల్లించాల్సిన డిపాజిట్ సొమ్ము రూ.25 వేలు కాగా మొత్తంగా పది రూపాయల నాణెలతో చిల్లరను గంపలో తీసుకువచ్చింది. దీంతో అక్కడున్నవారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ఆ డిపాజిట్ సొమ్మును లెక్కపెట్టేందుకు సిబ్బంది నానా తంటాలు పడ్డారు. కాగా ఉన్నత విద్యను అభ్యసించిన తనకు ఒక అవకాశమివ్వాలని ప్రజలను కోరుతోంది.

## పెద్దపల్లి ఎంపిగా స్వతంత్ర అభ్యర్థి చంద్రయ్య నామినేషన్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బొట్ల చంద్రయ్య నామినేషన్ దాఖలు చేశారు. పెద్దల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన బొట్ల చంద్రయ్య పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు స్థానానికి మంగళవారం ఎంపీగా పోటీ చేసేందుకు గాను నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు తన అనుచరులతో కలిసి సమర్పించారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎంపి ఎన్నికల ప్రచారం జోరందుకున్న వేళ, నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని, పలువురు బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఖానాపూర్ పట్టణ ముదిరాజ్ సంఘం సభ్యులు, మాజీ సర్పంచ్ బక్క శెట్టి లక్ష్మ ణ్, బిఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కిషోర్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఇస్తరీ రాములు, పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, వైస్ చైర్మన్ కావాలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, తోట సత్యం, నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేష్, షబ్బీర్ భాష, తదితరులు ఉన్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



**ప్రజాపక్షం/రామగిరి :** వేసే కాలం దృష్ట గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. మంగళవారం రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో పలు వార్డుల్లో సందర్శించి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీని ఆకస్మిక సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వేసవి వడగాలుల దృష్ట్యా ప్రతి గ్రామంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆమె వెంట మంథని డివిల్పిఒ శంకర్, ఎంపిఒ సమ్మిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

## 55 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో వేరు వేరు చోట్ల అక్రమంగా దాచి ఉంచిన, పిడిఎస్ బియ్యం సుమారు 55 క్వింటాళ్లు పట్టుకున్నట్లు ఖానాపూర్ ఎస్ఐ లింబాద్రి తెలిపారు. పట్టణంలోని పద్మావతి నగర్ ప్రాంతాల్లో బియ్యం నిలువ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బందితో కలిసి దాడి చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా బియ్యం నిల్వ చేసిన వ్యక్తులు కడమంచి లక్ష్మ ణ్, పాతం పోశెట్టి, గడ్డం ప్రభాకర్ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు : ఎస్‌పి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఉన్న హోం గర్డ్స్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా వెసుకోవడానికి రెయిన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో హోమ్ గార్డ్స్ సిబ్బందికి మునుపెన్నడు లేని విధంగా స్వెటర్స్, యూనిఫామ్ షూ, రాయితీతో కూడిన హెల్త్ కార్డ్స్‌తో పాటుగా ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహించే సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్, వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగిందని, రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో ఉన్న హోం గర్డ్స్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేయడం జరిగింది. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాల లో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అ ప్రమత్తంగా ఉండు విధులు నిర్వహించాలని, అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పని చేస్తున్న హోం గార్డ్స్ అన్ని రకాల వసతులు కల్పిస్తూ అండగా నిలుస్తున్న జిల్లా ఎస్‌పికి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి చంద్రయ్య, హోమ్ గార్డ్ ఆర్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎర్రజెండా పోరాటాలు



**ప్రజాపక్షం/మంచిర్యాల :** కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎర్ర జెండా పోరాటాలు ఉంటాయని ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ అన్నారు. మంగళవారం ఆర్‌కెపి సిఎస్‌పిలో మేడే వాల్ పోస్టర్లను ఏఐటియుసి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడడం కోసం ఎర్రజెండా ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని, కార్మికుల హక్కుల సాధన ఎఐటియుసితోనే సాధ్యం అని అన్నారు. బొగ్గుగనుల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్లను సింగరేణి సంస్థకి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయాల లింగయ్య, సిపిఐ జిల్లా నాయకులు మిట్టపల్లి పౌల్, ఫిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ, కమిటీ సభ్యులు నరేంద్ర, రాజమొగిలి, నాగరాజు, సీతా రామారావు, కృష్ణస్వామి, చంద్రు, కిషోర్, బొంద్యలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపి స్థానానికి 11 నామినేషన్లు దాఖలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** 02పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండవ సెట్), తాళ్లపల్లి నరేష్, రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండవ సెట్), సోల్లు రంజిత్, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండవ సెట్), అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య , సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఐదు రోజులు కలుపుకొని ముప్పై మూడు మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# షిఫ్టుల వారీగా విధులు నిర్వహణ

### అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అంతర్గాంమండలంలోని ఎల్లంపల్లి, పాలకుర్తి మండలంలోని వేంనూరు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద సిసి కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులు, సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్గం, పాలకుర్తి తహసిల్దార్లు, ఎంపిడీఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** పేద ప్రజల సం క్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన తాత స్వర్గీయ కాకా వెంకటస్వామి ఆశయాలను యువకుడిగా కొనసాగిస్తానని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ప్రజాపక్షం ప్రతినిధితో గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో వెంకటస్వామి కీలకపాత్ర పోషించారని అలాగే బడుగు, బలహీన వార్గల కోసం పోరాడరని గుర్తు చేస్తు.. కాకా వారసుడిగా ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. ఎంపిగా మీరు ఆశీర్వదించి గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. తానకు చిన్న వయస్సులోనే ఎంపిగా పోటీచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తునే, దీన్ని బాధ్యతగా తీసుకుంటానని వంశీకృష్ణ అన్నారు. తాను డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని చెబుతూ నిస్వార్థంగా సేవచేసి యువత, బలహీన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నానన్నారు. ఇక్కడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పరిశ్రమలు తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలబడేలా చేయడమే తాన ముందున్న లక్ష్యమని అన్నారు. బిజెపి బిఆర్‌ఎస్ ప్రభుత్వాలు గత పదేళ్లలో అన్ని వర్గాలను మోసం చేశాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. పెద్దపల్లి నుండి పోటీచేస్తున్న తానకు మీరు ఆశీర్వదించి మే 13న జరిగే పోలింగ్‌న చేతిగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడతానని ప్రజల్లో ఉండి పనిచేస్తానని వంశీకృష్ణ స్పష్టం చేశారు.

## కారుణ్య నియామకాలు చేపట్టింది బిఆర్‌ఎస్సే

### పెద్దపల్లి బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం/మందమర్రి/ రామకృష్ణాపూర్ :** సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను అమలు చేసింది బిఆర్‌ఎస్ ప్రభుత్వం అని, తనకు సింగరేణి కార్మికుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందని బిఆర్‌ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం చెన్నూరు నియోజకవర్గంలోని సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతమైన మందమర్రి డివిజన్ కెకె 5 గని, పాత బస్టాండు ఏరియాలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటు పరం చేస్తున్న కేంద్రంపై పోరాడే ఏకైక పార్టీ బిఆర్‌ఎస్ అని, కార్మికుల సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని, కార్మికులకు బిఆర్‌ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్, టిబిజికెఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ కారు గుర్తుపై ఓటేసి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గల పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు, పట్టణ బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నిర్దేశిత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రావద్దు

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అమ్మద్

**ప్రజాపక్షం/కుంటాల :** గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఇప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అమ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని కల్లూరు గ్రామంలో ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్, చలివేంద్రాలు, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకై చేపడుతున్న అమ్మ అదర్శ పాఠశాల పనులను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఏవో సోమలింగారెడ్డి, ఏపీవో గట్టుపల్లి నవీన్, పంచాయతీ కార్యదర్శి భోజన్న తదితరులు ఉన్నారు.



## పారదర్శక ఎన్నికల నిర్వహణకు సమష్టిగా కృషి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎన్నికలు పారదర్శకంగా పూర్తయ్యేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, జిల్లాల సిపిలు, ఎస్‌పిలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సరిహద్దు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సరిహద్దు జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా, ఎస్‌పి రోహిత్ రాజ్, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్‌పి మేరీ ప్రశాంతి, ఐటిడిఏ పివో సూర్యతేజ, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో పోలీసులు, అటవీశాఖ సజావుగా ఎక్సైజ్ , వాణిజ్య పన్నుల శాఖలతో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో 24X7 నిరంతర తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ప్రధానంగా అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రధాన రహదారులతో పాటు అక్రమ రవాణా చేసే అవకాశం ఉన్న వివిధ మార్గాలపై నిఘా పెట్టాలని నిర్ణయించారు. ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలతో 24 గంటలు పటిష్ట గస్తీ ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించి పార్లమెంటు ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# పునర్నియామకంలో సామాజిక వివక్ష !

### మండిపడుతున్న దళిత ఉపాధ్యాయ సంఘాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సమాజానికి విలువలతో కూడిన విద్యాబుద్ధలు నేర్పే ఉపాధ్యాయులకే సామాజిక వివక్ష ఎదురవుతోంది. కుల మతాలు లేని సభ్యసమాజాన్ని నిర్మించాలని విద్యార్థులకు బోధించే గురువులే కుల వివక్షకు గురవుతుండడం ఉపాధ్యాయవర్గాల్లో కలకలం రేపుతోంది. పదో తరగతి మూల్యాంకన కేంద్రంలో విధులు నిర్వహిస్తూనే సెల్‌ఫోన్ వినియోగించిన కారణంగా ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలులో వుండగా ఆ ముగ్గురు ఉపాధ్యాయుల పునర్నియామకం పట్ల జిల్లా విధ్యాధికారి వ్యవహరించిన తీరు ఉపాధ్యాయ వర్గాల్లో విస్మయం కలిగిస్తోంది. అందులో ఇద్దరిని పాత పాఠశాలలోనే పునర్నియామకం చేయగా ఒక ఉపాధ్యాయుని పట్ల సామాజిక వివక్ష చూపారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో పరీక్షల విధుల్లో, స్పాట్ విధుల్లో అలసత్వం పేరుతో ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి తనకు నచ్చిన తీరుగా వ్యవహరించడం విద్యాశాఖలో కలకలం రేపుతోంది. కనీస నియమ నిబంధనలు పాటించకుండా వ్యక్తిగత కక్షలతో ఓ దళిత ఉపాధ్యాయునికి పాత పాఠశాలలో కాకుండా దూర ప్రాంత పాఠశాలకు పునర్నియామకంలో భాగంగా బదిలీ చేయడం చర్చకు దారి తీసింది. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలులో ఉండగా జిల్లా విద్యాశాఖలో పునర్నియామకాలు జరగడం అంతుచిక్కని ప్రశ్నగా మారింది. పదో తరగతి మూల్యాంన కేంద్రంలో విధులు నిర్వహిస్తూనే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న జిల్లా కేంద్రంలోని సవరన్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుడు, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న రాగంపేట చంద్రశేఖర్‌ను, మానకొండూర్ మండలం పచ్చునూర్ జడ్పి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.దామోదర్‌రెడ్డిని డీఈవో జనార్దన్‌రావు సస్పెండ్ చేశారు. అదే విధంగా కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జడ్పి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పోతరవేని శ్రీనివాస్‌ను అదే కారణంతో సస్పెండ్ చేశారు. అయితే సస్పెండ్ అయిన పోరెడ్డి దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్‌లను అదే పాఠశాలకు పునర్నియామకం చేయగా నగునూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో పిఈటీగా సస్పెండ్ అయిన పోతరవేని శ్రీనివాస్‌ను వీణవంక జడ్పి హెచ్ఎస్ పాఠశాలకు పునర్నియామకంలో భాగంగా బదిలీ చేయడం విశేషం. అయితే ఈ వ్యవహారంలో డీఈవో కావాలనే చేశారంటూ దళిత ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పోతరవేని శ్రీనివాస్ దళిత ఉపాధ్యాయుడు కావడంతో సామాజిక వివక్ష చూపారంటున్నారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి జిల్లా నాయకులైన ఇరువురికి ఒకలా.. శ్రీనివాస్‌కు మరొకలా కక్షపూరితంగా వ్యవహరించడం సామాజిక వివక్షే అవుతుందని, అంతా కుట్రపూరితంగా జరిగిందంటున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవహారాన్ని ఉన్నతాధికారులు గుర్తించాలని, దళిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను యథాస్థానానికి బదిలీ చేయాలని దళిత ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంలో ఆందోళనలు చేపట్టి అట్రాసిటీ కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ విషయమై కరీంనగర్ డీఈవో జనార్దన్‌రావును ఫోన్‌లో వివరణ కోరేందుకు పలుమార్లు సంప్రదించగా ఆయన స్పందించలేదు.

#### కక్ష సాధింపు సరికాదు

#### ఎన్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్



విధుల్లో అలసత్వం పేరుతో సస్పెండ్ చేసిన దళిత వ్యాయామ ఉపాధ్యాయుడు పోతరవేని శ్రీనివాస్ పునర్నియామకంపై జిల్లా విద్యాశాఖ అధికారి వివక్ష చూపడం సరికాదు. పాత పాఠశాలలో కాకుండా దూర ప్రాంతానికి పునర్నియామకంలో భాగంగా బదిలీ చేయడం కక్ష సాధింపులో భాగమే. గతంలోనూ దళిత ఉపాధ్యాయుల పట్ల ఇదే విధంగా వివక్ష కొనసాగింది. ప్రస్తుత డీఈవో సైతం అదే విధంగా కొనసాగించడం సరికాదు. వెంటనే శ్రీనివాస్‌ను యథాస్థానికి బదిలీ చేయాలి. లేని పక్షంలో ఆందోళనలు చేపడతాం అన్నారు.

## గడువులోగా యూనిఫామ్ క్లాత్ అందించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిర్దేశిత గడువులోగా స్కూల్ యూనిఫాం క్లాత్ అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కుట్టించే స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేసే వస్త్ర పరిశ్రమలో కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దారం నుంచి మొదలుకొని బట్ట ఉత్పత్తి వరకూ వివిధ దశలు క్షుణ్ణంగా పరిశీలించారు. బట్ట తయారీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నాణ్యతను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. గడువులోగా క్లాత్‌ను కుట్టించేందుకు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు మొత్తం 1,15,816 యూనిఫాంలు కుట్టించనున్నారు. మహిళా సంఘాల బాధ్యులు 768 మందికి ఉపాధి లభించనుంది. ఇక్కడ టెక్స్టైల్ ఆర్డీడీ అశోక్ రావు, ఏడీ సాగర్, డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పిహెచ్‌సి సందర్శన :** తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్‌సీ కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానకు వస్తున్న ఒపి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కింద ఎంత మందికి పరీక్షలు చేశారు? వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని డాక్టర్‌ను అడిగారు. అనంతరం దవాఖానకు నిత్యం ఎంత మంది రోగులు వస్తున్నారు? వారికి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు. వడ దెబ్బ కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యాన్సర్, బిపి, షుగర్ పేషంట్స్ ఎవరైనా ఉన్నారా.. వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. గత నెలలో ఎన్ని డెలివరీలు అయ్యాయని తెలుసుకోగా, 23 అయ్యాయని, 14 ప్రభుత్వ ఆసుపత్రిలో, 9 ప్రైవేటు ఆసుపత్రిలో అయినట్లు వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ డిఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమాదేవి, డీడీఎం కార్తీక్, మెడికల్ ఆఫీసర్ రేఖ, ఎంఎల్ హెచ్ పీ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.





## రామచంద్రరావుకు సిపిఐ నాయకుల పరామర్శ

### ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** వృద్ధాప్య అనారోగ్యంతో ఉన్న సిపిఐ సీనియర్ సభ్యులు డి.ఎస్.రామచంద్రరావు (88)ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, వి.ఎస్.బోస్, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు పరామర్శించారు. సిపిఐ నాయకులు మంగళవారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని రామచంద్రరావు నివాసానికి వెళ్ళి ఆరోగ్యపరిస్థితిని తెలుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్‌భవనంలో 1965 నుండి 2020 వరకు రామచంద్రరావు సేవలాందించారు. ఆయన గత కొంతకాలంగా వృద్ధాప్య అనారోగ్యంతో ఉన్నారు.

## 26న రాష్ట్రానికి ఉపరాష్ట్రపతి రాక

### ఏర్పాట్లు చేయాలని సిఎస్ శాంతికుమారి అధికారులకు ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉప రాష్ట్రపతి జగదీప్‌ధన్కర్ ఈ నెల 26న రాష్ట్ర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో తగిన అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపైన అధికారులతో శాంతికుమారి మంగళవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేసి బ్లూ బుక్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి సూచించారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఈ పర్యటనలో సరిపడిన వైద్య సిబ్బందితో పాటు వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖను సూచించారు. ఉప రాష్ట్రపతి ప్రయాణించే దారిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను సిఎస్ ఆదేశించారు. అలాగే అగ్నిమాపక శాఖ తగిన అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిజిపి రవిగుప్తా, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, గవర్నర్ కార్యదర్శి బి.వెంకటేశం, ఫైర్ సర్వీసెస్ డిజి. నాగిరెడ్డి, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ ఎండి ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగయ్య గుండెపోటుతో మృతి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు,పిసిసి ఉపాధ్యక్షులు టి.నాగయ్య తన స్వగ్రామమైన బెల్లింపల్లిలో సోమవారం అర్ధ రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. నాగయ్య మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నాగయ్య లాంటి విద్యావంతులు, మేధావి,ఉద్యమ కారుడి అకాల మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. నాగయ్య మరణం పట్ల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎం.కోదండ రెడ్డి, నిరంజన్,గూడూరు శ్రీనివాస్ తదితరులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**గాంధీభవన్‌లో నివాళులు** : కాంగ్రెస్ నాగయ్య అకాల మరణం పట్ల గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కాంగ్రెస్ నాయకులు కోదండరెడ్డి, జగ్గారెడ్డి, అనంతుల శ్యామ్ మోహన్, కుమార్ రావ్, నూతి శ్రీకాంత్, ప్రీతమ్, సాయి, ,అల్లం భాస్కర్, దయాకర్, లింగం యాదవ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో నాగయ్య పని చేశారని, తెలంగాణ తొలి దశ ఉద్యమం, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేశారని వారు గుర్తు చేశారు.

## ఓటుహక్కు వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/నూతనకల్:** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎస్‌ఐ జూకురు సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల, తాళ్ళసింగారం గ్రామాల్లో ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భరోసా కల్పిస్తూ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి దన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐ వెంకట్ రెడ్డి, సిఐఎస్‌ఎఫ్ ఫోర్స్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకే కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు

### మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### వరంగల్‌లో బిజెపిని ఓడిస్తాం..కాంగ్రెస్‌ను గెలిపిస్తాం : తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి** : తెలంగాణ రాష్ట్రంలో ఒక్క స్థానం ఇవ్వకున్నా దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకే కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు తెలుపుతూ ఇండియా కూటమిలో భాగంగా వరంగల్‌లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ముందుకు వచ్చిందని, అందుకు సిపిఐ నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గడిచిన పదేళ్ల మోదీ హయాంలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, లౌకికత్వం, సామాజిక న్యాయం వంటి అంశాల్లో అనేక సవాళ్లు ఎదుర్కోన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దేశ ఆర్థిక సౌర్వభౌమత్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఓటుతో బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాల్లో అధికారానికి రావడానికి బిజెపి కుట్రలు చేసిందన్నారు. దళితులు,మైనారిటీలపై మూక దాడులు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయన్నారు. ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయించి జైళ్లోకి నెట్టేస్తుందన్నారు. మళ్లీ ఈసారి బిజెపికి అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం ప్రయివేటుపరం అయ్యాయని అన్ని రంగాలు బిజెపి పాలనలో రైల్వేలు, నౌకాశ్రయాలు, విమానయానాలు, బ్యాంకింగ్, టెలికాం రంగాలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. కావున రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఖచ్చితంగా బిజెపి, బిఆర్‌ఎస్‌లను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించి తీరుతామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారధి, జిల్లా కార్యదర్శులు మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, కర్రె బిక్షపతి, మేకల రవి,కొరిమి రాజ్ కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నాయకులు ఎస్‌కే బాష్ మియా, మద్దెల ఎల్లేష్, రమేష్, కొసిమి సుగుణ పాల్గొన్నారు.

## అల్లోపతి, ఆయుష్ కోర్సులలో ఒకేసారి అడ్మిషన్లు చేపట్టాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మెడికల్ కౌన్సిలింగ్‌లో ఎంబిబిఎస్, బిడిఎస్‌తో పాటు హోమియోపతి, ఆయుర్వేదిక్, యునాని, నేచురోపతి కోర్సులకు కూడా ఒకేసారి అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యా, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్.చోంగ్తుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ అల్లోపతి, ఆయుష్ కోర్సులకు ఒకేసారి అడ్మిషన్లు నిర్వహిస్తే ఆయుష్ లో చేరబోయే విద్యార్థులకు ఆరు నెలల సమయం కలిసి రావడంతో పాటు ఆర్థిక భారం కూడా తప్పుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం , కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి, 2024— 2025 సంవత్సర అడ్మిషన్ల ప్రక్రియను ఒకేసారి చేపట్టాలని కోరారు. ఆయుర్వేదిక్, హోమియోపతి, యునాని, నేచురోపతి కోర్సులకు కూడా నీట్ అర్హత పరీక్ష ఉన్నప్పటికీ ఎంబిబిఎస్ , బిడిఎస్ మొదటి విడతలో అడ్మిషన్లు నిర్వహిస్తూ, సుమారు 6 నెలల తర్వాత ఆయుష్ కోర్సులైన హోమియోపతి, ఆయుర్వేదిక్, యూనాని, నేచురోపతి అడ్మిషన్లను నిర్వహించడంతో విద్యార్థులు సుమారు ఆరు నెలల కాలన్ని నష్టపోతున్నారని,దీంతో విద్యార్థులపై ఆర్థిక భారం పడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఇటిక్యాల రామకృష్ణ, గ్యార నరేష్ , హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిఓ60 ప్రకారం ఆసుపత్రి కార్మికులకు వేతనాలు

### తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్

### బాలానగర్ సిహెచ్‌సి బ్రాంచ్ ఎఐటియుసి నూతన సమితి ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ ప్రతినిధి** : బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికులకు ప్రభుత్వ ఆదేశాలనుసారం జిఓ నెంబర్ 60 ప్రకారం 15600 వేతనం అందించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు.మంగళవారం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పారిశుద్ధ్య సెక్యూరిటి సమావేశం జరిగింది.అనంతరం 138వ మే డే ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.సురేష్ మాట్లాడుతూ బాలానగర్ సి హెచ్ సి శానిటరీ భద్రత సంరక్షణ పర్యవేక్షణ నిర్వహణ వెంకటయ్య ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ ఆదేశాలను జీవో నెంబర్ 60 ని విస్మరిస్తూ ఇష్టరాజ్యంగా భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.టెండర్ అగ్రిమెంట్ ప్రకారం 30 పడకల ఆసుపత్రికి 14 మందికార్మికులు విధుల్లో ఉండాలని కానీ కేవలం నలుగురు పారిశుద్ధ్య,ఇద్దరు సెక్యూరిటీ,ఒకరు పేషంట్ కేర్ ,ఒక సూపర్వైజర్ కార్మికులు మాత్రమే ఉన్నారని మిగతా ఏడు మంది కార్మికులు లేకుండానే ప్రభుత్వ వేతన డబ్బులను రెండు సంవత్సరాలుగా దోచుకుంటున్నారని,ఈ దోపిడి వైద్య ఆరోగ్యశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ఆరోపించారు.జీవో నెంబర్ 60 ప్రకారం 15600 రూపాయలతో 3023 పిఎఫ్,484 ఈఎస్ఐ కటింగు సహ 12093 రూపాయలలో నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయాలని ఆదేశాలున్న రెండు సంవత్సరాలుగా కేవలం 7000 నుండి 8000 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ మిగతా డబ్బులు అవనీతికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.పిఎఫ్ కేవలం 750 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ ,ఇప్పటికి ఈఎస్ఐ ఫామ్స్ కార్మికులకు అందించలేదని అన్నారు.వెంకటయ్య ఏజెన్సీ అక్రమాలపై ఇప్పటికి అనేకసార్లు వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదులు చేసిన చర్యలు లేవని వాపోయారు.ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బాలానగర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం బ్రాంచ్ అధ్యక్షురాలిగా సి.సుగణ, ప్రధాన కార్యదర్శిగా వి.గోపాల చారి,అధ్యక్షులుగా పి.రాఘవేందర్,ఉపాధ్యక్షులుగా ఎస్.అంజి, బి.అనిత,సాహాయ కార్యదర్శిగా సునీత ,కోశాధికారిగా బి.పద్మమ్మ,కమిటీ సభ్యులుగా ప్రమీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫామ్‌ల అందజేత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులకు ఎఐసిసి, టిపిసిసి నాయకులు గాంధీభవన్‌లో మంగళవారం బిఫామ్‌లను అందజేశారు. సికింద్రాబాద్, భువనగిరి, మెదక్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులు దానం నాగేందర్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్ తదితరులకు ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, సలహాదారు హర్కర వేణుగోపాల్, నాయకులు నిరంజన్, కుమార్‌రావ్ బిఫామ్‌లను అందజేశారు.

## 7 నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూములు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

### వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల కలెక్టర్లు తేజస్‌నందలాల్‌పవర్, ఉదయ్‌కుమార్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి** : పార్లమెంట్ నియోజకవర్గకౌంటింగ్, స్ట్రాంగ్‌రూముల వద్ద ఏర్పాట్లను వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల కలెక్టర్లు తేజస్‌నందలాల్‌పవర్, ఉదయ్‌కుమార్ నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు గల 7నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవర్, అదనపు కలెక్టర్లతోకలిసి నాగర్‌కర్నూల్ రిటర్నింగ్‌అధికారి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్లు మార్కెట్ యార్డు ఆవరణతో పాటు , కౌంటింగ్‌సెంటర్‌కు సంబంధించి బందోబస్తు, స్ట్రాంగ్‌రూమ్‌హాల్‌ను కలెక్టర్లు నిశితంగా పరిశీలించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ , ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈకేంద్రం అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉండేలా దీనిని పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాలకు కౌంటింగ్ సెంటర్ సంబంధించి కేంద్రంగ ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈసందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం, బారికేడింగ్, కౌంటింగ్‌కు వచ్చే సిబ్బందికి , ప్రజాప్రతినిధులకు , కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన వాహనాలు నిలుపుటకు పార్కింగ్ స్థలం, ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇవిఎంలు, వివి ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు , అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లేరూట్‌మ్యాప్, భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్రం

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

### జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్సవాలు నిర్వహించాలి





**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి** : మే 1న జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్సవాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. మంగళవారం హన్మకొండ బాల సముద్రంలోని జిల్లా కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా సమితి ఆద్వర్యంలో జరిగిన మేడే గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1886 మే 1న అమెరికాలోని చికాగోలో పని గంటలు తగ్గించాలని సమ్మె చేపట్టిన కార్మికులపై జరిపిన కాల్పులలో చనిపోయిన వారి రక్తంతో తడసిన ఎర్ర జెండాను నేటికి మేడే రోజున కర్మిక వర్గం వారి స్పూర్తిగా ఎగుర వేస్తూ మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు. నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంభిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా నడుచుకుంటున్నదన్నారు. ఈ కార్మిక వ్యతిరేఖ విధానాలకు నిరసగా పార్లమెంట్ ఎన్నికలలో బీజేపిని, కేంద్రంలో మోడీని గద్దె దించాలని కోరారు. మేడే సందర్భంగా జిల్లాలోని అన్ని మండల, గ్రామ కేంద్రాలలో జెండాలు ఎగురవేయాలని జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, మండ సదాలక్ష్మి, మద్దెల ఎల్లేష్, మాలోతు శంకర్, గుంటి రాజేందర్, శనిగరపు రాజ్‌కుమార్, ములుగూరి బిక్షపతి, అంబి సాంబయ్య,కోమటి రమేష్, మాదురి,సుగుణ ,బాబు పాల్గొన్నారు.

**కరపత్రాల ఆవిష్కరణ**

**ప్రజాపక్షం/దేవరకొండ** : 138వ మేడే విజయవంతం కొరకై మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడే ను విజయవంతం కై శ్రమజీవుల ఐక్యంగా ఊరు, వాడ, కంపెనీ, కార్ఖానా, ఐకేపి, రైస్ మిల్స్, గూడౌన్స్, సంఘటిత, అసంఘటిత, ప్రభుత్వ రంగ సంస్థలలో ఎర్ర జెండాలు ఎగురవేసి చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటి యుసి డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జూలూరి వెంకటరాములు, నీల వెంకటయ్య, మండల కార్యదర్శి అలమెని మల్లయ్య, ముడిగ వెంకటయ్య, అంజి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య చోదక శక్తి కరెన్సీ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. గతంలో ఏదో మద్యం సరఫరా చేస్తేనే కొన్ని రాజకీయ పక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయి. కానీ ఇప్పుడు ఇంటింటికి తిరిగి ఓటుకు రూ. 1000 నుంచి మూడు వేల నుంచి నాలుగు వేల చొప్పున పంపిణీ చేస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించవచ్చు. డబ్బుతో ఎన్నికలలో గెలవాలని అభ్యర్థులు ప్రయత్నిస్తుంటే ఎన్నికల్లో డబ్బు తీసుకోవడం ఒక హక్కుగా కొందరు ఓటర్లు భావిస్తున్నారు. ఓటేయడం ప్రాథమిక హక్కు అని ప్రభుత్వం ప్రచారం చేస్తుంటే డబ్బు తీసుకోవడం హక్కుగా ఓటర్లు భావిస్తున్నారు. రాజకీయాలలో ప్రజాప్రతినిధుల పార్టీ మార్పు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకుల పార్టీల మార్పు వెనక కూడా ధన ప్రలోభం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. పార్టీ మార్పు వార్త వినవస్తే చాలు ప్రజల్లో ఖచ్చితంగా అమ్ముడుపోయారన్న భావన కలుగుతుంది. ఇందులో కొంత వాస్తవం కూడా ఉందన్న భావన కలుగుతుంది. ధన ప్రభావంతో ప్రజాభిప్రాయం వ్యక్తం కావడం లేదు. ఎవరు ఎక్కువగా ఖర్చు చేయగలిగితే వారికి సానుకూల ఫలితం వస్తుండడంతో డబ్బును ఖర్చు చేసేందుకు అభ్యర్థులు ప్రాధాన్యతనిస్తున్నారు. ఖర్చు చేయడంలో పోటీ ఇప్పుడు తారా స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలోనే నిబంధనలు, ప్రజాస్వామిక విలువలు కొట్టుకు పోతున్నాయి. వామపక్షాలు మినహాయిస్తే అన్ని రాజకీయ పక్షాలు పోటీలు పడి ఖర్చు చేస్తున్నాయి. ప్రజల వద్ద కాకుండా కాంట్రాక్టర్లు, వ్యాపార వర్గాల నుంచి రాజకీయ పార్టీలు చందాలు వసూలు చేస్తుండడంతో పాలన గాడి తప్పి ఆర్థిక వనరులు అందించిన వారికి అనుకూలంగా చేస్తూ మొత్తం వ్యవస్థనే వారి చుట్టు తిప్పే పరిస్థితి ఏర్పడింది. ఒక గుత్తేదారు రాజకీయ పార్టీలకు కోట్లాది రూపాయల విరాళాలు ఇచ్చిన తర్వాత పని నాణ్యతపైన పాలకులకు ఎటువంటి పట్టింపు ఉంటుందో మనందరికీ తెలిసిందే. ఎన్నికలలో ధన ప్రభావాన్ని తగ్గించగలిగితే ప్రజాస్వామ్య మనుగడ మరింత సుస్థిరంగా ఉండి ప్రజల అవసరాలు, ఆలోచనలు పాలకుల లక్ష్యాలుగా ఉంటాయి. కానీ ఇప్పుడు ఎన్నికలలో తమకు సహాయం అందించిన వారి సంక్షేమమే పాలకుల ధ్యేయంగా మారింది. అందుకే దేశీయ సంస్థలు ప్రఖ్యాతిగాంచిన పరిశ్రమలు కార్పొరేట్ శక్తుల పరమవుతున్నాయి. ప్రజాస్వామ్య చోదక శక్తిగా డబ్బు మారుతుంది. ఓటు కోసం డబ్బు, ఎంఎల్‌ఎల కొనుగోలుకు డబ్బు, పాలకుల చేత పని చేయించుకునేందుకు డబ్బు, పని చేయడానికి డబ్బు మొత్తం డబ్బు చుట్టూనే దేశ పాలన, రాజకీయాలు నడుస్తున్నాయి. ఒకరిద్దరు నీతి మంతులు ఉన్నా వారు కంటికి కూడా కనిపించని పరిస్థితి. డబ్బుపై నియంత్రణ లేకుండా వచ్చే ఫలితాలను ప్రజల అభిప్రాయంగా పరిగణించలేమన్న వాదన రోజు రోజుకు బలపడుతుంది. డబ్బు చేత, డబ్బు కొరకు, డబ్బులున్న వ్యక్తులే పాలించే ఈ పరిస్థితి ఎన్నటికి మారుతుందో.

## మరిన్ని వేడిగాలులు

(మొదటి పేజీ తరువాయి)

కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఈనెల 23న తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం ఉందని ఐఎండి చెప్పింది. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులతో పోలిస్తే మొత్తం ఏప్రిల్–జూన్ కాలంలో 10 నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు తీవ్రమైన వేడి తరంగాలు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, విదర్భ, మరత్వాడా, బీహార్, జార్ఖండ్‌లలో ఎక్కువ వేడి తరంగాలు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో పాటు రానున్న మూడు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుందని ఐఎండీ పేర్కొంది.

## కూలిన భారీ వంతెన

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.

**గర్మిల్లపల్లి....ఓడేడు వాగులో 2016న వంతెన ప్రారంభం**

ఓడేడు నుంచి భూపాలపల్లి జిల్లా మండలం గర్మిళ్లపెల్లి మధ్య దూరం తగ్గించేందుకు మానేరు వాగుపై అప్పటి బిఆర్ఎస్ ప్రభు త్వం 2016 ఆగస్టులో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించింది. బిఆర్‌ఎస్ ప్రభుత్వం 47 కోట్లతో మంజూరు చేయాగా తరువాత మరో 3 కోట్లతో మొత్తం 50కోట్లతో పనులను కొనసాగించారు. ఎనిమిదేళ్లుగా పనులు నత్తనడకన నాణ్యతా లోపంతో సాగుతూ కాంట్రాక్టర్లు పదే పదే మారడం వాగుపై వంతేన నిర్మాణ పనులు ఆగిపోయాయి. సోమవారం రాత్రి ఒక్కసారిగా తీవ్రంగా ఈదురు గాలులు రావాడంతో బ్రిడ్జిపై గ్యాదర్లు కూలిపోయాయి. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం నాణ్యత లోపం వల్లే ఈ సంఘటన జరిగినట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం మంథని శాసన సభ్యులు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు చొరువ చూపి బ్రిడ్జి నిర్మాణ పనులను నాణ్యతతో ప్రారంభించాలని స్థానికుల కోరారు.

## నేటి నుంచి వేసవి సెలవులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు బుధవారం నుండి వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. తిరిగి పాఠశాలలు జూన్ 12న పునః ప్రారంభకానున్నట్టు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. 1వ తరగతి నుండి 9వ తరగతి వర కు మంగళవారం చివరి రోజు కావడంతో పాఠ శాలలో తల్లి దండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యా ర్థులకు 'ప్రొగెస్ రిపోర్ట్స్'ను అందజేశారు. బుధవారం నుండి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులను ప్రకటించారు. కాగా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు(ఆఫ్ డే) ప్రారంభమయ్యాయి. సమ్మేటివ్ అసెసెమెంట్2 పరీక్షలు సోమవారంతో ముగిసాయి. అనంతరం తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి, ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులు అంద జేశారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

## సభలు, ర్యాలీ ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

**షాద్‌నగర్ ఆర్‌డిఓ వెంకట మాధవరావు**

ప్రజాపక్షం/షాద్‌నగర్: ఎన్నికల నిబంధనలను రాజకీయ పార్టీల నేతలు విధిగా పాటించేందుకు కృషి చేయాలని, ఎక్కడ సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలన్న విధిగా అనుమతులు తీసుకోవాలని షాద్‌నగర్ ఆర్‌డిఓ వెంకట మాధవరావు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ప్రచార రథాలకు విధిగా అనుమతులు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్25వ తేది వరకు మాత్రమే పార్లమెంట్ ఎన్నికల నామినేషన్లు ఉంటాయని, ఈనెల 26న స్క్రూటినీ, 29న విత్‌డ్రాలు ఉంటాయని వివరించారు. అదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల పేర్లను, గుర్తులను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

## ఎర్లీ బర్డ్ పథకానికి ఇంకా వారం రోజులే గడువు

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ నగర ప్రజలు ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు. ఎర్లీబర్డ్ పథకంలో భాగంగా 202425 ఆర్థిక సంవత్సరం హైదరాబాద్ నగరంలోని యశోద ఆస్పత్రుల యాజమాన్యానికి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో గల (11) ఆస్పత్రులు ఈ సంవత్సరం ఆస్తి పన్ను రూ.5,38,55,471 కు గాను రూ.5,11,73,133 చెల్లించి, 5 శాతం రూ. 26,92,790 రాయితీ పొందారని కమిషనర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆస్తిపన్నుకు సంబంధించిన చెక్కులను యాజమాన్యం కమిషనర్‌కు అందచేశారు. ఎర్లీబర్డ్ పథకం ఈ నెల 30తో ముగియనున్నందున 202425 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఆస్తి పన్ను ఇంకా చెల్లించని వారు వెంటనే పన్ను మొత్తం చెల్లించి, ఐదు శాతం రాయితీ పొందాలని కమిషనర్ తెలిపారు.

## బిజెపి దుర్మార్గ పాలన అంతానికి ప్రజలు సిద్ధం కావాలి

స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ పిలుపు



ప్రజాపక్షం/షాద్‌నగర్: దుర్మార్గ పాలనను అంత మొందించేందుకు ప్రజలందరు సిద్ధం కావాలని స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చౌదమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని అనేక కాలనీల్లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నిర్వహించిన శోభయాత్రలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దుర్మార్గమైన పాలన అందిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. పదేళ్ల కాలంలో దేశాన్ని అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడే విధంగా చట్టాలను తీసుకువచ్చారని, దాంతో సమస్థ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరిలో బిజెపి గెలుపు తథ్యం

ప్రజాపక్షం/వనస్థలిపురం: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి మరింతా జరగాలంటే మోడీ రావాలని కోరుతున్నారని, మోడీ రావాలంటే మల్కాజ్గిరిలో ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, కాల్వ శ్రీధర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాన్ని సాగనంపాలి

ప్రజాపక్షం/షాద్‌నగర్: ప్రజా సమస్యలు పరిష్కరించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలందరు ముందుకు రావాలని బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో ఫరూఖ్‌నగర్, పట్టణ బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మాజీ ఎంఎల్‌ఎ వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారధ్యంలోనే ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని ఎడారిగా మార్చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంఎల్‌సి అభ్యర్థి నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి, నేతలు రాంబల్ నాయక్, రాజావరప్రసాద్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వి.నారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల మద్దతు మోదీకే

కొండా సంగీతా రెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : దేశంలో కుల,మతాలు,ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతాపార్టీకి మద్దతు పలుకుతున్నారని చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ కార్పొరేషన్ లో ఆమె తన భర్త,చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందన్నారు.ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## చింతపట్ల గ్రామ అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని చింతపట్ల గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని జాన్సన్ కంట్రోల్ , యునైటెడ్ వే ఆఫ్ హైద్రాబాద్ సంస్థ మేనేజర్ రాజ్‌కుమార్ వెంకట సుబ్బరాజు అన్నారు. మంగళవారం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎస్‌ఆర్ ప్రాజెక్ట్‌లో భాగంగా చింతపట్ల గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామంలోని హైస్కూల్ లో బిల్డింగ్‌కు పై కప్పులను మరమ్మతు చేయించి , గోడలకు మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. విద్యార్థులకు నూతన హ్యాండ్ వాష్ స్టేషన్ తో బాటు ల్యాబ్, లో కరంటు మరమ్మత్‌లు చేయించామని అన్నారు. 14 లైట్లు, 14 ఫ్యాన్లు పెట్టిచడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాల భవనాలకు కలర్ వేయిస్తున్నామని అన్నారు. కిటికిలు, డోర్‌లను మరమ్మతు చేయిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి సందిప్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శోభాదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్మన్‌రాజ్ మన ఊరు మనబడి వ్యవస్థాపకులు మహ్మద్ సాబెర్ ,ప్రాజెక్ట్ మేనేజర్స్ నరేష్, శేఖర్ పంచాయతి కార్యదర్శి రాజేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేసవిలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి

ప్రజాపక్షం / హైదరాబాద్ : వేసవి కాలంలో తల్లులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని అపోలో హాస్పిటల్స్ సీనియర్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్, లక్టేషన్ సలహాదారులు డాక్టర్ వీ కృష్ణ దీపిక తెలిపారు. మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ కృష్ణ దీపిక మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి కాలం వివిధ రకాల పండ్లు, కూరగాయలు తినడానికి అద్భుతమైన సమయమన్నారు. హైడ్రేటెడ్‌గా ఉండటానికి 8 నుంచి 10 గ్లాసుల నీటిని తాగాలన్నారు. పుదీనా నిమ్మరసం, ఫ్రూట్ స్మూతీస్, జీరా మజ్జిగ, లేత కొబ్బరి నీరు, చెరకు రసం తీసుకోవడం ద్వారా ఎలక్ట్రోలైట్లు, పోషకాలను హైడ్రేషన్‌తో కలిసేలా చేస్తుందన్నారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ కాల్షియం కోసం పప్పులు, సూప్‌లు, పరాటాలను ఆకు కూరలు కలిపి తినాలన్నారు. ఐరన్ కోసం జామ, నారింజ, మామిడి, కివి, క్యాప్సికమ్, టమోటాలు, నిమ్మకాయ తదితర విటమిన్ సీ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు ఉత్తమమన్నారు.

## ఐపిఎల్ టికెట్‌ల బ్లాక్ మార్కెట్‌పై
# బిసిసిఐ విచారణ

ఎఐవైఎఫ్ డిమాండ్




ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ల టిక్కెట్‌ల విక్రయం పారదర్శకంగా జరగడం లేదని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లాఖాద్రీ, కె.ధర్మేంద్ర అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, ఉప్పల్ స్టేడియంలో ప్రేక్షకులకు నాణ్యమైన ఆహార పదార్థాలను, శీతలపానియాలను అందించడంలో యజమాన్యం విఫలం అవుతుందని ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) అధ్యక్షుడు, కార్యదర్శి రోజర్ బిన్నీ, జే షాలకు ఈమెయిల్ ద్వారా లేఖ పంపించామని చెప్పారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, ధర్మేంద్ర మాట్లాడుతూ ఐపిఎల్ టికెట్‌లను సెలబ్రిటీలు, ప్రభుత్వ అధికారులకు టిక్కెట్‌లు కాంప్లిమెంటరీ పాస్‌లు ఇస్తున్నారని అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్‌ఓ) నిర్వాహకులు మాత్రం టికెట్‌లను బ్లాక్ చేసి, బ్లాక్ మార్కెట్ ద్వారా అక్రమంగా విక్రయించారని విమర్శించారు. హెచ్‌సిఎ, ఎస్‌ఆర్‌హెచ్‌ఓ లేదా పేటిఎం ఈ సమస్యను పరిష్కరించకపోవడంతో క్రికెట్ అభిమానులు నిరాశకు గురయ్యారని అన్నారు. హెచ్‌సిఎ, ఎస్‌ఆర్‌హెచ్‌ఎ మధ్య సమన్వయం కొరవడిందని దుయ్యబట్టారు. వేలాది రూపాయాలు వ్యయం చేసి ఉప్పల్ స్టేడియంకు వచ్చిన అభిమానులకు స్వచ్ఛమైన తాగు నీరు అందించడంలో హెచ్‌సిఎ, ఎస్‌ఆర్‌హెచ్‌లు విఫలమయ్యాయని విమర్శించారు. వేసవికాలం కావడంతో దాహం తీర్చుకునేందుకు అభిమానులు వాటర్ బాటిళ్లపైనే ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఉప్పల్ స్టేడియంలో నాణ్యమైన ఆహార పదార్థాలను అమ్మడం లేదని ధ్వజమెత్తారు. రెగ్యులర్ స్టాండ్‌లలో ఫుడ్ స్టాల్స్‌లో ఏది కొనాలన్నా రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఉప్పల్ స్టేడియంలో అధిక ధరలను కట్టడి చేయడంలో వినియోగదారుల ఫోరమ్ తనికీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసిసిఐ ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను సమాజానికి తెలపాలన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి మ్యాచ్‌ల టిక్కెట్‌లను ఉప్పల్ స్టేడియంలో పారదర్శకంగా విక్రయించేలా ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమాన్ పాల్గొన్నారు.




## కార్మిక హక్కులను హరించిన బిజెపిని ఓడిద్దాం : నరసింహ్మా

ప్రజాపక్షం/ హైదరాబాద్: కార్మికుల హక్కులను మరించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా అన్నారు. 138 ఏళ్ళ కింద కార్మిక వర్గం తమ ప్రాణాలను పణంగా పెట్టి 8 గంటల పనిదినాన్ని సాధించుకున్నారని, స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఎఐటియుసి అనేక పోరాటాలను నిర్వహించి కార్మిక చట్టాలను సాధించిందని, అలాంటి కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు కోడ్‌లను తీసుకురావటం అన్యాయమన్నారు. హిమాయత్‌నగర్ లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహా మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసిందని విమర్శించారు. ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ మే 1వ తేదీన హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి కార్యాలయం నుండి జరిగే భారీ కార్మిక ప్రదర్శనలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, నగర నాయకులు టి.కొమురెల్లి బాబు, ఎం.లక్ష్మీబాయి, సిహెచ్ శ్రీనివాస్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సెట్ నామినేషన్ వేసిన రంజిత్‌రెడ్డి



ప్రజాపక్షం/ రంగారెడ్డి ప్రతినిధి: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మొదటి సెట్ నామినేషన్ పత్రాన్ని రాజేంద్రనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె శశాంక మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ ప్రదమైన ఆంజనేయ స్వామి జయం తి రోజైనా మంగళవారం నా మొదటి సెట్ నామినేషన్ వేయడం ఆ భగవంతుడి దివ్యమైనఆశీస్సులుగా భావిస్తున్నానాన్ని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,సిట్టింగ్ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. నామినేషన్‌ను తాండూరు ఎంఎల్‌ఎ బి.మనోహర్‌రెడ్డి,చేవెళ్ళ, రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీలు భీంభరత్,కస్తూరి నరేందర్ లతో కలిసి అందజేయడం జరిగిందన్నారు.

**సిఎం సమక్షంలో రెండోసెట్ నామినేషన్**

కాగా రెండోసెట్ నామినేషన్‌ను ఏప్రిల్ 25వ తేదీ(గురువారం) జన ప్రభంజనంతో జైత్రయాత్రగా భారీ ర్యాలీగా కదలి చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి తెలంగాణ ముఖమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)అభ్యర్థిగా చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ శశాంకకు గురువారం నామినేషన్ సమర్పించడం జరుగుతుందని రంజిత్ రెడ్డి ప్రకటించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అన్ని స్థాయిలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించవలసినదిగా రంజిత్ రెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.



## కార్మికుల హక్కులు కాలరాస్తున్నారు

ప్రజాపక్షం/షాబాద్ : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంను గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మంగళవారం అంతర్జాతీయ కార్మిక ఎఐటియుసి కార్మిక దినోత్సవ సందర్భంగా షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ శివారులోని వెల్స్‌ఫన్ కంపెనీ సమీపంలో మే డే గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దత్తు, వడ్ల సత్యనారాయణ, జైపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

**మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించండి : పర్వతాలు**

ప్రజాపక్షం /నార్సింగి: కార్మికుల సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎలక్షన్లలో ఓటు ద్వారా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే గోడపత్రికలను సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యుడు ఆర్ యాదగిరి ఎఐటియుసి జిల్లా ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి లతో కలిసి ఆయన శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, వనంపల్లి జైపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవేందర్, ఎఐటియుసి మండల అధ్యక్షుడు ప్రభు, ఆర్ కుమార్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

బిజెపి చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: పరీక్షలు రాసే విద్యార్థుల మాదిరి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సంసిద్ధం కావాలని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా వేసిన బూత్ లెవల్ కమిటీలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో బూత్ కమిటీలే పార్టీ కి పునాదులు అని,రానున్న 255 గంటలలో ప్రతి గడపను వీలైనన్ని సార్లు తట్టాలని కోరారు.సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది.మందు, బిర్యానీల పంపిణియే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని,సిఎఎ పథకాన్ని ముందుగా కాంగ్రెస్ పార్టీ నే తెచ్చిందని,బాబ్రీ మసీదును కూల్చింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని వివరించారు.కాంగ్రెస్ చేసిన తప్పులను బిజెపి చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గెలుపే లక్ష్యంగా చిత్తశుద్ధి తో పనిచేసి బిజెపి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తాండూరులో బిజెపి మొదటి స్థానంలో ఉంటే మూడవ స్థానానికి పరిమితమైనది కాంగ్రెస్ పార్టీ అని,మోడీ వలన గెలుపు సుస్థిరం కానీ ఆ గెలుపు ప్రతి కార్యకర్తకు చెందాలని, ప్రతి కార్యకర్తకు తోడుంటానని భవిష్యత్తు మీ అభ్యున్నతికి పాటుపడతానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు,కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శంషాబాద్‌లో నిర్వహించిన హనుమాన్ శోభా యాత్రలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బలహీన వర్గాల బాహుబలి
## కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: బలహీన వర్గాలకు చెందిన 93 కులాలను ఏకం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆఫీస్ వరకు నిర్వహించడం భారీ ర్యాలీలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎంఎల్‌ఎ పి.సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎంఎల్‌ఎ ప్రకాష్ గౌడ్,శేర్లింగంపల్లి ఎంఎల్‌ఎ ఆర్కెపూడి గాంధీ, చేవెళ్ల ఎంఎల్‌ఎ కాలే యాదయ్య,ఎమ్మెల్సీలు వాణిదేవి,దయానంద్ గుప్తా లతో కలిసి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో బలహీన వర్గాలకు రాజ్యాధికార కోసం 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్.ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు అని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్1 నడిచింది..పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్2 సీక్వెల్ నడుస్తోందని కెటిఆర్ ఆరోపించారు. పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని కెటిఆర్ విమర్శించారు. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు గానూ 12 స్థానాల్లో బిఆర్‌ఎస్ ని గెలిపించాలని కోరారు.బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన దేశంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎకు 220 సీట్లు,యూపిఎ 150 సీట్ల నుండి 200 సీట్ల లోపే వస్తాయని కెటిఆర్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్ పార్టీకి 12 కట్టబెడితే...అటు ఎన్ డి ఏ,ఇటు యుపిఎ ఇద్దరూ కెసిఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం...మాకు మద్దతివ్వండి అని అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేవెళ్ల రంజిత్ రెడ్డి ఎంపిగా,మంత్రిగా పట్నం మహేందర్ రెడ్డి పదవులు అనుభవించి వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాల్సి అవసరం ఉంది.అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారని కెటిఆర్ తీవ్రంగా విమర్శించారు. అనంతరం చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు చెందిన నాలుగవ సెట్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ కె.స్వామి గౌడ్,మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి,ఆనంద్,మహేష్ కుమార్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## నగరంలో శోభాయమానంగా
# హనుమాన్ శోభాయాత్ర



ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతి ఉత్సవాలు నగరంలోని ప్రముఖ హనుమాన్ ఆలయాలు సందడిగా మారాయి. తెల్లవారు జాము నుంచే హనుమాన్ ఆలయాలకు భక్తులు తరలి వెళ్లీ, అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కిలోమీటర్ల మేర క్యూలైన్‌లలో భక్తులు బారులు తీరారు. దీంతో వీర హనుమాన్ దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే రాంనగర్ రామాలయం, రాంనగర్ ప్రధాన రహదారిలోని అభయ అంజనేస్వామి దేవాలయంలో భక్తులు తెల్లవారు జామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాగణంలో బిఆర్‌ఎస్ నేత బొట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్‌ఎ ముఠా గోపాల్, బిఆర్‌ఎస్ సీనియర్ నేత ముఠా జైసింహ, కాంగ్రెస్ నేత అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రతీ ఏటా నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా నిర్వహించారు. గౌలిగూడలోని రామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయం వరకు ఈ యాత్ర కొనసాగనుంది. హనుమాన్ శోభాయాత్రలో వేలాదిగా భక్తులు పాల్గొననున్నారు. జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ భక్తుల నినాదాలతో శోభాయాత్ర కొనసాగింది. గౌలిగూడ రామ్ మందిర్ నుంచి కాచిగూడ, నారాయణ గూడ, ఆర్‌టిసి క్రాస్ రోడ్డు, బన్సీలాల్ పేట్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు శోభయాత్ర సాగనుంది. దాదాపు 13 కిలో మీటర్ల మేర శోభాయాత్ర కొనసాగునుంది. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. మరోవైపు శోభాయాత్రకు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. దాదాపు 44 చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. దాదాపు 13 కిలో మీటర్ల మేర శోభాయాత్ర కొనసాగింది. దాదాపు 12 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ప్రత్యామ్నాయ మార్గాలు వెళ్లాలని పోలీసులు సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పికెట్లను పోలీసులు ఏర్పాటు చేశారు.

## ఐదోరోజు ఆరుగురు నామినేషన్లు

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5వ రోజైన మంగళవారం మహబూబ్‌నగర్ పార్ల మెంట్ నియోజకవర్గాని మొత్తం (6)మంది అభ్యర్థులు (7)సెట్ల నామినేష న్లను దాఖాలు చేశారు.ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా జి.రాకేష్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ నెల 20న ఒక సెట్ దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థుల్లో మల్లె హరిందర్ ఈ నెల 19న ఒక సెట్ నామి నేషన్ దాఖలు చేసి,తిరిగి మంగళవారం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.టి.విష్ణు వర్ధన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా,స్వతంత్ర అభ్యర్థులు గా అనీసుర్ రహమాన్ ఒక సెట్,హనుమేష్ ఒక సెట్,కారు కొండ శ్రీనివాసులు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు,మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారి జి.రవి కుమార్ నామినేషన్లు స్వీకరించారు.



## ఘనంగా ఆంగ్లభాష దినోత్సవం

**ప్రజాపక్షం/జడ్చర్ల :** డా.బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం ఆంగ్ల రచయిత షేక్స్పియర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆంగ్ల భాష దినోత్సవాన్ని కళాశాలలోని ఆంగ్ల భాష విభాగం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.అప్పియా చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఆంగ్ల విభాగాధిపతి డా.ఆర్ రమా దేవి, తెలుగు విభాగ అధిపతి ఎన్.సుభాషిణి, కామర్స్ విభాగాధిపతి డా.మంజుల, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కళాశాల విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.అప్పియ చిన్నమ్మ మాట్లా డుతూ ఆంగ్ల భాష అభివృద్ధి కోసం షేక్స్పియర్ చేసిన కృషిని ఆంగ్ల భాషలో ప్రస్తుతం వచ్చిన మార్పులు ఆంగ్లభాష యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు, మాట్లాడుతూ ప్రస్తుతం ఆంగ్ల భాష యొక్క ఉపయోగము దాన్ని వాడుతున్న విధానాన్ని గురించి, విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలన్న విషయాన్ని నొక్కి చెప్పారు. ఆంగ్ల విభాగాధిపతి డా.రమా దేవి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష పై అభిమానాన్ని పెంచుకోవాలని తెలియ జేశారు. తెలుగు విభాగాధిపతి ఎన్.సుభాషిని మాట్లాడుతూ పద సంప దను పెంచుకోవాలని తెలిపారు. కామర్స్ విభాగాధిపతి డా.మంజుల మాట్లాడుతూ తెలుగు మీడియం విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కంటే వేగంగా ఆంగ్ల భాషను నేర్చుకోగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర సభ్యులు ఆంగ్ల భాష విభాగం, ఆచార్యులు డా.మాధవి, భార్గవి, లత, జగన్, అనిత, శ్రావణి, టిఎస్‌కేసి మోటార్ ప్రతాప్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరాంజనేయ స్వామి పునః ప్రతిష్టాపన మహోత్సవాలు

**ప్రజాపక్షం/మహమ్మదాబాద్ :** మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో గణపతి, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ, బొడ్రాయి శీతల దేవి గ్రామ దేవ తల సహిత నవగ్రహాల కార్యక్రమాలు సోమవారం నుండి బుధవారం వరకు తేది 22,23,24 వరకు బ్రహ్మోత్సవములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తేది 22 సోమవారం నాడు గణపతి పూజ పుణ్యహ వాచకము, కంకణధారణ, రుత్విక్ వరణం, మంటపారాధన, యాగశాల ప్రవేశము, గణపతి లక్ష్మీ గణపతి హోమం అదే విధంగా సాయంత్రం పునఃపూజ హోమాధి కార్యక్రమాలు జలాధివాసం కార్య క్రమం నిర్వహించారు. తేది 23మంగళవారం నాడు మంటపారాధన పూజ, నవగ్రహ, దుర్గాదేవి, హనుమాన్, సుదర్శన, బొడ్రాయి, కుర్మధ్వజ, మూల మంత్ర హోమాధి కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు షోడశ పూజలు నవగ్రహలకు ఊరేగింపు ధాన్యధివాసము పుష్పాదివాసము షయ్యాదివాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24 బుధవారం ఉదయం 8 గంటలకు ఉపచార పూజలు యంత్ర స్థాపన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కుంభము నేత్రోన్ మేళన, గోవు ధర్శనము, అర్చన, మహా మంగళహరతి, పూర్ణాహుతి, కార్యక్రమాలు ఉంటాయని బొడ్రాయి ప్రతిష్టాపన కమిటీ శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలసకుపోయిన ప్రజలంతా గ్రామాలకు వస్తున్నారు. గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొని ఉంది. గ్రామ ప్రజలంతా సకుటుంబ సమేతంగా విచ్చేసి ఈ మహోత్సవాన్ని తిలకిస్తున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవం



**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాల్టీ పరిధిలోని చెలిమిల్ల లోగల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ విజయోత్సవం సందర్భంగా వేణుగోపాలస్వామి దేవాలయం నూతనంగా తేబడిన ఆంజనే యస్వామి విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి క్రిష్ణా జలాల కలుషాలతో భక్తులు, మహిళలతో ఊరేగింపుగా భజన సంకీర్తనలతో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకొని ఆంజ నేయ విగ్రహానికి విశేష అభిషేక సహస్త నాగవల్లి అర్చనతో మహనీరాజ నంతో పూజా కార్యక్రమం , అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహిం చారు. సాయంకాల సమయంను శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ శోభయా త్రలో భక్తజనంతో భజనపరులు, కోలాటాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ శోభయాత్రలో గ్రామ యువత, వివిధ యువజన సంఘాలు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ విజయోత్సవాన్ని దిగ్విజయంగా ముగించారు.

## చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోనే కాకుండా వివిధ ప్రాంతాలలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న నలుగురు సభ్యులు ఉన్న ముఠాను పోలీసులు ఈ ఉదయం అరెస్టు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఏ1, ఏ3 మోటార్ సైకిల్ పై సంచరిస్తుండగా పోలీసులు తమదైన శైలిలో విచారిం చగా వారు చేసిన పలు నేరాలను ఒప్పుకున్నారు. నలుగురు నిందితుల్లో ఏ వన్‌గా కృష్ణూర్తి, ఎటుగా గుడిసె ఆదర్శ అక్కలు ఏ3గా అక్కల శ్రావణి, ఏ ఫోర్ గా దప్పు నాగమణిలను అరెస్టు చేసి వారి నుండి నాలుగు ఫోన్లను జనుపల్లికి చెందిన బంగారు 15 గ్రాముల, గుమ్మడం గ్రామానికి చెందిన 18 గ్రాముల బంగారు, చాకలపల్లికి చెందిన 37 గ్రాముల బంగారు రిక వరీ చేయడం జరిగింది. చాకచక్యంతో నిందితులను పట్టుకున్నందుకు ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, కానిస్టేబుల్ నర్సింహ, వెంకట్రాముడు, ఆనంద్ లను అభినందించారు.

# ప్రత్యేక చర్యలతో సగానికిపైగా.. ఫిల్లింగ్ స్టేషన్‌లలో 24 గంటల్లోపే డెలివరీ

### జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రత్యేక చర్యలతో నగరం లోని సగానికి పైగా ఫిల్లింగ్ స్టేషన్‌లలో 24 గంటల్లోపే ట్యాంకర్ డెలివరీ చేస్తున్నామని జలమండలి ఎండి సుద ర్శన్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాల యంలో వేసవి కార్యాచరణ, ట్యాంకర్ మేనేజ్ మెంట్‌పై ఎం.డి. అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎండి సుదర్శన్ రెడ్డి మాట్లా డుతూ క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ టైమ్ తదితర వివరాలను అధికారు లను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్ బుకింగ్స్ ఎక్కు వగా ఉన్న ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా డెలివరీ చేయాలని ఆదేశించారు. త్వరలోనే ట్యాంకర్ డెలివరీ సమయాన్ని 12 గంటలకు తగ్గించాలని సూచించారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్ మొదటి నుంచి ఈ రోజు వరకు పరిస్థితిని బట్టి, రాబోయే రెండు నెలలకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు.

**పెరిగిన ట్యాంకర్లు, ట్రిప్పులు, డెలివరీలు..**

మార్చి నెలతో పోలిస్తే, కొత్త ట్యాంకర్లు, ఫిల్లింగ్ స్టేష న్‌లు, ఫిల్లింగ్ పాయింట్స్ ఏర్పాటు చేశామన్నారు. రాత్రి వేళల్లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడంతో పెండెన్సీ బాగా తగ్గించుకున్నామన్నారు. ప్రత్యేక దృష్టి పెడితే బుక్ చేసిన 12 గంటల్లోపే ట్యాంకర్ డెలివరీ చేసే వీలవుతుందన్నారు. మార్చి నెలలో మొత్తం 1,68,996 ట్యాంకర్ ట్రిప్పులను డెలివరీ చేశామన్నారు. ఈ నెలలో 22వ తేదీ నాటికే 1,67,134 ట్రిప్పులు సరఫరా చేశామ న్నారు. కాగా మార్చి 31 నాటికి 613 ట్యాంకర్లు ఉండగా, ప్రస్తుతం 816 వరకు పెంచుకున్నట్లు తెలి పారు. మరిన్ని ట్యాంకర్లు సమకూర్చుకుంటామని వివ రించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎంసిసికి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మంచినీటి సరఫరాకు సంబంధించిన సమ స్యలు, కలుషిత నీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదే శించారు. మురుగు నీటి నిర్వహణపైనా దృష్టి సారించా లని సూచించారు. నీటి సరఫరాలో ఉద్దేశ పూర్వకంగా ఆటంకాలు కలుగజేస్తే, ఎలాంటి వారైనా సహించేది లేద ని హెచ్చరించారు. ట్యాంకర్‌ల మళ్లింపు విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తామని ఎండి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో డైరెక్టర్ ఆపరేషన్స్1, అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

### ట్యాంకర్ బుకింగ్, డెలివరీ సరళి

| క్ర.సం. | వివరాలు | మార్చి 31నాటికి | ఏప్రిల్ 22 నాటికి |
|---|---|---|---|
| 1. | మొత్తం ట్యాంకర్లు | 613 | 816 |
| 2. | ఫిల్లింగ్ స్టేషన్లు | 70 | 86 |
| 3. | ఫిల్లింగ్ పాయింట్స్ | 108 | 151 |
| 4. | రోజూవారీ బుకింగ్స్ | 4945 | 6064 |
| 5. | రోజూవారీ డెలివరీ | 6579 | 8390 |
| 6. | సరాఫరా చేసిన ట్రిప్పులు | 1,68,996 | 1,67,134. |

### నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం
## ఐదోరోజున 9మంది నామినేషన్లు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌క ర్నూల్ లోక్‌సభ 2024 నామినేషన్ల ప్రక్రియలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గస్థానానికి ఐదోరోజు 01) నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కు మార్ తెలిపారు. మంగళవారం 01) స్వతంత్ర అభ్యర్థిగా గాలిముడి గీత ఒకసెట్ నామినేషన్ పత్రాలు, 02) స్వతంత్ర అభ్యర్థిగా పిల్లెల శ్రీకాంత్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు , 03) కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మల్లురవి మూడో సెట్ నామినేషన్ పత్రాలు, 04) స్వతంత్ర అభ్యర్థిగా నేడిగొండ కృష్ణయ్య రెండోసెట్ నామినేషన్ పత్రాలు, 05) స్వతంత్ర అభ్యర్థిగా పాలాది నాగ రాజు ఒకసెట్ నామినేషన్ పత్రాలు, 06) అల యన్స్ ఆఫ్ డెమోక్రెటిక్ రిఫార్మ్‌పార్టీ అభ్యర్థి అంబోజురవి తరపున దయాకర్, రెండోసెట్ నామినేషన్ పత్రాలు , 07)స్వతంత్ర అభ్యర్థిగా కర్నెశిరీష(అలియాస్ బర్రెలక్క) ఒకసెట్ నామినే షన్ పత్రాలు 08) స్వతంత్ర అభ్యర్థిగా లందబిక్ష పతి ఒకసెట్ నామినేషన్ పత్రాలు, 09)చిరుతైగ ల్‌కచ్చి పార్టీ అభ్యర్థిగా దాసరి ఒక సెట్ నామినే షన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. ఇప్పటివరకు మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.



## అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం
### ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల ప్రధానరోడ్డుపై ఉన్న మున్సిపాలిటిషెడ్‌లో వ్యాపారం చేసుకుంటూ జీవనంసాగిస్తున్న ఐదు దుకాణాలు సోమవారం రాత్రి అగ్నిప్రమాదానికి గురికావడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎంఎ ల్‌ఏ రాజేష్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్‌మల్లురవి హుటా హుటిన సంఘటనస్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. దుకాణా లను కోల్పోయి వీధినపడాల్సి వచ్చిందని బాధితులు కన్నీటి పర్యంతమ య్యారు చలించిన ఎంఎల్ఏ రాజేష్‌రెడ్డి వెంటనేవారిని ఆదుకుంటామని భరోసా కల్పించడంతోపాటు అగ్నిమాపక కేంద్రాలకు ఫోన్‌చేసి వెంటనే మంటలను ఆర్పాలని ఆదేశించి ఇతర నియోజకవర్గాలనుండికూడా అగ్ని మాపక కేంద్రాలను రప్పించారు. మంటలు అదుపులోకి వచ్చేవరకు అక్కడే ఉండి బాధితులకు భరోసా కల్పించడంతోపాటు జిల్లా కలెక్టర్, పోలీస్ అధికా రులతో మాట్లాడి వెంటనే వారికి పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవా లని కోరారు. సంఘటన వివరాలను పూర్తిస్థాయిలో విచారణ జరిపించి కుటుంబాలను ఆదుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఓదార్పు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అర్ధరాత్రి చిరువ్యాపారుల దుకాణ సముదాయంలో జరి గిన అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని మాజీ ఎంఎల్ఏ మర్రిజనార్దన్‌రెడ్డి పరి శీలించి బాధితులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరగడం చాలా బాధాకరమన్నారు. పొట్టకూటికోసం రోడ్డుపై చిరు వ్యాపారంచేస్తూ జీవనంన గడుపుతున్న చిరువ్యాపారులపై అర్ధరాత్రి అగ్నిప్ర మాదరూపంలో లక్షలనష్టం వాటిల్లిందని సర్వంకోల్పోయిన చిరు వ్యాపారు లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్‌కు ఫోన్‌చేసి కోరారు.

## 30లోపు ట్రేడ్‌లైసెన్స్ అసెస్మెంట్ చేయించుకోవాలి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** ఏప్రిల్ 30వతేదీలోపు ట్రేడ్‌లైసెన్స్ అసెస్మెంట్లను చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఆశ్రిత్‌కుమార్ తెలిపారు. పట్టణ పరిధి లోని రైస్‌మిల్లు యజమానులకు సినిమా థియేటర్‌వాళ్లకు, వివిధరకాల హోల్ సేల్ వ్యాపారస్తులకు, కిరాణ దుకాణముల యజమానులకు , బట్టల దుకా ణాల యజమానులకు, ఇతర వ్యాపారస్తులు ఈనెల 30వతేదీలోగాట్రేడ్‌లైసె న్స్‌ఫీజు చెల్లించి వ్యాపారం చేసుకోవాలని కమీషనర్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. పట్టణపరిధిలో నూతనంగా నిర్మించుకున్న గృహాములకు, పట్టణ పరిధిలో ఎవరైన ఇంటినెంబర్ తీసుకోకుండా అసెస్మెంట్ చేయించుకో నివారు ఈనెల 30వతేదీలోపు పురపాలకసంఘం కార్యాలయంలో డాక్యు మెంట్స్ సమర్పించి ఇంటినెంబర్‌పొంది అసెస్మెంట్ చేయించుకోవాలని తెలి పారు. లేనియెడల పురపాలకసంఘంయాక్టు 2019ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిందితులకు సంకెళ్లు : రాష్ట్రానికి నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కూకట్‌పల్లి జిల్లా కోర్టుకు తీసుకొచ్చిన ముగ్గురు నిందితులకు పోలీసులు సంకెళ్లు వేయడంపై దాఖలైన పిల్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. కోర్టు ప్రాంగణలో ముగ్గురు నిందితులకు పోలీసులు బేడీలు వేయడం గురించి అందిన లేఖను హైకోర్టు పిల్‌గా తీసుకుని విచారించింది. చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ జె. అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్.. చీఫ్ సెక్రటరీ, లా సెక్రటరీ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డీజీపీ, హైదరాబాద్, సైబరా బాద్ పోలీసు కమిషనర్లకు నోటీసులు ఇచ్చింది. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం బేడీలు వేయరాదని, వ్యక్తి స్వేచ్ఛను హరించరాదని లేఖలో పేర్కొన్నారు. విచారణ వాయిదా పడింది.

## ఎక్సైజ్ అధికారులను మినహాయించారా : హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత రెవె న్యూ, హోం వంటి అన్ని శాఖల్లోని అధికారులను బదిలీ చేసినప్పటికీ ఎక్సైజ్ శాఖలో మాత్రం బదిలీ చేయలేదంటూ దాఖలైన వ్యాజ్యం వివ రణ ఇవ్వాలని ఎన్నికల సంఘ అధికారులను హైకోర్టు ఆదేశించింది. వివరాలను బుధవారం అందజేయాలని, గురువారం విచారణ చేపడతా మని చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే, జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన డివి జన్ బెంచ్ మంగళవారం ప్రకటించింది. ఎన్నికల బదిలీల నుంచి ఎక్సైజ్ అధికారులకు మినహాయింపు ఇవ్వడం అన్యాయమంటూ సికింద్రాబా ద్‌కు చెందిన వ్యక్తి పిల్ దాఖలు చేశారు. దీనిపై రిజిస్ట్రీ అభ్యంతరం చెప్ప డంపై హైకోర్టు విచారణ జరిపింది. విచారణను ఈనెల 25వ తేదీకి వాయిదా పడింది.

## చెరువుల రక్షణ చర్యలు చెప్పండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చాంద్రాయణగుట్టలోని జల్‌పల్లి ఇతర చెరువుల రక్షణకు తీసుకున్న చర్యలు వివరించాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. మెట్రో రైలు ప్రాజెక్టు వచ్చాక భూముల విలువలు పెరిగి కబ్జాదారుల కళ్లు చెరువులపై పడ్డాయంటూ వచ్చిన వార్తను హైకోర్టు పిల్‌గా తీసుకుని మంగళవారం విచారించింది. కౌంటర్ దాఖలు చేయా లనిప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్, ఇరిగేషన్ ముఖ్యకార్యద ర్శులు, జీహెచ్‌ఎంసీ కమిషనర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ, జల్‌పల్లి మున్సి పల్ కమిషనర్, మెట్రో రైల్ ఎండీ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కలెక్ట ర్లను ఆదేశించింది. చాంద్రాయణగుట్టలోని జల్‌పల్లి ఇతర చెరువుల ఆక్రమణల నివారణ, కాలుష్యం కాకుండా తీసుకున్న చర్యలు వివరిం చాలని చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ జె. అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.




## ఎండ తీవ్రతపై ప్రజలకు జాగ్రతలు

**ప్రజాపక్షం/వనస్థలిపురం :** ఎండకాలం తీవ్రంగా ఉండడంతో ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, హనుమాన్ జయంతి సందర్భంగా వనస్థలి పురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో మంగళవారం బిఎన్‌రెడ్డి నగర్ లోని రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ప్రజలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ వితరణకు లలితాంబ రవిశర్మ కుటుంబ సభ్యులు అందజేశారు. పాదచారులకు మజ్జిగ ప్యాకిట్లు అంద చేశారు. ప్రజలు ఎండ కాలం కావడంతో ఎండలు తీవ్రతరంలో ఉండ డంతో అత్యవసరం ఉంటే తప్ప బయటకు రాకుండా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అప్పరావు, బాలాజి నాయుడు, రామ లింగేశ్వర రావు, శిష్టా శర్మ, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహె చ్‌వి ఆర్‌కే మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/కేశంపేట:** కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో మృతి చెందిన ఈదులకంటి జంగయ్య కుటుంబానికి మంగళవారం షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ రూ.10 వేలు, జడ్పిటిసి విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు జంగయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసు కున్న ఎంఎల్‌ఏ, జడ్పిటిసిలు అందజేసిన ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బి సుందరయ్య, నర్సింహ్మా, శేఖర్, బిక్షపతి, రాము, యాదయ్య, రాంచంద్రయ్య, రాజు, సురమోని యాదయ్యలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ప్రజాపక్షం/కేశంపేట:** కేశంపేట మండల తొమ్మిదిరేకుల గ్రామంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తర లిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు. మంగళవారం తెల్ల వారు జామున గ్రామానికి చెందిన నర్సింహ్మా అనే వ్యక్తి వాగులోంచి తన ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తర లించి బయటకు తరలిస్తుండగా పెట్రోలింగ్‌లో ఉన్న భీమరాజు కానిస్టేబుల్ పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. భీమరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఓటు హక్కు పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ నార్సింగి:** నార్సింగి మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీహాల్ యందు ఎస్ హెచ్ జి సభ్యులకు ఓటు హక్కు పై అవగాహన సదస్సును మంగళవారం నార్సింగి మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్విప్ నోడల్ ఆఫీసర్ బి.శరత్ చంద్ర హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సభ్యులకు ఓటు హక్కు లేని వారికి నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే మహిళలు డబ్బు తదితర ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని తోటి వారికి కూడా తెలియజేయాలని ఆయన తెలిపారు. ఎస్‌హెచ్ జి మహిళలతో ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్ , ఏడిఎంసి ఉమేష్,టి ఎం సి. స్వామి,ఆర్పీలు,ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొన్నారు.

## బాలికల అత్మరక్షణకు కరాటే
### యాచారం సిఐ శంకర్‌కుమార్

**ప్రజాపక్షం/యాచారం :** బాలికలు అత్మరక్షణ కోసం కరేటే నుర్చుకోవడం ఎంతో ముఖ్యమైన విషయమని యాచారం సిఐ శంకర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిని నందివనపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో బాలిక సాధికారక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు చిన్నప్పటి నుండి కరాటే నేర్చుకుంటే ఎన్నో ఉపయోగాలుంటాయని అన్నారు. నేడు ఎక్కడ చూసిన అడపిల్లలపై దాడులు, మానభంగాలు జరగుతున్నాయని అన్నారు. అలాంటి మూర్ఖులకు తగిన గుణ పాఠం చెప్పాలంటే బాలికలందరు కరటే పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రన్నింగ్ వ్యాయమం తదితరు కార్యక్రమాలు చేయడం ద్వారా శరిర ధారుడ్యం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని బాలికలు అర్థం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటరామ శాస్త్రి, ఉపాధ్యాయులు రమావత్ కిషన్, పి. వెంకట్‌రెడ్డి, పద్మశ్రీ, శ్రీలత, అరుణ, విజయారాణి ,బోజయ్య, మల్లిశ్వరి, సుధారాణి, మురళిధర్, పరమేశ్, అజయ్‌రాథోడ్, సురేశ్, లక్ష్మ ణ్, కరాటే మాస్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలను అణచివేస్తే సహించం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మాదిగలను అణచివేతకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణదండోరా తిరుగుబాటు యాత్ర చేస్తామని తెలంగాణ దండోరా రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరిరాములు అన్నారు. మండలకేం ద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో తెలంగాణ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు మాదిగ అధ్యక్షతన మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణదండోరా వ్యవస్థాపక అధ్య క్షులు మీసాలరాము ఆదేశాలమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుండటంతో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు పార్లమెంట్ స్థానాలకుగాను ఒక్కస్థానంకూడా మదిగలకు ఇవ్వలేదని కంటోన్మెంట్ జరిగే ఉప ఎన్నికల్లో మాదిగలకు ఇవ్వకుండా మోసం చేసింద న్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్, బిజెపిపార్టీలు భారత రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచనలో ఉన్నాయికాబట్టి ఆలోచించి ఓటువేయాలన్నారు.

## జనజాతర సభలో నాయకులు



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** నాగర్‌క ర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ర్యాలీతో నామినేషన్ దాఖలుచేసి అనంతరం ఏర్పాటు చేసిన జనజాతర సభకు మాజీస ర్పంచ్ బ్యంగి ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి, సురేందర్‌రెడ్డిలు జనజాతర సిఎం రేవంత్‌రెడ్డి సభలో పాల్గొన్నారు.



**వీపనగండ్ల...**

ప్రజాపక్షం / వీపనగండ్ల : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లిలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు భారీగా తరలివెల్లారు. వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నాయకులు,కార్యకర్తలు భీమా వ్యక్తం చేశారు.

## ఎపి ఇంటెలిజెన్స్ డిజి, విజయవాడ సిపిపై ఇసి బదిలీ వేటు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కీలక అధికారులపై ఇసి కొరడా ఝుళిపి స్తోంది. తాజాగా ఇద్దరు సీనియర్ ఐపిఎస్ అధికారులపై బదిలీ వేటు వేసింది. ఎపి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులును బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అలాగే విజయవాడ సిపి కాంతి రాణా టాటాపై బదిలీ వేటు వేస్తూ ఆదేశాలు ఇచ్చింది. తక్షణం వారిని విధుల నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ, ఇంటెలిజెన్స్ డీజీ, ఎస్పీ లకు ఎన్నికల తో సంబంధం లేని విధులు అప్పగించాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల్లో గా వారి స్థానాల్లో అధికా రులను నియమించేందుకు వీలుగా ముగ్గురేసి చొప్పున అధికారుల పేర్లు తో కూడిన ప్యానెల్ నూ పంపాలని సూచించింది. సదరు అధికారుల వార్షిక పనితీరు నివేదిక ఆధారంగా పేర్లు సూచించాలని స్పష్టం చేసింది. విధులు నుంచి వైదొలిగే సమయంలో దిగువ ర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్ప గించాలని పీఎస్సార్ ఆంజనేయులు, సీపీ కాంతి రాణాను ఆదేశించింది.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ గండి మైసమ్మ, సారెగూడెం, గాగిలాపూర్ లలో ఇటీవలే యదేచగా మున్సిపల్ చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణలను షెడ్లను మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో టిపిఎస్ అధికారి సంజూన కూల్చివేతలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలను కచ్చితంగా కూల్చివేస్తామని తమ దృష్టికి వచ్చిన ఏ అక్రమాన్ని వదలబోమని మున్సిపల్ అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులు తెలిపారు.

## మల్కాజిగిరి ఎంపి స్థానానికి మరో 12 నామినేషన్లు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** మంగళవారం మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థులుగా పోటీ చేసేందుకు మరో 12 నామినేషన్లు దాఖలయ్యాయి. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పట్నం సునీత రెడ్డి రెండు సెట్లు , అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడ్ సత్యం రెండు సెట్లు, రాష్ట్రీయ మానవ పార్టీ అభ్యర్థిగా కె.వి. గీత కుమారి, విడుతలై చిరుతాయిగల్ కట్స్ అభ్యర్థిగా మంచిని ఆంజనేయులు, రెండు సెట్లు, శ్రమజీవి పార్టీ అభ్యర్థిగా జక్కుల నర్సింలు, రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా కొండా అప్పారావు రెండు సెట్లు, బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా కె.పి. విజయ కుమార్, ఆంబేడ్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా చేవూరి రాజు, స్వతంత్ర అభ్యర్థులుగా తల్లాడ వెంకటేశ్వర్లు, గంటా చరిత రావు, దొంతుల భిక్షపతి, ముస్తాల రామచంద్రంలు నామినేషన్లు దాఖలు ఎన్నికల అధికారి గౌతం తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌లో హనుమాన్ విజయోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట :** హనుమాన్ విజయోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ నందు నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ, పంచేంద్రియాలను మన వశమైనప్పుడు ఎటువంటి సమస్యనైనా తమ బుద్ధితో పరిష్కరించవచ్చునని తెలియజేసిన మహాబలశాలి హనుమంతుడన్నారు. జగద్గిరిగుట్ట లో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ జగన్, వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, మారయ్య, మనోజ్, వేణు, గిరి, గణేష్, సంతోష్, ప్రభాకర్, రాజు, విగ్నేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వెంకట్రాం రెడ్డి నగర్ లో రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ నందు పలు కాలనీలకు చెందిన యువత (గాంధీనగర్, వెంకటరామిరెడ్డి నగర్, నందనగర్, మారుతి నగర్, విజయనగర్ కాలనీ) ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద , స్థానిక కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై రాలిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్దా లక్ష్మీనాథ్, సంక్షేమ సంఘం సభ్యులు కార్తీక్ గౌడ్, బాలు నేత, అంజి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని ఎనిమిది డివిజన్‌లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హనుమాన్, రామాలయాలలో యువకులు, పలు పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. యువకులు పెద్దఎత్తున హనుమాన్ శోభయాత్రలో భాగంగా ద్విచక్ర వాహనాల పై పుర వీధులలో తిరుగుతూ జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్‌లో యువకులు నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రను కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్ జెండా ఊపి ప్రారంభించారు. నిజాంపేట్ అభయాంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. బాచుపల్లి కౌసల్య కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. కొలను శ్రీనివాస్ రెడ్డి, ఆగం పాండు, ఆగం రాజు మాట్లాడుతూ శ్రీరామున్ని, హనుమంతున్ని భక్తి శ్రద్ధలతో కొలిస్తే మంచి జరుగుతుందని అన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సమీకృత కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ రెవెన్యూ గ్రామ పంచాయతీ దృష్టికి వచ్చిన బాల్య వివాహాలను ఆపాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. పూజారులు ,పాస్టర్స్ ,ఖాజీలు ,మొదటగా మీ దగ్గరికి వచ్చి పెళ్లి ముహర్తం కోసం తేదీ ఫిక్స్ చేయమని అడగడానికి వచ్చినప్పుడు అప్పుడే మీరు వాళ్ల అమ్మాయిది ,అబ్బాయిది డేట్ ఆఫబర్త్ సర్టిఫికెట్ తీసుకురమ్మని అడగాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిది. అబ్బాయిది 21సంవత్సరాలు నిండిన వారికి పెళ్లి చేయాలి, తప్పకుండా మీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అన్నారు. బాల్యవివాహాలను పోత్సహించే వారినివిడిచి పెట్టేది లేదని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టకి వస్తే సంబందించిన శాఖకు సమాచారం ఇవ్వలన్నారు. సమావేశంలో విశు సంక్షేమ అధికారి పద్మజ్యోతి తదితరులు పాల్గోన్నారు.

## కన్నుల పండవగా శ్రీవారి కల్యాణం

**ప్రజాపక్షం/బంట్వారం :** తోర్మామిడి గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం మంగళవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో ఉన్న తోర్మామిడి గ్రామంలో కోలువుదిరిన శ్రీ బాలజీ బ్రహ్మోత్సవాలు పురస్కరించుకోని శ్రీవారి కళ్యాణం ఎంతో వైభవంగా కన్నుల పండగగా నిర్వహించడం జరిగింది. శ్రీవారి కళ్యాణం తిలకించడాని భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు. అనంతరం ఆయలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కర్యక్రమం చేపట్టారు. రాత్రి స్వామి వారి రథోత్సవాన్ని కన్నుల విందుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సలహాదారులుగా కరుణా గోపాల్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సలహాదారులుగా ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలు వి.కరుణ గోపాల్‌ను ఆహ్వానించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సి), ఢిల్లీ, హైదరాబాద్ ఐఐటిలు, ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ (యుఎస్ఎ) వంటి విద్యా సంస్థల కన్సార్టియం ఆధ్వర్యంలో ఐఐటి కాన్పూర్‌లోని సుస్థిర నగరాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)కి సలహాదారులుగా ఈ ఆహ్వానం అందింది. సుమారు 14 దేశాలు తమ స్మార్ట్ డెవలప్‌మెంట్ ప్రయత్నాలను మెరుగుపరుచుకునేందుకు కరుణ గోపాల్‌ను ఆహ్వానించాయి. భారత్‌లో '100 స్మార్ట్ సిటీస్ మిషన్' రూపకల్పన అయిన ఇండియా టెక్నాలజీ రోడ్‌మ్యాప్ 2047కి ఆమె సహకరించారు. గతంలో ఆమె వరల్డ్ బ్యాంక్, డిఎఫ్ఐడి, యుఎస్ఎఐడి, ఎడిబిలకు అర్బన్ ఎక్స్‌పర్ట్‌గా పనిచేశారు.

# మతతత్వ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

భీమ్ భరత్

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** పదేళ్లలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ నేతలు ప్రజలను మోసం చేశారని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ విమర్శలు చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ముబారక్ పూర్, గంగ్యాడ, గుబ్బడిపత్తే పూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణను సర్వనాశనం చేసిన బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చా రు. కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం మనుగడ కోల్పోతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటిస్తే తప్పదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్యం నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ, మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంక





టరెడ్డి, కొండల్ యాదవ్, ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ ,సంజీవరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,గోపాలకృష్ణ, వెంకట్ ,మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, బీసీ బ్లాక్ కన్వీనర్ వెన్నెల, నాగమణి, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌ను వీడి... హస్తం గూటికి

నవాబుపేట మండలంలోని గుబ్బడి ఫత్తెపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు గ్రామ కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు గ్రామస్తులు అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల ఇంచార్జి పామేనా భీంభరత్ వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చింపుల సత్యనారాయణ, మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్‌రెడ్డి, కొండల్ యాదవ్, శివప్రసాద్, సంజీవ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ ఇక్బాల్, ప్రభావతి ఆనందం, వెన్నెల. గోపాల కృష్ణ, ఉపేందర్ రెడ్డి,వెంకట్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రావొద్దు

**ప్రజాపక్షం/బంట్వారం :** బంట్వారం మండల కేంద్రంలో మంగళవారం మండల అధ్యక్షులు ప్రభాకర్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అయా గ్రామాలలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలకు మంచినీటి సమస్యలు రాకుండా చుడాలని తెలిపారు. ఎంపిడిఓ రాములు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసి కమిటి రద్దు చేయబడిందని దాని స్థానంలో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రైమరి హెల్త్ సెంటర్‌కు ప్రభుత్వం నుంచి వచ్చిన డౌలఫ్ మెంట్ ఫండ్స్‌ను కమికి ఎలాం టి సమాచారం ఇవ్వకుండా నిధులను ఎలా వెనక్కి పంపుతారని ఎంపిటిసి శ్రీకాంత్ సభ దృష్టి తీసురావడంతో మెడికల్ ఆఫీసర్ మానస మాట్లాడుతూ 1.20 లక్షల రూ.లు వచ్చింది వస్తవమేనని...వెనక్కి వెళ్లిన విషమం తమకు కూడా తెలియదన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీకాంత్‌రెడ్డి, మండల పరిషత్తు అధికారి రాములు, సుపర్నిడెంట్ సుషిల్ కూమార్ షిండే, మండల విద్యాధికారి చంద్రప్ప, ఎపిఓ సుధకార్, జుసియర్ అసిస్టేంట్ షఫీ, అయా గ్రామాల ప్రత్యేక అధికారులు పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## 25నుండి ఓటర్ స్లిప్స్ పంపిణీ

అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** ఈ నెల 25నుండి వికారాబాద్ నియోజకవర్గంలోని పనిచేసే సెల్కక్టర్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , ఈ సందర్భంగా మాట్లాడుతూ ,ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ పంచడంతోపాటు ఓటర్ గైడ్ ను కూడా అందించాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి 284 పోలింగ్ కేంద్రాలలో 1136 సిబ్బందితో విదులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో బాగంగా 26మంది సెక్టోరల్ అధికారులను నయమించడం జరిగిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు గ్రామాల్లో మున్సిపాలిటీలలో పోలింగ్ కేంద్రాలను క్షత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకూనేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్‌జిఎస్ పనుల పూర్తికి చర్యలు

కలెక్టర్ నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో ఎన్ఆర్‌జిఎస్ పనులలో జాప్యం జరుగకుండా లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రోజుకు ఒక లక్షా యాభై వేల వరకు లేబర్ సమీకరణ జరగాలని ,ఎంపిడిఓలు ,ఎంపిఓలు ప్రతి రోజు మీ పరిదిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని ,గ్రామాలలో రైతులు పొలాలకు వెళ్ళే రోడ్డు పనులు రైతులతో సమన్వయ పరుచుకొని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ,గ్రామాలలో భూమి చదును చేయడం ముళ్ల పొదలు తొలగించడం ,గ్రామ పరిశుభ్రత ,త్రాగునీరు విద్యుత్ ,వీది లైట్లు ,నర్సరీ ,హరితహరం మొదలైన గ్రామ సమస్యలపై సమావేశలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించే విదంగా ముందుకు వెళ్ళాలని అన్నారు. గ్రామాలలో గ్రామా ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రామ స్తాయిలో పరిపాలన పరంగా పనులు చేయాల్సిన బాద్యత మీపై ఉందని అన్నారు. ఎన్ఆర్‌జిఎస్ పనుల్లో తక్కువ ఉన్న గ్రామలపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.



### ఓటరు జాబితాలు పెండింగ్ లేకుండా చూడాలి

అసిస్టెంట్ ,రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు ,ఎన్నికల విభాగం సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 12 డిక్లియర్ చేసి ,మండల పరిధిలో రిపోర్ట్ ఏంఆర్ఓలు చెక్ చేసి పంపించాలన్నారు. ఎక్కడ ఎంసిసివాయి లేషన్ ఉండరాదని ,ఆథరైజేడ్ వెహికిల్ ,లౌడ్ స్పీకర్ లకు ఎప్పటికప్పుడు పర్మిషన్ ఇచ్చుకుంటూ మానిటర్ చేయాలని అదేశించారు. వికారాబాద్ 10,494, తాండూర్ 19,199, కొడంగల్ 17,738 , పరిగి18,523 మొత్తం జిల్లాలో 65954 ఎఫక్ కార్డ్సు వచ్చాయని పోస్టల్ శాఖతో కోఆర్డినేట చేసుకుంటూ మూడురోజుల్లో సంబందిత ఓటరుకు అందే విధంగా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో అదనుపు కలెక్టర్లు లింగ్యానాయక్ , రాహుల్ శర్మ, ఆర్డిఓలు శ్రీనివాస్‌రావు, వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కిషన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు పని చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కౌసల్య కాలనీకి చెందిన పలువురు యువకులు, కార్యకర్తలు ఒకటవ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని అందుకోసం అహర్నిశలు పని చేయాలని సూచించారు. నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేదలందరికి అందాలని, చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీలో చేరుతున్న



వారంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.మల్లారెడ్డి, కొల్లి మాధవి, ఉదయ్ కిరన్, ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పేరుతో బిజెపికి ప్రచారం

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** ఆయుష్మాన్ భారత్ పథాకానికి సంబంధించిన " ఆభా" కార్డులను నమోదు చేయాలంటూ ఆశా వర్కర్లపై జిల్లా అధికారులు ఒత్తిడి తేవడం ద్వారా పరోక్షంగా బిజెపి పార్టీకి ఎన్నికల్లో మద్దతునిస్తున్నారంటూ సిఐటియు తెలంగాణా రాష్ట్ర కమిటీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ ఆరోపించారు. ఆరోగ్యం సదుపాయాన్ని అంద చేసే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అనేక సంవత్సరాల క్రితమే ప్రవేశ పెట్టినప్పటికి ఇంత కాలం దానికి సంబంధించిన ఆభా కార్డుల నమోదు గురించి పట్టించుకోని అధికారులు పార్లమెంటు ఎన్నికల సమయంలోనే గుర్తుకు వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. ఆభా కార్డుల ద్వారా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లభించటం లేదని, ఏ ఆస్పత్రికి వెళ్లినా వాటికి చెల్లుబాటు లేదని తిప్పి పంపిస్తున్నారన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు సమస్యలు పరిష్కరించక పోగా అధికారులు రోజు రోజుకు పని భారాన్ని పెంచుతున్నారన్నారు.

## బురదమయంగా రోడ్లు



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్లు బురద మాయంగా మారిన సంఘటన దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేట్ లో చోటుచేసుకుంది బౌరంపేట్ నుండి శంబిపూర్ మల్లంపేట్ గ్రామాలకు ఇదేదారి ప్రధాన దారి అవ్వడం పూర్తిగా గుంతలు ఏర్పడి పాదాచారులకు వాహనదారులకు రోడ్డు మార్గాన వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గత కొన్నాళ్ళుగా ఈ దారి ఇదే విధంగా ఉందని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులు కూడా చొరవ తీసుకోకుండా చూస్తూ ఉండడం సరేనా దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా చేతులెత్తేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సరైన రోడ్డును ఏర్పాటు చేయకుండా కాలయాపన చేయడంలోని ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలి. దుండిగల్ మున్సిపల్ ఉన్నతాధికారులు నాయకులు నేటికైనా చొరవ తీసుకొని రోడ్డును వేయాలని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యమకారులను వదిలేసిన చరిత్ర కెసిఆర్‌ది

వజ్రేష్ యాదవ్

**ప్రజాపక్షం/బోడుప్పల్:** తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సేవలను వాడుకుని వదిలేసిన చరిత్ర కెసిఆర్‌ది అని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ సక్రూ నాయక్, ఫిర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ అమర్‌సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ సక్రూ నాయక్ రాష్ట్రంలోని బంజారా జాతిని ఏకతాటిపైకి తేవడానికి జాగృతిని ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలు చేశారని వారు గుర్తు చేశారు. అలాగే గిరిజన జాగృతి రాష్ట్ర



అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, మేడిపల్లి సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేశారు. ఈ సందర్భంగా ఇస్లావత్ సక్రూ నాయక్‌ను పలువురు కాంగ్రెస్ నేతలు అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు అమర్ సింగ్, భీంరెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజి రెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్, దర్గా దయాకర్‌రెడ్డి, కంది రంజిత్‌కుమార్ రెడ్డి, దేశగోని శ్రీనివాస్‌గౌడ్, పాశం రాజు, శరత్ గౌడ్ పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

చామకూర మల్లారెడ్డి

**ప్రజాపక్షం/బోడుప్పల్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పడకేసాయని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయనందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని అన్నారు. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశానుసారం మేడిపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష, కార్యదర్శులును మల్లారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను దారుణంగా మోసం చేసిందని అన్నారు. ఆ హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు అయోమయంలో పడ్డారన్నారు. గత కెసిఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు జరిగాయని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్దులకు, వికలాంగులకు ఫించన్, కెసిఆర్ కిట్, ఐటి పారిశ్రామిక రంగాలలో గణనీయమైన అభివృద్ధి, మిషన్ కాకతీయ, భగీరథ, తదితర పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. వృద్ధులకు పింఛన్లు లేవని, గతంలో ఇచ్చిన ఫించన్లు




కూడా అందించడం లేదని తెలిపారు. అందుకే ప్రజలు ఇప్పుడిప్పుడే యు టర్న్ తీసుకుంటున్నారని తెలిపారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపి గెలిచిన తర్వాత ఒక్కసారి కూడా ప్రజలకు కనిపించలేదని, ఇప్పుడు మరో కాంగ్రెస్ అభ్యర్థి హెలికాప్టర్ వేసుకుని హలో అంటూ వస్తున్నారని, తిరిగి బై బై చెప్పి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. స్థానికంగా అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. మేయర్ జక్క వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 24న జరిగే మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పాల్గొంటారని తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా నెరవేరుస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాల్తూరి మహేష్, కొడె పోచయ్య, మధుసూదన్‌రెడ్డి, ఏంపల్లి అనంత్‌రెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి, బండి సతీష్‌గౌడ్, కుర్ర శ్రీకాంత్‌గౌడ్, ఏనుగు మనోరంజన్‌రెడ్డి, బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు నిర్మల పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం : వివేకానంద



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. ఇప్పటికే మల్కాజ్గిరి నియోజకవర్గంలోని దాదాపు అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని, ఎంపీ కూడా బిఆర్ఎస్ పార్టీ నుంచి ఉన్నట్లయితే మరింత వేగంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ మారయ్య, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, హజరత్ అలీ, శ్రీను, పాపులు గౌడ్, రాములు, మల్లారెడ్డి, నర్సింగ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## స్టొయినిస్ శతకం.. చెన్నైపై లక్నో విజయం



**చెన్నై:** ఐపిఎల్ 2024లో లక్నో ఐదో విజయాన్ని నమోదు చేసింది. చెన్నైతో ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో గెలిచింది. 211 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో 19.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. లక్నో బ్యాటర్లలో మార్కస్ స్టొయినిస్ (124*; 63 బంతుల్లో) శతకంతో అదరగొట్టాడు. పూరన్ (34; 14 బంతుల్లో), దీపక్ హూడా (17*; 6 బంతుల్లో) చెలరేగి ఆడారు. చెన్నై బౌలర్లలో పతిరన 2, ముస్తాఫిజుర్ రెహ్మాన్ 1, దీపక్ చాహర్ 1 వికెట్ తీశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 210 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (108*), శివం దుబే (66) చెలరేగి ఆడారు. లక్నో బౌలర్లలో హెన్రీ, మోసిన్ ఖాన్, యశ్ ఠాకూర్ తలో వికెట్ తీశారు.

## ప్లే ఆఫ్స్ చేరాలంటే... అన్నీ గెలవాల్సిందే...

**ముంబయి :** ఐపిఎల్ 17 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ ఆటతీరు అంతంత మాత్రంగా ఉంది. సీనియర్ ప్లేయర్లు, దూకుడుగా ఆడే యంగ్‌స్టర్స్ అంతా కూడా ఈ సీజన్‌లో పేలవ ఫామ్‌ను కనబరుస్తున్నారు. సోమవారం రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ ఈ జట్టు గట్టు ఎక్కలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 9 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. అయితే ఇదే లక్ష్యాన్ని రాజస్థాన్ ఒకే వికెట్ కోల్పోయి 18.4 ఓవర్లలో ఛేదించింది. ఇదిలా ఉండగా, ఈ తాజాగా ఓటమి వల్ల ప్లే ఆఫ్స్‌లో తమ అవకాశాలను మరింత క్లిష్టం చేసుకుంది ముంబయి జట్టు. ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన హార్దిక్ సేన అందులో మూడింట మాత్రమే గెలుపొందింది. పాయింట్స్ ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే ఈ సీజన్‌లో ముంబయి మరో 6 మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. దీంతో ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ ఆరు మ్యాచ్‌ల ఆ జట్టుకు కీలకం కానుంది. అన్నింటిలోనూ గెలవాల్సిందే. ఒక్క మ్యాచ్‌లో ఓడినా కూడా రన్‌రేట్‌లో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కానీ ప్లేఆఫ్స్ ఛాన్స్ ఉంది. కానీ రెండింట్లో ఓడితే మాత్రం ఇక ప్లేఆఫ్స్ ఆశలు వదులుకోవాల్సిందే.

## సగం పూర్తి.. టాప్‌లో రాజస్థాన్

**ముంబయి :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తూ, ప్రతి మ్యాచ్‌కు ఉత్కంఠ పెంచుతూ సాగుతోంది. అప్పుడే లీగ్‌లో 39 మ్యాచ్‌లు పూర్తయిపోయాయి. ప్రస్తుత సీజన్‌లో లీగ్ దశలోనే 70 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అదనంగా క్వాలిఫయర్స్, ఎలిమినేటర్, ఫైనల్స్ ఉన్నాయి. లీగ్‌లో దాదాపు సగానికి పైగా మ్యాచ్‌లు పూర్తయినా ఇప్పటికీ ప్లేఆఫ్స్ ఆడే టీమ్‌లపై స్పష్టమైన అవగాహన రాలేదు.

**ఏ టీమ్ ఎక్కడుంది? :** అయితే ప్రస్తుతం పాయింట్స్ □యింట్స్ పరిశీలిస్తే ప్లే ఆఫ్స్ బెర్తులపై ఓ అవగాహనకు రావచ్చు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ 14 పాయింట్లతో టాప్ పొజిషన్‌లో ఉంది. ఆర్ఆర్ ఆడిన 8 మ్యాచ్‌లలో ఏకంగా 7 విజయాలు అందుకుంది. తర్వాత 10 పాయింట్లతో కోల్‌కతా నైట్ రైడర్స్ రెండో స్థానంలో ఉంది. కెకెఆర్ ఆడిన 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు అందుకుంది. కెకెఆర్‌తో సమానంగా సన్‌రైజర్స్ కూడా 10 పాయింట్లు సాధించినా, నెట్ రన్‌రేటు తక్కువగా ఉండటంతో మూడో పొజిషన్‌లో ఉంది. సన్‌రైజర్స్ కూడా 7 మ్యాచ్‌లలో 5 నెగ్గింది. చెన్నై సూపర్ కింగ్స్ 8 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. సిఎస్‌కె 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు అందుకుంది. లక్నో కూడా చెన్నైతో సమానమే అయినా నెట్ రన్ రేటుతో ఐదో స్థానానికి పరిమితం అయింది.



**ప్రధాన పోరు వీరి మధ్యే :** ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం రాజస్థాన్, కోల్‌కతా, సన్‌రైజర్స్, చెన్నై, లక్నో మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశం ఉంది. ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటే గుజరాత్, ముంబయి, ఢిల్లీల్లో ఏదో ఒక జట్టు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌కి పోటీ పడవచ్చు. గుజరాత్ 8 మ్యాచ్‌లలో 4 విజయాలతో 8 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. ముంబయి 8 మ్యాచ్‌లలో 3 గెలుపులతో, 6 పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది. ఢిల్లీ 8 గేమ్‌లలో 3 విజయాలతో 6 పాయింట్లతో ఎనిమిదో పొజిషన్‌లో ఉంది. ఈ సీజన్ లీగ్ దశలో ఇంకా 32 మ్యాచ్‌లు మిగిలున్నాయి. పాయింట్స్ 9వ స్థానంలో పంజాబ్ కింగ్స్, పదో స్థానంలో ఆర్‌సిబి ఉన్నాయి. ఈ రెండు టీమ్‌లకు దాదాపు ప్లేఆఫ్స్ అవకాశం లేనట్లు భావించవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరికొన్ని మ్యాచ్‌లు పూర్తయితే ప్లే ఆఫ్స్ బెర్తులపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**ఆరెంజ్, పర్పుల్ క్యాప్ ఎవరివి?**

ఇప్పటికి బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇండివిద్యువల్ ప్లేయర్‌ల పర్ఫార్మెన్స్‌లో కోహ్లి, బుమ్రా టాప్‌లో ఉన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనర్ విరాట్ ఈ సీజన్‌లో ఇప్పటివరకు 8 మ్యాచ్‌లలో 63.17 యావరేజ్‌తో 379 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా కొనసాగుతున్నాడు. ముంబయి ఇండియన్స్ స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 8 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ బౌలర్ హర్షల్ పటేల్ కూడా 13 వికెట్లతో బుమ్రాతో సమంగా ఉన్నాడు. ఇద్దరూ పర్పుల్ క్యాప్ షేర్ చేసుకుంటున్నారు.



## 'రామయ్య వస్తావయ్యా': దిల్ రాజు అప్పటి కామెంట్స్ వైరల్

గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో 2013లో తెరకెక్కిన మూవీ రామయ్య వస్తావయ్యా. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించగా సమంత, శృతి హాసన్ హీరోయిన్స్‌గా నటించారు. అయితే అప్పట్లో మంచి అంచనాలతో రిలీజ్ అయిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయం అందుకుంది. ఇక తాజాగా ఈ మూవీ గురించిన ఒక ఇంటర్వ్యూలో భాగంగా కెమెరా మ్యాన్ చోట కె నాయుడు మాట్లాడుతూ, అప్పట్లో రామయ్య వస్తావయ్యా విషయమై నేను హరీష్‌కి కొన్ని సలహాలిచ్చాను, కానీ అవి అతడు వినలేదు, అందుకే అతడి ఆలోచననే అనుసరించి తీసాము అని అన్నారు. అనంతరం దీనిపై స్పందించిన హరీష్ శంకర్ ఒకింత ఘాటుగా చోటా కె నాయుడుకి ప్రెస్ నోట్ ద్వారా రిప్లై ఇచ్చారు. కాగా ఇప్పుడు వీరిద్దరి టాపిక్ ట్రెండ్ అవుతుండడంతో ఈ మూవీ విషయమై గతంలో నిర్మాత దిల్ రాజు చెప్పిన మాటలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా తాము రామయ్య వస్తావయ్యా కోసం ముందుగా అనుకున్న కథ వేరని, అయితే అప్పట్లో ప్రభాస్ గారి రెబల్ రిలీజ్ కారణంగా తమ మూవీ కథ మార్చాల్సి వచ్చిందని, కాగా అది ఆడియన్స్‌కి రీచ్ కాకపోవడంతో మూవీ ఫ్లాప్ అయిందని చెప్పుకొచ్చారు. మొత్తంగా ఎన్టీఆర్ కెరీర్‌లో అప్పటి ఈ ఫ్లాప్ మూవీ టాపిక్ ప్రస్తుతం ప్రచారం అవుతోంది.

# రీల్



## దర్శకుల అసోసియేషన్‌కు ప్రభాస్ విరాళం

ప్రస్తుతం పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాల అప్డేట్స్ కోసం ఓ పక్క అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభాస్ హీరోగానే కాకుండా ఓ వ్యక్తిగా కూడా ఎందరో అభిమానాన్ని చూరగొన్నాడు. అలా ఇప్పుడు వరకు ప్రభాస్ ఎన్నో విరాళాలు కూడా అందించగా మరోసారి తన పెద్ద మనసు డార్లింగ్ చాటుకున్నాడు. ఇటీవల మన తెలుగు సినిమా దర్శకుల అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గుడుంబా శంకర్ దర్శకుడు వీర శంకర్ ఎంపిక అయ్యిన సంగతి తెలిసిందే. మరి తాజాగా తాను సహా ప్రస్తుత స్టార్ దర్శకులు అంతా కలిసిన మీటప్‌లో స్వయంగా వీర శంకర్ తెలిపారు. ప్రభాస్ 35 లక్షల విరాళాన్ని తమ అసోసియేషన్‌కి అందించారు అని అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా తెలిపారు. దీనితో మరోసారి ప్రభాస్‌కి మన తెలుగు సినిమా పట్ల తెలుగు దర్శకుల పట్ల ఉన్న మక్కువ నిరూపితం అయ్యింది అని చెప్పాలి. ఇక ప్రస్తుతం ప్రభాస్ నటించిన కల్కి 2898ఎడి రిలీజ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## రోజుకు రెండు కోట్లు ఇవ్వడానికైనా రెడీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రస్తుతం పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమాలు అన్నీ పవన్ ఎన్నికలు అయ్యిన తర్వాత మళ్ళీ రీ స్టార్ట్ కానున్నాయి. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి డిమాండ్ ఉన్న హీరోస్ లో పవన్ కళ్యాణ్ కూడా ఒకరు. రోజుకు రెండు 2 కోట్ల రెమ్యునరేషన్ అయినా కూడా ఇచ్చేందుకు ఇప్పుడు నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. దీనితో పవన్ పారితోషికం మన తెలుగులో అత్యధిక మొత్తంలో తీసుకుంటున్న అతి కొద్ది మంది హీరోస్ లో తాను ఒకడిగా నిలిచారు. అయితే పవన్ కళ్యాణ్ గడిచిన ఐదేళ్లలో ఎంత సంపాదించారు? ఎంత పన్ను రూపంలో చెల్లించారు అనేది ఇప్పుడు రివీల్ అయ్యింది. అయితే పవన్ గత 5 ఏళ్లలో 114.76 కోట్ల రూపాయలు సంపాదించినట్టుగా తన పి ఆర్ టీం నుంచి అప్డేట్ బయటకి వచ్చింది. ఇక ఈ ఐదేళ్లలో మొత్తం 73.92 కోట్ల రూపాయలు పన్నులు చెల్లించగా 20 కోట్లకి పైగా మొత్తం విరాళాలు అందించినట్టుగా తెలిపారు. ఇక వీటితో పాటుగా పవన్ కి వివిధ బ్యాంకుల నుంచి అలాగే కొందరు వ్యక్తుల నుంచి అప్పులు 64.26 కోట్లు రూపాయలు అప్పులు ఉన్నాయట. సో ఈ ఐదేళ్లలో పవన్ కళ్యాణ్ పొందిన, వెచ్చించిన లెక్కలు ఇలా ఉన్నాయి. బహుశా ఈ సంపాదనలో ఓజి, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల నిర్మాతల నుంచే ఈ కొన్ని నెలల్లోనే ఎక్కువ వచ్చి ఉండొచ్చు. లేకపోతే ఈ 114 కోట్ల కంటే తక్కువే ఉండేది ఏమో..

## రెండు హెలికాప్టర్లు ఢీ: 10మంది దుర్మరణం

**కౌలాలంపూర్:** మలేసియాలో నౌకదళం విన్యాసాలు చేస్తున్న వేళ అపశృతి చోటుచేసుకుంది. రెండు హెలికాప్టర్లు గగనతలంలో ఢీకొన్న ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. నావికాదళం విన్యాసాలు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ దశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మలేసియాలో ఏప్రిల్ 26న రాయల్ మలేసియన్ నేవీ దినోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా పెరక్‌లోని లుమత్ ప్రాంతంలో రిహార్సల్స్ నిర్వహించారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం విన్యాసాల కోసం గాల్లోకి ఎగిరిన రెండు హెలికాప్టర్లు కొద్ది క్షణాలకే ప్రమాదవశాత్తూ ఢీకొని కుప్పకూలాయి. వీటిల్లో ఒకటి విన్యాసాలు జరుగుతున్న ప్రాంతానికి పక్కనే ఉన్న స్థానిక స్టేడియంలో కూలిపోగా మరొకటి స్విమ్మింగ్‌పూల్‌లో పడిపోయింది. ఈ ప్రమాదంలో రెండు హెలికాప్టర్లలో ఉన్న 10 మంది సిబ్బంది దుర్మరణం చెందారు. వీరిలో ఇద్దరు లెఫ్టినెంట్ కమాండర్లు ఉన్నారు. హెలికాప్టర్లు కూలుతున్న దశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే ఈ ఘటనపై దర్యాప్తును ప్రారంభిస్తామని మలేసియా నౌకదళం పేర్కొంది. ఏడబ్ల్యూ 139 మారిటైమ్ ఆపరేషన్ హెలికాప్టర్‌లో ఏడుగురు సిబ్బంది ఉన్నారు. దీనిని ఇటాలియన్ డిఫెన్స్ కాంట్రాక్టర్ లియోనార్డో అనుబంధ సంస్థ అగస్టా వెస్ట్ ల్యాండ్ తయారు చేసింది. మరొకటి యూరోపియన్ మల్టినేషన్ డిఫెన్స్ ఎయిర్ బస్ తయారు చేసిన తేలికపాటి విమానం ఫెన్నెక్ లో మరో ముగ్గురు సిబ్బంది ఉన్నారు. రెండు హెలికాప్టర్లలో ఉన్న సిబ్బంది మొత్తం మరణించారు. సిబ్బందిని గుర్తించేందుకు వారి అవశేషాలను ఆస్పత్రికి తరలించినట్లు నౌకదళం తెలిపింది. ఇటీవల జపాన్‌లో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకున్న సంగతి విదితమే. గత శనివారం అర్ధరాత్రి ప్రత్యేక శిక్షణ నిమిత్తం వెళ్లిన రెండు నౌకాదళ హెలికాప్టర్‌లు ఢీకొని సముద్రంలో కుప్పకూలగా...ఆ ప్రమాదంలో ఒకరు మతిచెందారు. మరో ఏడుగురు గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు.

## గోడల్లో దాచిన సంపదను ఎక్స్‌రేతో వెతుకుతారు

కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై ప్రధాని మోదీ విచిత్ర భాష్యం

**జైపూర్ :** 'సంపద సర్వే చేస్తామని వారి (కాంగ్రెస్) మ్యానిఫెస్టోలో రాసారు. సంపద ఎక్స్ రే తీస్తామని వాళ్ళ నాయకుడు(రాహుల్ గాంధీ) చేస్తున్న ప్రసంగాలలో చెబుతున్నాడు. అంటే ఏదైనా బాక్సులలోనో లేదా గోడల్లోనే దాచినట్లయితే, వాటిని ఎక్స్ రే ద్వారా వెతుకుతారు. తరువాత మీ సంపదనంతా గుర్తించి, అందులో ఉండాల్సిన దానికంటే ఎక్కువ ఉంటే వాటిని ప్రజలకు పంచుతార'ని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థానలోని టోంక్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ప్రజల సంపదను కాంగ్రెస్ లాగేసుకుంటుందని, వాటిని ఎంపిక చేసిన వారికి పంచుతుందని ఆరోపించారు. రాజస్థాన్‌లో ఓటు బ్యాంకు రాజకీయాలు, సంతుష్టీకరణ రాజకీయాల గురించి తాను చేసిన ప్రసంగంపై కాంగ్రెస్, ఇండియా కూటమికి ఆగ్రహం తెప్పించిందన్నారు. తాను దేశం ఎదుట వాస్తవాలను ఉంచుతున్నానని, మీ సంపదను గుంజుకునేందుకు కాంగ్రెస్ భారీ కుట్ర చేస్తోందని, వాటిని ఎంపిక చేసిన ప్రజలకు పంచుతారని మోదీ అన్నారు. దళితులు, ఆదివాసీల రిజర్వేషన్‌లు ఎన్నటికీ ఆగిపోవని, లేదా మతం పేరుతో వాటిని విభజించేందుకు అనుమతించబోని, ఇది మోదీ గ్యారంటీ అని అన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ సంతుష్టీకరణ, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని, 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్‌లను తగ్గించి, ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చారని మోదీ ఆరోపించారు. 2011లో దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందన్నారు. మస్లింలకు రిజర్వేషన్‌లు కల్పించేందుకు దళితులు, వెనుకబడిన కులాల రిజర్వేషన్‌లను విభజిస్తామని కాంగ్రెస్ ప్రకటించగలదా? అని ప్రశ్నించారు.

## బిజెపి నేతల ప్రసంగాల్లోనే ఓటమి భయాలు

**ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్**



**అలీగఢ్ :** ప్రజల ఆస్తులను తిరిగి పంచాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ స్పందించారు. బిజెపి నేతల ప్రసంగాలను బట్టి ఎన్నికల ఫలితాల పోకడలు కనిపిస్తున్నాయన్నారు. ఎన్నికల అనంతరం ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడితే పేదలకు ప్రస్తుతం ఇస్తున్న రేషన్ అందడమే కాకుండా పౌష్టికాహారం అందజేస్తామన్నారు. మంగళవారం అలీగఢ్, హత్రాస్‌లో ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ర్యాలీని ఉద్దేశించి అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. ఎన్నికల ట్రెండ్‌లు తరువాత వచ్చినప్పటికీ, ఇప్పుడు మీరు ఢిల్లీ ప్రజలు (పిఎం), లక్నో ప్రజల (సిఎం) ప్రసంగాన్ని విన్నారు. అధికారాన్ని వీడబోతున్న వారి ప్రసంగాల్లో ఎన్నికల ఫలితాల పోకడలు కనిపిస్తున్నాయన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల మొదటి దశలో బిజెపి పరిస్థితి మరింత దిగజారింది అఖిలేష్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ లేదా యావత్ భారత దేశం ఇప్పుడు ఇండియా కూటమి గురించి మాట్లాడుకుంటున్నారన్నారు. పశ్చిమ యుపి నుండి వీచిన గాలి ఈసారి బిజెపిని తుడిచిపెట్టుకుపోయేలా చేస్తుందన్నారు. విద్వేషాన్ని వ్యాప్తి చేసే బిజెపి ప్రణాళికలు మనకు వద్దని చెప్పారు. 'బిజెపి) అభివృద్ధి చేసుకున్న గుర్తింపు 'ఝూత్ అండ్ లూట్' (అబద్ధాలు, దోపిడీ). ఆ పార్టీ నేరస్థులు, అవినీతిపరులతో కూడిన అతిపెద్ద గోదామును నిర్మించింది. ఇప్పుడు నేరస్థులు, అవినీతిపరులందరూ వారి గోదాముకు చేరుకున్నారని ఎద్దేవా చేశారు. ఎలక్టోరల్ బాండ్ల గురించి వ్యాఖ్యానిస్తూ, ఎలక్టోరల్ బాండ్ల విషయం వెలుగులోకి వచ్చినప్పటి నుండి బిజెపి డాక్‌లో ఉందన్నారు. బ్యాంకుల నుంచి పెద్దఎత్తున రుణాలు తీసుకుని దేశం విడిచి పారిపోయేందుకు పారిశ్రామికవేత్తలకు కాషాయపార్టీ సాయం చేసిందని, బడా పారిశ్రామికవేత్తల రుణాలు మాఫీ చేసిందని, కానీ రైతుల రుణాలు మాత్రం మాఫీ కాలేదని యాదవ్ విమర్శించారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడితే రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇది రాజ్యాంగాన్ని కాపాడే ఎన్నికలని పేర్కొన్న యాదవ్, బిజెపి పెద్ద పెద్ద నినాదాలు ఇస్తున్నదని, భవిష్యత్తులో ఓటహక్కును కూడా హరించవచ్చన్నారు. బిజెపి పాలనలో రైతుల సమస్యలు పెరిగాయని, గత పదేళ్లలో లక్ష మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అన్నారు. పేదలకు ప్రస్తుతం అందుతున్న రేషన్‌ను పొందడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు చక్కగా ప్యాక్ చేసిన పౌష్టికాహార పిండిని కూడా అందజేస్తామని తమ పార్టీ ప్రకటించిందని యాదవ్ అన్నారు. వారికి ఉచిత మొబైల్ డేటాను కూడా అందించనున్నట్లు ఆయన తెలిపారు. అలీగఢ్‌లో రెండో దశలో ఏప్రిల్ 26న, హత్రాస్‌లో మూడో దశలో మే 7న ఓటింగ్ జరగనుంది.

## నైతికతకు తిలోదకాలు

ప్రజల ముందు డ్రామాలాడిన దేశ అతిపెద్ద నాయకుడు : ప్రియాంక



**చిత్రదుర్గ :** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు. దేశంలోని అతి పెద్ద నాయకుడు నైతికతకు తిలోదకాలిచ్చారని, ప్రజల ముందు నాటకాలాడి సత్య మార్గంలో నడవడం లేదు అని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం, వారి బ్యాంకు ఖాతాలను సీజ్ చేయడం, ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో పెట్టడం ద్వారా ప్రతిపక్షాలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. మంగళవారం ప్రియాంక చిత్రదుర్గలో నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడారు. రద్దు చేయబడిన ఎలక్టోరల్ బాండ్ల పథకం గురించి ప్రస్తావిస్తూ దాడి చేసిన కంపెనీలు బిజెపికి విరాళాలు ఇచ్చాయని, దీంతో వారిపై కేసులు మూసివేశారన్నారు. నోట్ల రద్దు ద్వారా నల్లధనాన్ని ఎలా తెల్లగా మార్చుకున్నారో, ఆ తర్వాత బిజెపి ఖాతాలో ఎలా జమ అయ్యిందో ఇప్పుడు స్పష్టమైందన్నారు. రూ. 100 కోట్లు కూడా సంపాదించలేని కంపెనీలు, బిజెపికి (ఎలక్టోరల్ బాండ్ పథకం కింద) 1,100 కోట్ల రూపాయలను ఎలా విరాళంగా ఇచ్చాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అవినీతిపరులు అని పిలుస్తూ వారిని లక్ష్యంగా చేసుకుటుందని, అయితే వాస్తవం ఏమిటంటే అవినీతికి పాల్పడిందే బిజెపి అని చెప్పారు. గత 10 సంవత్సరాలలో దేశాన్ని పూర్తిగా తప్పుదారి పట్టించిందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నేత చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ... ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. 'రాజ్యాంగాన్ని మార్చడం గురించి మాట్లాడే వారి మాటలను మీరు జాగ్రత్తగా వినాలి.. ఎందుకంటే అది మీ జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తుంది' అని ఆమె అన్నారు.

## ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు

ముస్లింలపై మోదీ వ్యాఖ్యలపై ఇసి చర్య లేదు
కేరళ సిఎం విజయన్ ఆరోపణ



**కన్నూర్ (కేరళ) :** ముస్లింలపై ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వెంటనే చర్య తీసుకునే విషయంలో ఎన్నికల కమిషన్ (ఇసి) నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం ఆరోపించారు. కమిషన్ తీరు 'శోచనీయం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇసి వెంటనే చర్య తీసుకోవలసిన పరిస్థితి అది అని, కానీ ఆ విషయమై ఇసి ఇంత వరకు మౌనంగానే ఉందని విజయన్ అన్నారు. 'అది దురదృష్టకరం. తాను నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నానని ఇసి స్పష్టం చేసి ఉండవలసింది. ఇసి వెంటనే చర్య తీసుకుని ఉండవలసింది' అని విజయన్ కన్నూర్‌లో విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు ముందు ప్రస్తావించి ఉండవలసిన అంశం అది అని ఆయన సూచించారు. అదే సమయంలో ప్రధాని చేస్తున్న అటువంటి ప్రకటనల కారణంగా దేశంలో బిజెపి వ్యతిరేక సెంటిమెంట్ బలపడుతోందని, కాషాయ పార్టీ మరింతగా ఒంటరి అవుతుందని విజయన్ అన్నారు. మోదీ ఆదివారం రాజస్థాన్ బన్స్వాడాలో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రసంగించినప్పుడు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లయితే ఆ పార్టీ ప్రజల సంపదను ముస్లింలకు తిరిగి పంచుతుందని ఆరోపించిన విషయం విదితమే. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు, విలువైన వస్తువులను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచాలని కాంగ్రెస్ యోచిస్తోందని కూడా మోదీ ఆరోపించారు. మోదీ వ్యాఖ్యలను విజయన్ విమర్శిస్తూ, ప్రజల్లో ముస్లింల పట్ల విద్వేషాన్ని సృష్టించేందుకు ప్రధాని ఊహాజనిత కథనాల ద్వారా మతతత్వ ప్రచారం సాగిస్తున్నారని ఆరోపించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు తెలంగాణ విద్యార్థులు మృతి



**వాషింగ్టన్ :** అమెరికా అరిజోనా రాష్ట్రంలో ఒకేసారి పలు వాహనాలు ఢీకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ విద్యార్థులు అక్కడికక్కడే మరణించారు. అరిజోనాలోని లేక్ ప్లెజంట్ సమీపంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు చెప్పారు. మృతులు ఇద్దరూ టీనేజ్ దాటిన యువకులే. మృతుల్లో ఒకరు నివేశ్ ముక్క (19), మరొకరు గౌతమ్ పర్సి (19)గా గుర్తించారు. అరిజోనా స్టేట్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్‌గా వారుతమ పేర్లు నమోదు చేసుకున్నారు. స్టేట్ రూట్ 74లోని క్యాజల్ హాట్ స్ప్రింగ్స్ రోడ్‌పై ఈనెల 20న ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు చెప్పారు. కియా ఫోర్ట్, రెడ్ ఫోర్డ్ వాహనాలు ఈ ప్రమాదానికి గురయ్యాయి. ఎదురెదురుగా వచ్చి వారు ఢీకున్నారు. ఘటనాస్థలంలోనే తీవ్ర గాయాలతో నివేశ్, గౌతమ్ మరణించారు. కారు నడి పే డ్రైవరుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడికి చికిత్స చేశారు. మరో కారులో ఉన్న డ్రైవరు కూడా గాయాలతో బయటపడ్డాడు. దర్యాప్తు నిమిత్తం అనేక గంటలపాటు ఈ రోడ్డును మూసివేశారు. కార్లు ఎందుకు ఢీకున్నాయన్న ఘటనపై కారణాలు తెలుసుకునేందుకు విచారణ జరుగుతున్నది. మేం మృతుల కుటుంబాల గురించే ఆలోచిస్తున్నామని పోలీసులు ఆవేదనతో చెప్పారు. వారి పక్షాన ఏదైనా సహాయం అందించేందుకు విద్యార్థి గ్రూపులు, కౌన్సిలింగ్ సర్వీస్, హౌసింగ్ ప్రతినిధులు, స్టూడెంట్స్ డీన్ ఉమ్మడి కృషి చేస్తున్నారు.

## టిడిపి అభ్యర్థి ఆస్తులు రూ. 5,785 కోట్లు

అఫిడవిట్‌లో పేర్కొన్న గుంటూరు అభ్యర్థి పి చంద్రశేఖర్

**అమరావతి:** తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికలలో గుంటూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ తన ఎన్నికల అఫిడవిట్‌లో రూ. 5,785 కోట్ల స్థిర చరాస్తులను ప్రకటించి వార్తా పత్రికల పతాక శీర్షికలకు ఎక్కారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల బరిలో పోటీచేస్తున్న అత్యంత సంపన్నులలో ఒకరిగా చంద్రశేఖర్ నిలిచారు. తన వ్యక్తిగత ఆస్తులను రూ. 2,4448.72 కోట్లుగా చంద్రశేఖర్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన భార్య శ్రీరత్న కోనేరు పేరిట రూ. 2.348.78 కోట్ల ఆస్తులను ఆయన చూపించారు. తన పిల్లల పేరిట రూ. 1,000 కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, తొలి దశ లోక్‌సభ ఎన్నికలలో బరిలో నిలిచిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ తన ఆస్తులను దాదాపు రూ. 717 కోట్లుగా చూపించి అత్యంత పంపన్న అభ్యర్థిగా నిలిచారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఎడిఆర్) ఇదివరకు ఒక ప్రకటనలో తెలిపింది. చంద్రశేఖర్ కుటుంబానికి రూ. 1,138 కోట్ల అప్పులు కూడా ఉన్నాయి. అమెరికాలోని మోర్గన్ చేస్ బ్యాంకులటో లైన్ ఆఫ్ క్రెడిట్ కింద ఆయనకు ఈ రుణాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని బుర్రిపాలెం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీసినాయ్ హాస్పిటల్‌లో ఫిజిషియన్ టీచర్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి ఫండింగ్ వరల్డ్‌ఆన్‌లైన్ లెర్నింగ్ అండ స్టడీ రిసోర్సెస్ ప్లాట్‌ఫామ్) దాకా ఆయన ఎదిగారు. 1999లో విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి ఎంబిబిఎస్ పూర్తి చేసిన చంద్రశేఖర్ పెన్సిల్వేనియాలోని జీసింగర్ మెడికల్ సెంటర్ నుంచి ఎండి(ఇంటర్నల్ మెడిసిన్) పూర్తి చేశారు. ఎంసెట్(ఎంబిబిఎస్)లో ఆయనకు 27వ ర్యాంకు వచ్చింది. తనకు అమెరికాకు చెందిన అనేక సంస్థలలో షేర్లు, పెట్టుబడులు ఉన్నట్లు ఆయన తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రోల్స్ రాయిస్ ఘోస్ట్, మెర్సిడీజ్ బెంజ్, టెస్లా వంటి లగ్జరీ కార్లు కూడా ఉ న్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ఆయనకు ప్రధాన ప్రత్యర్థిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి కె వెంటక రోశయ్య ఉన్నారు.